

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

మాగుంట సుబ్బరామి రెడ్డి

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 302 • పేజీలు : 12 • బుధవారం 24 జూలై 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati




# అన్నివర్గాల 'బడ్జెట్'

"కొన్ని మెరుపులు.. మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు.. మరికొన్ని ఆకాంక్షలతో ఎప్పటిలాగే ఉద్యోగుల ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెద్దగా సడలింపులు లేకుండా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది"

**న్యూఢిల్లీ,జూలై 23 (ఆంధ్రపత్రిక):** కొన్ని మెరుపులు.. మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు.. మరికొన్ని ఆకాంక్షలతో ఎప్పటిలాగే ఉద్యోగుల ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెద్దగా సడలింపులు లేకుండా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు- ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు కేంద్రం మిగతా 7లో

- అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్లు కేటాయింపు
- కొన్ని మెరుపులు.. మరికొన్ని విరుపులు..
- కొన్ని ఆశలు.. మరికొన్ని ఆకాంక్షలు
- 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్
- వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తూ నిర్ణయం
- నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి
- స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు
- మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
- పన్ను ఆదాయం అంచనా రూ.28.83 లక్షల కోట్లు
- ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా
- అప్పులు, పన్ను ఇతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు
- పోలవరం పూర్తి చేసేందుకు వాగ్దానం
- బీహార్‌లో మౌళిక వసతుల కల్పనలకు కేటాయింపులు

# వికసిత్ భారత్ వైపు అడుగులు

◆ ఆర్థిక ఇబ్బందులతో ఏపి సతమతం
◆ బడ్జెట్ ప్రవేశ పెట్టలేని దుస్థితిలో రాష్ట్రం
◆ పదేళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్
◆ అప్పలతో కుదేలైన ఆంధ్రప్రదేశ్ ప్రగతి
◆ ఇలాంటి ఫలితం ఎప్పడూ చూడలేదు
◆ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో సిఎం



**అమరావతి, జూలై 23 (ఆంధ్రపత్రిక):** ఆర్థిక ఇబ్బందులతో బడ్జెట్ పెట్టుకోలేని పరిస్థితి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండు నెలలు సమయం తీసుకుని బడ్జెట్ పెట్టాలనుకున్నామని అన్నారు. వికసిత్ భారత్ 2047తో ప్రపంచంలోనే తొలి రెండు స్థానాల్లో ఇండియా నిలుస్తుందని తెలిపారు. వికసిత్ భారత్ వైపు దేశం అడుగులు వేస్తోందని తెలిపారు. విజన్ 2020 తయారుచేశాక అభివృద్ధి మొదలైందని అన్నారు. గత ఎన్నికల్లో కూటమిని అద్భుత మెజార్టీతో ప్రజలు గెలిపించారని మిగతా 7లో

## బంగారం స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట

- అందుకే కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు
- వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడి



**న్యూఢిల్లీ,జూలై 23 :** బంగారంపై బడ్జెట్‌లో కస్టమ్స్ డ్యూటీ కోత కొనుగోలుదారుల్లో సంతోషం నింపగా.. ఇప్పటికే భారీగా మిగతా 7లో

## గృహ నిర్మాణాలకు ప్రోత్సాహం

10లక్షల కోట్లతో కోటిమందికి ప్రయోజనం

ముద్రా రుణాల పరిమితిని పెంచుతూ నిర్ణయం



**న్యూఢిల్లీ,జూలై 23 :** సొంతింటి కల నెరవేర్చుకో వాలనుకునే పట్టణ పేదలు, మధ్యతరగతి జీవు లకు బడ్జెట్ 2024-25లో మిగతా 7లో

## బడ్జెట్‌పై కాంగ్రెస్ పెదవి విరుపు

- కాపీ పేస్ట్ బడ్జెట్ అంటూ విమర్శలు
- కాంగ్రెస్ నేతలు రాహుల్,ఖర్గే



**న్యూఢిల్లీ,జూలై 23 :** ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు. ఇది కుర్చీని మిగతా 7లో

## భవిష్యత్తులో కూడా అమరావతినే రాజధాని

◆ అందుకు పక్కాగా చర్యలు తీసుకోవాలి
◆ బడ్జెట్ కేటాయింపులు ఆశాజనకం
◆ పక్ష నేతలు, కార్యకర్తలు హెచ్చరిక జారీ
◆ చంద్రబాబు పాలన ఈ రాష్ట్రానికి ఎంతో ఉపయోగం
◆ ఎవరు తప్పు చేసినా తాము శిక్ష వేస్తాం
◆ అసెంబ్లీలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి,జూలై 23 (ఆంధ్రపత్రిక):** భవిష్యత్తులో కూడా అమరావతినే రాజధాని ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. అందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో మరింత మిగతా 7లో

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు



- ఆరోగ్య వర్సిటీ పేరు మార్పు..
- రెండు బిల్లులకు ఏపీ అసెంబ్లీ ఆమోదం

**అమరావతి, జూలై 23 (ఆంధ్రపత్రిక):** ఏపీ ప్రభుత్వం రెండు కీలక బిల్లులను శాసనసభ ముందుకు తీసుకొచ్చింది. ఏపీ భూ మిగతా 7లో

## నాడు-నేడు పనులపై సమగ్ర విచారణ

◆ 14,845 పాఠశాలల్లో ఎలాంటి పనులు ప్రారంభించలేదు
◆ గత ప్రభుత్వం 900 కోట్ల రూపాయల మేర పెండింగ్‌లో బిల్లులు
◆ నాడు- నేడు పథకంపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తం
◆ అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నారా లోకేష్



**అమరావతి, జూలై 23 (ఆంధ్రపత్రిక):** వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో ఒకటి.. నాడు-నేడు. దీనికింద రాష్ట్రంలో వేల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలకు గతంలో ఎప్పుడూ లేని విధంగా మౌలిక సదుపాయాలను మిగతా 7లో



## మదనపల్లె ఘటన..

◆ మదనపల్లికి రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా
◆ చంద్రబాబు ఆదేశాల మేరకు ఘటనపై లోతైన విచారణ

**అమరావతి, జూలై 23 (ఆంధ్రపత్రిక):** మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దగ్గంపై సీఎం చంద్రబాబు ఆదేశాల మిగతా 7లో

## హైకోర్టులో జగన్ పిటిషన్

◆ ప్రతిపక్ష నేత హోదా ఇప్పించండి
◆ త్వరలో విచారణ చేపట్టనున్న ఏపి హైకోర్టు
◆ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి గతంలో లేఖ రాసిన జగన్



**అమరావతి, జూలై 23 (ఆంధ్రపత్రిక):** ఏపీలో తాజా సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత 11 సీట్లకే పరిమితమైన మిగతా 7లో

## బడ్జెట్‌లో ఏపికి వరాల జల్లు



-అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు - పోలవరం పూర్తికి బడ్జెట్‌లో హామీ..

- ప్రధాని మోదీ,నిర్మలకు బాబు కృతజ్ఞతలు - కేంద్రబడ్జెట్‌లో ఏపికి భారీగా ఆదరణ

**అమరావతి, జూలై 23 (ఆంధ్రపత్రిక):** కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏపీకి వరాల జల్లు కురిపించారు. రాష్ట్రానికి ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రాజధాని అమరావతికి భారీ ఆర్థిక సాయం ప్రకటించారు. అమరావతి అభివృద్ధికి రూ.15 మిగతా 7లో



## బడ్జెట్ కాదది.. మ్యానిఫెస్టో

◆ రాజధానికి కేవలం రూ.15వేల కోట్లేనా..
◆ ప్రత్యేక హోదా గురించి ఇప్పుడు కూడా ఎందుకు మాట్లాడం లేదు..
◆ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు

**విజయవాడ,జూలై 23 (ఆంధ్రపత్రిక):** కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర మిగతా 7లో

## నీట్ పరీక్ష పేపర్ లీక్ నిజమే..!

◆ కేవలం 155మంది మాత్రమే లబ్ది పొందారు
◆ మళ్లీ పరీక్ష నిర్వహించడం కుదరదు
◆ దీనిపై సిబిఐ విచారణ సాగుతోంది
◆ సుప్రీం చీఫ్ జస్టిస్ వైవి చంద్రచూడ్ స్పష్టీకరణ
◆ పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని చెప్పేందుకు సరైన ఆధారాలు లేవు..



**న్యూఢిల్లీ,జూలై 23 :** నీట్ ప్రశ్నపత్రం లీకైన మాట వాస్తవమేనని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. నీట్ అంశంపై విచారణ ముగియడంతో సీజేఐ ధర్మాసనం మంగళవారం తీర్పు వెలు వరించింది. నీట్ మళ్లీ నిర్వహించాలన్న డిమాండ్‌ను మిగతా 7లో



ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

# ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు


## బహుపరాక్!

ప్రపంచంలోని మిగిలిన దేశాల సంగతి ఎలా ఉన్నా, మన దేశంలోని 12 మహా నగరాలు అదృశ్యమైపోతాయనే సమాచారం దేశాన్ని హడలెత్తిస్తోంది. ఇది గాలివార్త కాదు. ప్రఖ్యాతమైన, అత్యంత బాధ్యతాయుతమైన నాసా తయారుచేసిన నివేదిక. దీనికి కారణం పెరిగిపోతున్న కాలుష్యం తద్వారా వేడెక్కుతున్న వాతావరణం.కాలుష్యం పెరిగిపోవడం వల్ల మంచు కరిగి,సముద్ర మట్టాలు పెరుగుతాయి. ఇప్పటికే హిమాలయ ప్రాంతాలలో ఆ ముప్పు ఆరంభమైంది.మన నగరాలు కనుమరుగయ్యే దశ యేమంత దూరంలో లేదు.మరో 80ఏళ్లలో – 2100 నాటికేఆ పెను విప్పు చుట్టుముట్టనుందని సమాచారం.అమెరికా అంతరిక్ష సంస్థ 'నాసా' సముద్ర మట్టాలను కొలిచేందుకు ప్రొజెక్షన్ టూల్ ను అభివృద్ధి చేసింది.దీని ద్వారా వాతావరణంలో కలిగే మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.ఆ కమిటీ నివేదించిన నివేదిక ద్వారా ఈ భయానక అంశం వెలుగులోకి వచ్చింది.ప్రపంచ వ్యాప్తంగా భవిష్యత్తులో తీవ్రమైన వేడిగాలులు వీస్తాయని నివేదిక చెబుతోంది.రాబోయే ఇరవై ఏళ్ళల్లోనే వీటి తీవ్రత మన అనుభవం లోకి రానుంది.కార్బన్ ఉద్గారాలను,కాలుష్యాన్ని నియంత్రించక పోతే,ఈ పెనుముప్పు నుంచి మనం తప్పించుకోలేమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. భూతాపంపై శాస్త్రవేత్తలు, నిపుణులు దశాబ్దాల నుంచి అప్రమత్తం చేస్తున్నారు.అభివృద్ధి – ప్రకృతి పరిరక్షణ పట్ల సమన్వయంతో ముందుకు సాగాలని ప్రభుత్వాలకు,పారిశ్రామిక వేత్తలకు, వ్యాపారులకు, సంబంధిత వర్గాలకు అందుతున్న హెచ్చరికలను, నివేదికలను పెడచెవిన పెడుతున్న వైనమే ఇక్కడ దాకా తెచ్చింది.భూతాపం తద్వారా మన పతనం మనం స్వయంగా తెచ్చుకున్నది. ఇది నూటికి నూరు శాతం స్వయంకృత అపరాధం.ప్రస్తుతం ప్రపంచాన్ని కుదిపేస్తున్న కోవిడ్ కూడా మన తప్పులకు ఫలితమే.అభివృద్ధి మాటున అరాచకంగా ప్రవర్తిస్తున్నాం.ఈ సృష్టిలోని ప్రతి వస్తువూ ఎంతో విలువైంది,ఒకదానికి మరో దానికి కార్యాకరణ సంబంధం ఉంది.అట్లే,జీవరాశులు కూడా పరస్పర ప్రయోజనంతో కూడుకున్నవి.మనిషి పుట్టినప్పటి నుంచీ వెళ్లిపోయేంత వరకూ ప్రతిదశలోనూ ప్రకృతికి, జీవరాశులకు గొప్ప అనుబంధం ఉంది,అవసరం ఉంది.పర్యావరణం, వాతావరణం, జీవరాశులు,ప్రకృతిని కాపాడుకోకపోతే? అంతరించే జీవుల్లో మనిషి కూడా ఉంటాడని పరిశోధకులు చెబుతున్నారు. పంచభూతాత్మకమైన శరీరం – పంచభూతాత్మకమైన ప్రకృతి రెండూ ఒక్కటే, వేరు వేరు కాదు.ఆధ్యాత్మిక గ్రంథాలు చెప్పేది,ఆధునిక శాస్త్రాలు చెప్పేది ఒకటే.గాలి,నీరు,భూమి,ఆకాశం అన్నింటి పట్లా జాగ్రత్తగా ఉండడమే వాటి సారాంశం.జీవనశైలి,గమనం, ఆలోచనా విధానాల్లో వచ్చిన పెనుమార్పులే పెనుప్రమాదాలకు హేతువులవుతున్నాయి.ప్రస్తుతం ఉన్న కాలుష్యాన్ని నివారించకపోతే ఉష్ణోగ్రతలు సగటున 4.4 డిగ్రీల సెల్సియస్ కు పెరుగుతాయని నాసా నివేదిక వివరించింది.రాబోయే రెండు దశాబ్దాల్లో 1.5 డిగ్రీ సెల్సియస్ కు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని తెలుస్తోంది.ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ హిమనీ నదాలన్నీ కరిగి,సముద్ర మట్టాలు అమాంతంగా పెరిగిపోతాయి.సముద్ర మట్టం పెరిగిపోయే రేటు ఆసియాలోనే ఎక్కువగా ఉందని సమాచారం.2006 నుంచి 2018 మధ్య కాలంలో ప్రపంచ వ్యాప్తంగా సముద్ర మట్టం ఏడాదికి 3.7 మిల్లీమీటర్ల చొప్పున పెరిగిపోయింది.21వ శతాబ్దం మొత్తం ప్రపంచం అంతటా సముద్ర మట్టాలు పెరుగుతూనే ఉంటాయని నివేదిక స్పష్టం చేస్తోంది.దీని వల్ల మనదేశంలోని విశాఖపట్నం,ముంబయి,చెన్నై,మంగుళూరు, కొచ్చి,పారాదీప్,మర్మగావ్,భావ్ నగర్ ఓకా,కాండ్లా, తూత్తుకుడి నగరాలు మునిగిపోయే ప్రమాదం ఉందని ఐపిసీసీ (ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్ ) నివేదిక హెచ్చరించింది.ప్రపంచ దేశాల మధ్య సముద్ర తీరాల ఒప్పందాలు,ఉల్లంఘనల అంశంపై ఐక్యతా స్వరంతో ముందుకు వెళదామని మన ప్రధాని నరేంద్రమోదీ వివిధ దేశాధినేతలకు సూచిస్తూనే వున్నారు. చట్టపరమైన అంశాల విషయంలో ఉదారంగా సాగుదామని,అవసరమైతే తదనుగుణంగా సవరణలు చేసుకుందామని విన్నవించారు కూడా.మారిటైమ్ సెక్యూరిటీపై (సముద్రాల రక్షణ) యు ఎన్ ఎస్ సీ ( యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్ ) వేదికగా ఆ మాటలు గతంలో వినిపించారు.దేశాల మధ్య పరస్పర సంబంధాలను మెరుగుపరుచుకుంటూ,మౌలిక వసతుల కల్పనలను పెంచుకుంటూ సముద్రయాన వాణిజ్యాన్ని విస్తరించుకోవడం అందరి లక్ష్యం. కానీ, అలా జరగడం లేదన్నది వాస్తవం.దేశ సార్వభౌమత్వానికి సంబంధించిన హక్కుల విషయంలో బలమైనవాడిదే పెత్తనంగా సాగుతోంది.వీటిని పరిరక్షించుకోవడం,వాణిజ్యాన్ని అభివృద్ధి పరచుకోవడం ఎంత ముఖ్యమో,పకృతి వైపరీత్యాల నుంచి దేశాలను కాపాడుకోవడం అంతకంటే ముఖ్యం.సముద్ర ప్రాంతాల ఆక్రమణలే కాక జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి.భారత ప్రధాని మోదీ తలపెట్టిన 'సాగర్ విజన్ ప్లాన్' లో ఆర్థిక, రక్షణాపరమైన అంశాలను గత సమావేశాల్లో ప్రస్తావించారు. కాలుష్యాన్ని, భూతాపాన్ని అరికట్టకపోతే నగరాలకు నగరాలే అదృశ్యమైపోతాయన్నది ప్రస్తావనలోకి రాలేదు.ఈ అంశంలో అగ్రరాజ్యాల సహకారం, అన్ని దేశాల సమన్వయం చాలా ముఖ్యం.ప్రకృతిని కాపాడుకొంటూ, సముద్రాలు ఆగ్రహించకుండా చూసుకోవడం అత్యంత ముఖ్యం.ఆ దిశగా భారతప్రభుత్వం శరవేగంగా ముందుకు సాగాల్సిన తరుణం ఆసన్నమైంది.

# గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య



కొందరు ఉద్యమాల కోసమే జన్మిస్తారు. ఉద్యమాలలోనే జీవిస్తారు. ఉద్యమాలలోనే మరణిస్తారు. అలాంటి వారిలో అగ్రగణ్యుడు అయ్యంకి వెంకట రమణయ్య. తెలుగునేలలో ఎన్నో ఉద్యమాలు ఆవిర్భవించాయి. ఉవ్వెత్తున ఎగిశాయి. ఉదాత్త ఫలితాలను సైతం అందించాయి. అలనాటి స్వాతంత్రోద్యమం. ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమం వాటిలో కొన్ని మాత్రమే. ఆ కొన్నింటికి ముందు నడిచినవారు, ముందుండి నడించినవాడు అయ్యంకి వెంకట రమణయ్య. చిన్న వయసులోనే ఉద్యమాలకు సన్నిహితుడై చదువుకు స్వస్తి పలికారు. 16 ఏళ్ళ వయసులోనే చదువు మానేయటం వెనక ఎన్నో ఆలోచనలున్నాయి. ఆశయాలున్నాయి. ఆశయ సాధనలో చదువు ఆటంకంగా వుంటుందని ఆయన తలంచారు. చదువు ఆవశ్యకతను ఆయన ఆలశ్యంగా తెలుసుకున్నారు. మనిషికి చదువు మూడవ నేత్రమని గ్రహించారు. ఒక వైపు ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషిస్తూనే, మరో వైపు ప్రజల్ని విద్యావంతులుగా మార్చటానికి అహర్నిశలు శ్రమించారు. విద్య నభ్యసించకపోతే మేధావి కాలేరన్న విషయం ఆలస్యంగా తెలుసుకున్నారు. పుస్తక పఠనంలోనే జ్ఞానం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. గ్రంథాలయాల ఉద్యమం ప్రారంభించారు. ఆంధ్ర గ్రంథాలయోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. గ్రంథాలయ ఉద్యమ పితామహునిగానే కీర్తింపబడ్డారు. ఆయనే అయ్యంకి వెంకట రమణయ్య.1890 జూలై 24న వెంకట రమణయ్య జన్మించారు. తూర్పు గోదావరి జిల్లా, రామచంద్రాపురం తాలూకా, కొనకుదురు ఆయన జన్మస్థలం. వెంగమాంబ, వేంకటరత్నం పంతులు వారి జననీజనకులు. జన్మస్థలమైన కొనకుదురులో ప్రాథమిక విద్యావకాశాలు ఆ రోజుల్లో లేవు. అత్తిలి, గణపవరం గ్రామాలలో ప్రాథమిక విద్యను పూర్తిచేశారు. కృష్ణాజిల్లా కూచిపూడికి సమీపంలోని అయ్యంకి అనే గ్రామంలో వీరు బాల్యంలో కొంతకాలం నివసించారు. ప్రాథమికోన్నత విద్య కోసం నర్సాపూర్లోని టైలర్ హైస్కూలులో చేరారు. నాల్గవ ఫారం (తొమ్మిదవ తరగతి) చదువుతున్న రోజుల్లో ఓ సంఘటన ఆయనజీవితాన్ని మలుపు తిప్పి, చదువుకు స్వస్తి పలికేలా చేసింది. 1906 నాటికి బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమం కొనసాగుతుంది. బిపిన్ చంద్రపాల్ రాజమండ్రి వచ్చి, సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. స్నేహితులతో కలసి, రాజమండ్రి వెళ్ళి, బిపిన్ చంద్రపాల్ ఉ పన్యాసం విని ఉత్తేజితుడై, చదువు మానేసి, ప్రజా ఉద్యమంలోకి మారారు వెంకట రమణయ్య. ఆ స్ఫూర్తితో స్వాతంత్రోద్యమంలోకి దిగారు. పలువురు ప్రముఖుల్ని కలిశారు. అనేక ప్రాంతాలు తిరిగారు. చదువు ఆవశ్యకత అపుడు తెలిసి వచ్చింది. దేశంలోని అనేక సమస్యలకు అవిద్య కారణమని గ్రహించారు. ప్రజల్ని విద్యావంతుల్ని చేయాలని తలంచారు. ఆ దశలోనే గ్రంథాలయాల ఆవశ్యకతను గుర్తించారు. ఆ ఉద్యమ వ్యాప్తికి కంకణం కట్టుకున్నారు.16వ ఏట చదువుకు స్వస్తి పలికిన వెంకట రమణయ్య 20 ఏట సంపాదకుడయ్యా కంటే చాలా వింతగా ఉంటుంది. అది అక్షరాలా నిజం. కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నం నుంచి "ఆంధ్ర భారతి" అనే సాహిత్య మాస పత్రికను ప్రారంభించారు. గురజాడ, రాయప్రోలు, శ్రీశ్రీ లాంటి వారి రచనలు ఆంధ్రభారతిలో ప్రచురించబడ్డాయంటే, ఆ పత్రిక ప్రతిభాపాటవం ఎంత గొప్పదో అంచనా వేసుకోవచ్చు. ఆంధ్రభారతి ప్రేరణతోనే ఆ తర్వాత గ్రంథాలయ సర్వస్వం, ఇండియన్ లైబ్రరీ జర్నల్, కొరడా, ప్రకృతి, ది ఇండియన్ నేచురోపతి, సహకారం, దివ్య జ్ఞానదీపిక లాంటి పలు పత్రికలను ఆయన ప్రారంభించారు. ఆంధ్రభాషాభివర్ధినీ మండలి, ఆంధ్ర పరిషత్ కళాపీఠము, దివ్యజ్ఞాన చంద్రిక మండలి లాంటి పలు సంస్థలను ఆయన ప్రారంభించారు. అనేక ఉత్తమ రచనలను తెలుగు పాఠకులకు అందించారు. హైస్కూలు విద్య కూడా పూర్తి చేయని ఓ కుర్రాడు ముందు ముందు ఇంతటి ఘనచరిత్రను స్వంతం చేసుకొంటాడని ఏ ఒక్కరూ ఊహించి వుండరు.1911లో విజయవాడలోని రామమోహన గ్రంథాలయం పాలకమండలిలో చేరి, కార్యదర్శిగా పనిచేశారు. ఆ కాలంలోనే దాన్ని స్వాతంత్ర్య సమరయోధుల, విప్లవ కేంద్రంగా తీర్చిదిద్దారు. ఆ గ్రంథాలయాన్ని తీర్చిదిద్దుతూ, విప్లవ కారులకు ఆతిథ్యం కల్పిస్తూ, వీర సావర్కార్ రచించిన "భారత స్వాతంత్ర సమరం" అనే గ్రంధాన్ని తెలుగులోకి తర్జుమా చేయించి, 'సైక్లో స్టయిల్' ప్రతులు తీయించి, వాటిని పాలడబ్బాలలో పెట్టి, ఖైదీలకు అందించేవారు. రామమోహన గ్రంథాలయం కార్యదర్శిగా కొనసాగుతున్న రోజుల్లోనే పలు గ్రంథాలయాలను పరిశీలించే అవకాశం ఏర్పడింది. వాటి పనితీరు మెరుగుపరచాలని నిశ్చయంతో 1914లో ఆంధ్రదేశ గ్రంధ బాంధాగార ప్రతినిధుల సభను విజయవాడలో ఏర్పాటు చేశారు. ఈ సంఘం అధ్యక్షులుగా మోచర్ల రామచంద్రరావు, కార్యదర్శిగా అయ్యంకి వెంకట రమణయ్య ఎన్నికయ్యారు. ఆ స్ఫూర్తితోనే 1915లో గ్రంథాలయసర్వస్వం" అనే పేరుతో త్రైమాస పత్రికను ప్రారంభించారు. 1919 నవంబరు 14న మద్రాసులో తొలి అఖిలభారత పౌర గ్రంధాలయ మహాసభను నిర్వహించి, అఖిలభారత పౌర గ్రంథాలయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా నియమితులయ్యారు. నవంబరు 14 తేదీని గ్రంథాలయాల చరిత్రలో పవిత్రదినంగా గుర్తించి, ఆ రోజున ఏటా గ్రంథాల వారోత్సవాలు జరపటం ఆనవాయితీగా మారింది. భారతీయ ప్రకృతి ధర్మ ప్రచార సంఘం ఏర్పాటుచేశారు. ఉత్తర తెలుగు జిల్లాల దివ్యజ్ఞాన సమాఖ్యను ఏర్పాటు చేశారు. గ్రంథాలయోద్యమంలో కొనసాగుతూనే అనేక సంఘ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారు.అఖిల భారత పౌర గ్రంథాలయ సంఘపరంగా మద్రాసు, పశ్చిమ బెంగాల్, పంజాబు రాష్ట్రాలలో గ్రంథాలయాల సంఘాలు ఏర్పాటుకు కారకులయ్యారు. అఖిల భారత పౌర గ్రంథాలయం సంఘం తరపున దేశ వ్యాపిత పర్యాటనలు చేసి, ప్రజలకు గ్రంథాలయాల ఆవశ్యకతను వివరించి, వారిని గ్రంథాలయోద్యమం వైపు నడిపించారు. ఈ ఉద్యమానికి యువ కార్యకర్తలు అవసరమని, భావించి గ్రంథాల ఉద్యమం నిర్వహణలోను వారికి సంపూర్ణ అవగాహన కల్పించటం కోసం 1926 లో శిక్షణాతరగతులు ఏర్పాటు భారత గ్రంథాలయ వ్యవస్థకు వెంకటరమణయ్య వలే దీర్ఘకాలం సేవలందించిన వారు లేరట. దాదాపు 70 ఏళ్ళ పాటు ఆ రంగంలో కొనసాగారు. వందల సంఖ్యలో సన్మానాలు అందుకున్నారు. 50, 60, 70 సంవత్సరాల నిండిన సందర్భంగా మూడు అభినందన సంచికలను అభిమానులచే విడుదల చేయించుకున్న అదృష్టవంతులు.అయ్యంకి వెంకటరమణయ్య జనన తేదీ 1890 జూలై 24 అనికొందరు రాయగా ఒకరిద్దరు అందుకు భిన్నంగా ఒకరు 1890 ఆగష్టు 7వ తేదీ అని రాశారు. అలాగే వారి తల్లిపేరు కూడా వేరుగా రాశారు. వారి కృషి, సేవలకు ఫలితంగా ఆయన్ని గ్రంథాలయోద్ధారక గ్రంథాలయ శాస్త్ర విశారద, సరస్వతి సామ్రాట్, గ్రంథాలయోద్యమ పితామహ లాంటి బిరుదులు ఆయనకు దక్కాయి. భారత ప్రభుత్వం "పద్మశ్రీ" బిరుదు కూడా ప్రకటించింది. 1979 మార్చి 9న అయ్యంకి వెంకట రమణయ్య విజయవాడలో కన్నుమూశారు.

దాసరి ఆళ్వారస్వామి

# విశ్వ నరుడు గుర్రం జాషువా

## జూలై 24... కవి కోకిల వర్ధంతి



ఒక అంటరాని వాడు, పవిత్రమైన హిందూ గ్రంథాలు ,కావ్యాలు చదువు తున్నాడని ఇటు హిందూ ఛాందసులు కన్నెరజేస్తే, క్రైస్తవుడై వుండి హిందూ నాటకాలు రాసి హిందూ మత ప్రచారానికి తోడ్పడు తున్నాడని క్రైస్తవ మతాధిపతుల ఆగ్రహానికి గురైనాడు జాషువా. ఒక వంక దారిద్ర్యం, మరోవంక కుల మత వివక్ష. బాల్యంనుంచే జాషువా ఎన్నో అవమానాల్ని, అవ హేళనల్ని, ఛీత్కారాలను ఎదుర్కొన్నాడు. చిన్నతనం నుంచే తిరగబడే తత్వంతో వీటన్నింటినీ అధిగమించిన జాషువా, విద్యార్థి దశనుంచే వ్యంగ చిత్రాలు గీయడం, గొల్లసుద్దులు పాడుకోవడం, లలిత కళల పట్ల ఆసక్తి పెంచుకొన్నాడు. దీపాల పిచ్చయ్యశాస్త్రి, జూపూడి హనుమచ్ఛాస్త్రి వంటి కొందరు జాషువా ఉన్నతికి తోడ్పడితే, మరి కొందరు జాషువాను కులం పేరుతో తీవ్రంగా అవమానించారు. జీవితంలో ఎన్నోసార్లు, ఎన్నోచోట్ల జాషువా కులం తెలుసుకొని అవమానించినా, ఆవేదనకు లోనైనా, నిరుత్సాహ పడక, "కళకు కుల మతాలున్నాయా?" అని ప్రశ్నిస్తూ, ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని గొప్పకవిగా ఖ్యాతిని పొందారు. "విశ్వనరుడ నేను" అని సామాజిక వాస్తవికతను నిర్భయంగా చాటాడు. పుట్టుకతో దళితుడైనా, పట్టుదలతో కవిశేఖరుడై, నవయుగ కవిచక్రవర్తి, తమ కవితా ప్రతిభతో తెలుగు సాహితీ లోకంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి జాషువా. ఆయన సమకాలీన కవిత్వ ఒరవడియైన భావ కవిత్వపు రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేశాడు. జాషువా 1895, సెప్టెంబర్ 28 న గుర్రం వీరయ్య, లింగమ్మ దంపతులకు ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డపాడులో జన్మించాడు. తండ్రి యాదవులు, తల్లి మాదిగ. మూఢాచారాలతో నిండిన నాటి సమాజంలో అవమానాలకు లోనైనాడు. అయినా జాషువా ఊరుకొనే వాడు కాదు, తిరగ బడేవాడు. అగ్రవర్ణాల పిల్లలు కులం పేరుతో హేళన చేస్తే, తిరగబడి వాళ్ళను కొట్టాడు. 1910లో మేరీని పెళ్ళి చేసు కున్నాడు. అయినా ఆయన కుటుంబాన్ని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. మిషనరీ పాఠశాలలో నెలకు మూడు రూపాయల జీతంపై ఉద్యోగం చేసేవాడు. తర్వాత రాజమండ్రి వెళ్ళి 1915-16 లలో అక్కడ సినిమా వాచకుడిగా పని చేసాడు. టాకీ సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపథ్యంలో కథను, సంభాషణలను చదువుతూ పోవడమే ఈ పని. తరువాత గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా 10 సంవత్సరాల పాటు పనిచేసాడు. తరువాత 1928 నుండి 1942 వరకు గుంటూరు లోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేసాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేసాడు. 1957-59 మధ్య కాలంలో మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా పని చేసాడు. చిన్నతనం నుండి జాషువాలో సృజనాత్మక శక్తి ఉండేది. బాల్య స్నేహితుడూ, తరువాతి కాలంలో రచయితా అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సాహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం, రఘువంశం, కుమార సంభవం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు రాసాడు. కళకు కులమతాలున్నాయా? అంటూ జాషువా ప్రశ్నిస్తూ "నా కవితా వధూటి వదనంబు నెగాదిగ జూచి, రూపు రేఖా కమనీయ వైఖరులు గాంచి భళీభళీబీ యన్నవారే, మీదేకుల మన్న ప్రశ్న వెలయించి, చివాలున లేచిపోవుచో బాకున గ్రుమ్మినట్లగున్ పార్థివ చంద్ర! వచింప సిగ్గగన్!" అంటూ వెంకటగిరి రాజా గారికి తన ఆవేదన చెప్పుకున్నాడు. "కుల మతాలు గీచుకున్న గీతలు జొచ్చి పంజరాన గట్టు వడను నేను నిఖిలలోక మెట్లు నిర్ణయించిన నాకు తరుగు లేదు విశ్వనరుడ నేను'. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు. జాషువా, ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు. అగ్రవర్ణ దురహంకారాలను చవి చూసిన జాషువా సౌమ్య పదజాలం తోనే వాటిని ఎదిరించాడు. ఓ సందర్భంలో ఆయనే చెప్పినట్లు "నాకు గురువులు ఇద్దరు...పేదరికం, కులమత బేధం. ఒకటి సహనాన్ని నేర్పితే, రెండవది నాలో ఎదిరించే శక్తిని పెంచింది. "ఆయన కవిగా, వ్యక్తిగా విరాట్రూప ప్రదర్శనకు నేపథ్యాలు. ఆయన క్రమంగా ఆయన నాస్తికత్వం వైపు జరిగాడు. బాల్య స్నేహితుడు, తరువాతి కాలంలో రచయిత అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సాహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం, కుమార సంభవం, రఘు వంశం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు వ్రాశాడు. వాటిలో ప్రముఖమైనవి...క్రీస్తుచరిత్ర , గబ్బిలం, పిరదౌసి, రుక్మిణీ కళ్యాణం, శ్మశాన వాటిక, వివేకానంద, జేబున్నీసా, నాగార్జున సాగరం, కాందిశీకుడు. 'నా కథ' పేరుతో ఆత్మకథను కూడా వ్రాసుకున్నారు. ఆయన మనో భావాన్ని దళిత యువకుడి ద్వారా చక్కగా చెప్పాడు."వాని నుద్ధరించు భగవంతుడే లేడు, మనుజుడెట్లు వాని గనికరించు, వాడు జేసికొన్న పాపకారణ మేమో యింత వరకు వాని కెరుకలేదు."'"ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి యినుపగజ్జెల తల్లి జీవనము సేయు, గసరి బుసకొట్టు నాతని గాలిసోక నాల్గు పడగల హైందవ నాగరాజు". ఇలా చెప్పుకుంటూ పోతే, ప్రతి పద్యాన్ని ఉదహరించ వచ్చు."సుకవి జీవించు ప్రజల నాల్కల యందు" అనే ఈ పద్యంలో కవిలోకానికి జాషువా సముచిత స్థానం కల్పించాడు. తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి, జాషువా కాలికి గండ పెండేరం తొడిగి "ఈ కవీశ్వరుని పాదం తాకి నా జన్మ ధన్యం చేసుకున్నాను" అన్నాడు. అది తనకు లభించిన "అత్యున్నత పురస్కారం"గా జాషువా భావించాడు.1964లో క్రీస్తు చరిత్రకు "కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు" లభించగా, ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యునిగా నియమితుడయ్యాడు.1970లో ఆంధ్ర విశ్వ విద్యాలయము కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. భారత ప్రభుత్వము పద్మభూషణ పురస్కారం అందజేసింది.విశ్వనాథ సత్యనారాయణ, జాషువా ఒక మధుర కవి అని, ఒకానొక మాధుర్యం ఆయన కవిత్వంలో శారదాదేవి అనుగ్రహం చేత లభించిందని అన్నాడు. "ఆయన వ్రాసిన శిశువు (పాపాయి) అనే ఖండికను ఘంటసాల అద్భుతంగా గానం చేశారు. ఈ సందర్భంలో ఈ పాట రికార్డింగ్ జరిగే సమయంలో జాషువా, ఘంటసాల యింటికి వెళ్ళి, బయట అరుగు మీద కూర్చున్నారట. ఘంటసాల, బయటకు వచ్చి, "ఏమిటండీ! బయటనే కూర్చున్నారు" అని అడిగితే, "నేను అంటరాని కులమునకు చెందిన వాడను, మీరు బ్రాహ్మణులు, మీ అనుమతి లేకుండా లోపలి ఎలా రాగలను?" అన్నారట జాషువా. అందుకు, ఘంటసాల "నాకు అటువంటి పట్టింపులు లేవు, మీరు స్వేచ్ఛగా లోపలి రావచ్చు. పైగా మీరు సరస్వతీ పుత్రులు. మీరు అంటరాని వారైతే, సరస్వతీ దేవి కూడా అంటరానిదనే కదా అర్థం!" అని చెప్పియింటి లోకి సాదరంగా తీసుకొని వెళ్లి, తన సహృదయాన్ని చాటుకొన్న ధన్యజీవి ఘంటసాల. కవితా విశారద, కవికోకిల, కవి దిగ్గజ – నవయుగ కవి చక్రవర్తి, మధుర శ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ గా ప్రసిద్ధుడయ్యాడు. "వడగాల్పు నా జీవితమైతే, వెన్నెల నా కవిత్వం" అని జాషువా అన్నది అక్షర సత్యం. "రాజు మరణించె నొక తార రాలిపోయె, సుకవి మరణించె నొక తార గగనమెక్కె, రాజు జీవించు రాతి విగ్రహముల యందు, సుకవి జీవించు ప్రజల నాల్కల యందు". " సత్కవీంద్రుని కమ్మని కలము, నిప్పులలోన గఱగిపోయె ! యిచ్చోటబీ నే భూము లేలు రాజన్యుని యధికార ముద్రిక లంతరించె! యిచ్చోటబీ నే లేఁత యిల్లాలి నల్లపూసల సౌరు, గంగలో గలిసిపోయె! యిచ్చోటబీ నెట్టి పేరెన్నికం గనుఁగొన్న చిత్ర లేఖకుని కుంచియ, నశించె! ఇది పిశాచులతో నిటాలేక్షణుండు గజ్జె గదలించి యాడు రంగస్థలంబుబీ ఇది మరణ దూత తీక్షణమౌ దృష్టు లొలయ నవనిఁ బాలించు భస్మ సింహాసనంబు". స్మశాన వాటిక లోని ప్రతి పద్యం మన గుండెలను పిండుతుంది. చివరికి జూలై 24, 1971న గుర్రం జాషువా లోకం వదిలి వెళ్ళారు. కాని ఆయన మరణవార్త బయటి ప్రపంచానికి చెప్పని ఇంటి వాతావరణం. అంతిమ యాత్ర అయిన వారు వెంట లేకుండా సాగింది. సమాజం ఆయనను చిన్న చూపు చూసింది, దూరంగా పెట్టిందని మధనపడిన జాషువా చివరి దశలో కుటుంబ సభ్యులు ఆయనను దూరం చేశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల

# సకల రోగ నివారిణి యోగా



## శరీరానికి మనసుకు యోగా ఒక వరం : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం జూలై 23 (ఆంధ్రపత్రిక) :** సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ఎంతగానో యోగా ఉపకరిస్తుందని, శరీరానికి మనసుకు యోగా ఒక వరమని ఉద్యోగులు ప్రతి ఒక్కరు యోగా శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం నగరంలోని జడ్పీ కన్వెన్షన్ హాలులో జిల్లా కలెక్టర్ చొరవతో తొలిసారిగా జిల్లా అధికారులు, ఉద్యోగులకు ఉచిత ప్రత్యేక యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు. కలెక్టర్ బాలాజీ యోగా శిక్షణా తరగతుల్లో స్వయంగా పాల్గొని మాట్లాడుతూ పూర్వము అందరూ మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్య నియమాలు పాటించేవారని ఎంతో ఆరోగ్యంగా ఉండే వారన్నారు.నేడు పర్యావరణం చాలా కలుషితమైందని మన జీవన శైలిలో కూడా చాలా మార్పులు వచ్చాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన ఆరోగ్యం మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మనం ఆరోగ్యంగా ఉంటే ఏ పనైనా చేయగలుగుతామన్నారు. మన జీవనశైలిలో యోగాను అలవర్చుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు.మనం మన ఆరోగ్యం కోసమే యోగా ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలన్నారు.ఉద్యోగులు ఎన్నో ఒత్తిళ్లకు గురవుతుంటారని, యోగా అభ్యసించడం వలన వారికి మానసిక ప్రశాంతత లభించి చురుగ్గా ఉద్యోగ జీవితంలో పనులు చేయగలుగుతారన్నారు.ఆ దిశగా జిల్లా అధికారులు, ఉద్యోగుల కోసం ప్రత్యేకించి ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రారంభించామన్నారు. ఏ పనైనా 21 రోజులు వరుసగా చేస్తే అది ఒక అలవాటుగా మారిపోతుందన్నారు.ఈ తరగతులు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ఏడు గంటల వరకు జరుగుతాయని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవడానికి కృషి చేద్దామన్నారు.యోగా గురువు ముదిగొండ శాస్త్రి మాట్లాడుతూ యోగా ఒక ఆధ్యాత్మిక విజ్ఞాన శాస్త్రమని అన్నారు. మనసు శరీరాలను ఐక్యం చేసే ఒక గొప్ప ప్రక్రియ అన్నారు. యోగ గురువులు మద్దాల చింతయ్య, శీలం రమేష్, రేఖ జిల్లా అధికారులు, ఉద్యోగులకు ఛాలన క్రియలు, వజ్రాసనం, కపాల భాతి, నాడీ శోధన, ప్రాణాయామం, ధ్యానం వంటి యోగా ప్రక్రియలను నేర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, క్రీడల చీఫ్ కోచ్ ఝాన్సీ లక్ష్మి, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు, సమాచార పౌర సంబంధాల శాఖ డి.డి యమ్. వెంకటేశ్వర ప్రసాద్, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య తదితర వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 27న మెగా జాబ్ మేళా

**మైలవరం, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** స్థానిక డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జులై 27న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ళ రవి తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో కళాశాల పూర్వ విద్యార్థులతో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాలో 17 ప్రతిష్టాత్మకమైన కంపెనీలు పాల్గొంటున్నాయని ఇంచుమించుగా 2000 ఉద్యోగాలకు అవకాశం కల్పిస్తున్నట్లుగా కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. ఎన్.వెంకటాద్రి తెలిపారు. మైలవరం ప్రాంతంలోని నిరుద్యోగులు అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగాలు పొందగలరని కోరారు. మెగా జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులు, ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు మొదలైన అన్ని ధ్రువపత్రాలను తమతో పాటు తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కంపెనీల్లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు వెంటనే జాబ్ ఆఫర్ లెటర్స్ ఇవ్వబడతాయని షార్ట్ లిస్ట్ కాబడిన వారికి తదుపరి రౌండ్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేయబడతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ డా.పి.నరేష్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్హతలు కలిగిన వారు అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని తమ తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు సాధించవచ్చునని అన్నారు. మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 6305004318.

# తిరువూరుపట్టణంలో యుద్ధ ప్రాతి పదికన రోడ్ల మరమ్మత్తు పనులు



**తిరువూరు, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** గత వారం రోజులుగాఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తిరువూరు పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ రోడ్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలో గుంతలుగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు లో మురుగు నీరు చేరి ప్రజలు పలుఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గ్రహించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆ మురుగు నీటిలో కుర్చీ వేసి కూర్చొని వెంటనే యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మంగళవారం ఆర్ అండ్ బి అధికారులు గుంతలుగా ఉన్న రోడ్డును మరమ్మతులు చేపట్టారు. దీంతో గుంతలుగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్లో మురికి నీరు చేరకుండా ప్రజల రాకపోకలకు వాహన చోదకులుఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టారు ప్రజలు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

**తిరువూరు నగర పంచాయతీ నందు**
**జూలై 23 నుండి 27 వరకు ఆధార్ అప్డేట్ క్యాంప్**

# ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలి



**తిరువూరు జూలై 23(ఆంధ్రపత్రిక) ;** 23న అంగన్వాడీ సెంటర్-మాలపల్లి 24న అంగన్వాడీ సెంటర్-ఎరుకుల కాలనీ 25న అంగన్వాడీ సెంటర్-తోకపల్లి 26న ఎం పి పి పాఠశాల-తోకపల్లి 27న రాజుపేట -2 సచివాలయం ఈ క్యాంపు నందు నూతన ఆధార్ కార్డ్స్, ఆధార్-మొబైల్ లింక్, ఆధార్ అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్ సేవలు ప్రజలందరూ గ్రహించి దీనిని సద్వినియోగం చేసుకోవాలని తిరువూరు నగర పంచాయతీ కమీషనర్ జి లోవరాజు తెలియజేశారు. మంగళవారం తిరువూరు మాలపల్లి అంగన్వాడి సెంటర్ లో నిర్వహించిన ఆధార్ అప్డేట్ క్యాంపును తిరువూరు నగర పంచాయతీ కమిషనర్ జి .లోవరాజు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

# శీత్లా భవాని బోనాల పండుగ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి



**విజయవాడ పశ్చిమ, జూలై 23, (ఆంధ్రపత్రిక) :** స్థానిక 46వ డివిజన్ లోని శ్రీ ముత్యాలమ్మ, శ్రీ కనకదుర్గ అమ్మవార్ల దేవస్థానం లో లంబాడి పేట కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శీత్లా భవాని భోనాల పండుగ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , దేవత్ మురళి నాయక్ , రవీంద్ర నాయక్, లంబాడి పేట కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితోనే నాయి బ్రాహ్మణుల అభివృద్ధి

## దుర్బాకుల ప్రసాదరావు



**రెంటచింతల జులై 23 (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే నాయి బ్రాహ్మణుల ఆర్థిక సామాజిక అభివృద్ధి అని తెలుగుదేశం పార్టీ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ దుర్బాకుల ప్రసాదరావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కుతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నాయిబ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా గాలికి వదిలేసారని, కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వాటికి రూపాయి నిధులు కూడా మంజూరు చేయకుండా నిర్వీర్యం చేశారని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాయిబ్రాహ్మణుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని వారి రాజకీయ అభివృద్ధి కోసం నామినేటెడ్ పోస్టులు వారికి కేటాయించడం జరిగిందని, అంతేకాక నాయిబ్రాహ్మణులకు ఆదరణ పథకం, చేతివృత్తులు చేసుకునే క్షవర వృత్తిదారులకు అధునాతనమైన పనిముట్లను అందజేశారని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు 50 సంవత్సరాలకే సామాజిక పెన్షన్, సెలూన్లకు 200 యూనిట్ల వరకు ఉచితం, దేవాలయాల్లో పనిచేయుచున్న నాయి బ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యత లాంటి హామీలను త్వరలోనే నెరవేరుస్తారని అన్నారు. అలానే మాచర్ల నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సారధ్యంలో అభివృద్ధి పథంలో పయనిస్తుందని స్పష్టం చేశారు. అలానే తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని ప్రసాదరావు తెలిపారు.

# పోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, పోర్టు కనెక్టివిటీ రైలు రోడ్డు మార్గాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పోర్టు, మేరీ టైం బోర్డు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు అభివృద్ధి పనుల్లో భాగంగా పోర్టు కనెక్టివిటీ రైల్ రోడ్డు మార్గాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ సమస్యలపై సమీక్షించారు.కలెక్టర్ బందరు పోర్టు నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు వేగవంతం గావించాలన్నారు. ముఖ్యంగా బందరు పోర్టు కనెక్టివిటీ రైలు రోడ్డు మార్గాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో సమస్యలు పరిష్కరించేందుకు తీసుకోవలసిన చర్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. తదుపరి ఎలాంటి లీగల్ సమస్యలు రాకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయాలని, అనంతరం డ్రాఫ్ట్ డిక్లరేషన్ (డి డి) జారీ చేయాలని రెవిన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఏవైనా కోర్టు కేసులు పెడితే అడ్మిషన్ టైం లోనే నిబంధనలు సంపూర్ణంగా కోర్టుకు సమర్పించి త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.తొలుత గత సమావేశపు మినిట్స్ అంశాల వారిగా తీసుకున్న చర్య నివేదికలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, పోర్టు ఎండి ప్రతాపరెడ్డి, మ్యారీ టైం బోర్డు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్రావు, మెరైన్ డివిజన్ డిఈఈ ఎం. శివయ్య, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెంట్ తేజేశ్వరరావు, తాసిల్దారు వెంకటేశ్వరరావు, పోర్టు డిపిఆర్ కు సంబంధించి రైట్స్ ప్రతినిధులు విశ్వనాథన్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్‌పై అపోహలను పారద్రోలాలి

**విజయవాడ, జులై 23, (ఆంధ్రపత్రిక):** దేశీయంగా ఆయిల్ పామ్ రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమ మరింత కలిసికట్టుగా పని చేయాల్సిన సమయం వచ్చిందని ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన ఇండియన్ వెజిటెబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సదస్సులో గోద్రెజ్ ఆగ్రోవెట్‌లో (జీఏవీఎల్) భాగమైన ఆయిల్ పామ్ ప్లాంటేషన్ (ఓపీపీ) బిజినెస్ విభాగం తెలిపింది. "ఆయిల్ పామ్‌పై చాలా అపోహలు ఉన్నాయి. ఆరోగ్యం నుంచి రైతుల ఆదాయం వరకు, మరింత ఎక్కువ నీటిని వినియోగించడం నుంచి అడవుల నరికివేత వరకు దీనివల్ల ఎన్నో ప్రతికూల ప్రభావాలు ఉన్నాయనే అభిప్రాయాలు నెలకొన్నాయి. ఒక పరిశ్రమగా, అంతా కలిసి ఈ అపోహలను పారద్రోలాల్సిన బాధ్యత మనపై ఉంది" అని సదస్సులో పాల్గొన్న సందర్భంగా గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్‌లో భాగమైన ఆయిల్ పామ్ బిజినెస్ సీఈవో సౌగత నియోగి తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ జనరంజకం

## మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ మరియు హ్యూమన్ రైట్స్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోయసుధ



**మైలవరం, జూలై 23: (ఆంధ్రపత్రిక) :** కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన 2024-2025 వార్షిక బడ్జెట్ జనరంజికంగా ఉందని యునైటెడడ్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్టర్స్ కౌన్సిల్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోయసుధ అన్నారు. మంగళవారం ఆమె కార్యాలయం లో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి అగ్ర పీట వేసి అమరావతికి రూ.15,000 కోట్లు కేటాయించడం పట్ల ఆంధ్ర ప్రజలందరూ కూడా హర్ష వ్యక్తం చేస్తారని సుధ అన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తెలుగు ప్రజల గుండెచప్పుడు పోలవరం ప్రాజెక్టు కూడా నిధులు మంజూరు చేస్తామని చెప్పటం స్వాగతించదగిన విషయమని ఆమె అన్నారు. నేటి బడ్జెట్ గత పది సంవత్సరాలు బడ్జెట్ కంటే భిన్నంగా ఉందని, బంగారం, వెండి పై ఆరు శాతం కస్టమ్స్ పన్ను తగ్గించడం మధ్యతరగతి కుటుంబాలకు వూరట అని ఆమె అన్నారు. క్యాన్సరు రోగులు ఉపయోగించే మందులు ధరలు తగ్గించటం మంచి నిర్ణయం అని సుధ అన్నారు. విభజన చట్టం ప్రకారం హామీని నెరవేర్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. మొబైల్ ఫోన్లు అనుబంధ పరికరాలపై 15% కస్టమ్స్ డ్యూటీ తగ్గిపోవడం వలన పేదవారికి వూరట అని సుధ అన్నారు. చాలా కాలం తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో నిధులు కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వ విజయమని అన్నారు. మూడు లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు స్టాండర్డ్ ఎలక్షన్లు 50 వేల నుండి 75 వేల రూపాయలు పెంచడం ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు లాభదాయకమని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే అవుట్ రింగ్ రోడ్డు నిర్మాణాన్నికి సత్వరమే నిధులు కేటాయించడం ద్వారా ప్రజలకు రోడ్డు,రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

దుర్గమ్మకు
శ్రీ వేణుగోపాల స్వామి
దేవస్థానం వారి ఆషాడం

# సారే సమర్పణ



**విజయవాడ పశ్చిమ, జులై 23, (ఆంధ్రపత్రిక):** ఆషాడమాసం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారికి కొత్తపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం నుంచి ఆషాడం సారె కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సారెని తీసుకెళ్లడం జరిగింది.

# విద్యాశాఖ మంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## లోకేష్ బాబు ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన ఏపీ వర్క్, ఆర్ట్ అండ్ పి ఈ టి ఇన్స్ట్రక్టర్స్ అధ్యక్షులు సైకం శివకుమారి రెడ్డి



**మైలవరం, జూలై 23: (ఆంధ్రపత్రిక) :** నూతన జాతీయ విద్యా విధానం అమల్లో భాగంగా పాఠశాలలో ఆర్ట్స్ మరియు క్రాఫ్ట్ విద్యను ప్రోత్సహిస్తామని అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ప్రకటన చేయడం పట్ల వర్క్,ఆర్ట్, పిఈటి ఇన్స్ట్రక్టర్స్ రాష్ట్ర యూనిటీ యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు యూనిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సైకం శివకుమారి రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం ఈ కోర్సులను నిర్వీర్యం చేయాలన్న విధానంలో ఆర్ట్, క్రాఫ్ట్ పోస్టులను రద్దు చేయగా ప్రస్తుత ప్రభుత్వం లోకేష్ బాబు విద్యాశాఖ మంత్రిగా ఈ కోర్సులకు పూర్వవైభవం తీసుకుని వచ్చి ప్రోత్సహించడం మంచి శుభ పరిణామమని తెలియజేశారు. విద్యార్థులకు మంచి జ్ఞానాన్ని మానసిక ఉల్లాసాన్ని, నైపుణ్యతను కలిగిస్తున్న క్రాఫ్ట్, ఆర్ట్ పార్ట్ టైం టీచర్ల సమస్యలను కూడా లోకేష్ బాబు సావధానంగా విన్నారని ఆయన ఆధ్వర్యంలోని త్వరలో సమస్యలు పరిష్కారం అవుతాయనే సంతోషంతో ఉద్యోగులు ఉన్నారని ప్రకటనలో పేర్కొంటూ రాష్ట్ర యూనిటీ తరఫున విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు యూనిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సైకం శివ కుమారి రెడ్డి మరియు ప్రధానకార్యదర్శి శంకర్ నీలు భాగవతుల ధన్యవాదాలు తెలిపారు.

ఆంధ్రపత్రిక
జిల్లాలకు విలేఖరులు కావలెను
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన
ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914
గుంటూరు, బాపట్ల, ఒంగోలు జిల్లాలోని
నియోజకవర్గాలకు
మరియు మండలాల వారిగా
విలేఖర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

# ప్రత్యేకంగా నిధులను తెచ్చి పటమట లంకను అభివృద్ధి చేస్తాం

## 9వ డివిజన్ పర్యటనలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ జూలై 23 (ఆంధ్రపత్రిక) :** పటమట లంకలోని అన్ని సమస్యలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నిధులు తెచ్చి పరిష్కరిస్తామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.మంగళవారం ఉదయం 9వ డివిజన్లోని పటమట లంక, బెంజి సర్కిల్ ఏరియాలలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించి, సైడు కాలువలు, డ్రైన్స్ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ గతంలో వర్షం నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా ఉండేందుకు 2014-19 సంవత్సరంలో కేంద్రం నుంచి స్ట్రామ్ వాటర్ నిధులను తెచ్చి నట్లుగానే పటమట లంకలోని సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేకంగా నిధులు తెచ్చి పరిష్కరిస్తామని చెప్పారు. సరైన రోడ్లు, డ్రైయిన్లు లేకపోవడంతో ఈ ప్రాంతంలో కొద్దిపాటి వర్షానికే రహదారులపై నీరు నిల్వ ఉంటున్నాయని చెప్పారు. పటమట లంకలోని అన్ని డివిజన్లకు కలిపి ప్రత్యేక ప్యాకేజీగా ఈ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించాలని ఈ ప్రాంతంలోని కార్పోరేటర్లు ఎంపీతో చర్చించడం జరిగిందన్నారు. రోడ్లు, డ్రైయిన్లు నిర్మాణం చేస్తామన్నారు. గతలంలో స్ట్రామ్ వాటర్ నిధులతో పాటుగా ఇంకా అధనంగా నిధులను మంజూరు చేయించుకుని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే ఈప్రాంతంలో సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలోని పటమట లంకలో సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. అవసరమైతే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులను ప్రత్యేకంగా తీసుకువచ్చి పరిష్కరిస్తామని చెప్పడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఫ్లై వోవర్ నిర్మాణం వల్ల సమీపంలోని రహదారులపై నీరు నిల్వ ఉంటున్నాయని, ఈ సమస్యలన్నింటని తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నుపాటి క్రాంతి ముమ్మనేని ప్రసాద్, యలమంచలి దేవేంద్ర, ఇ.ఇ. సామ్రాజ్యం, అన్నాబత్తుల బాబి, చిలకపూడి లక్ష్మీనరసింహారావు, అన్నాబత్తుని శ్రీదేవి, అరసవిల్లి రమేష్, రాధారపు యల్లబాబు, కేళ్ళ రమేష్ తదితరుతు ఉన్నారు.





### కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి సరాల జల్లుపై

# గద్దె రామ్మోహన్ హర్షం

*చంద్రబాబు సమర్థతకు నిదర్శనమే రాష్ట్రానికి అధిక నిధులు*

*కేంద్ర బడ్జెట్పై ఎమ్మెల్యే గద్దె రామమోహన్*



**విజయవాడ జూలై 23 (ఆంధ్రపత్రిక) :** కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి అత్యధికంగా నిధులు కేటాయింపు చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థతకు నిదర్శమని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హర్షం వ్యక్తం చేశారు.గత పాతిక సంవత్సరాలుగా రాష్ట్రానికి ఈ విధంగా కేంద్రం నుంచి ఆంధ్రరాష్ట్రానికి నిధులు కేటాయించిన సందర్భాలు లేవని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, అన్ని రంగాలు అభివృద్ధికి కేంద్రం నుంచి భారీగా నిధులను రాష్ట్రంలోని బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం రాబట్టగలిగిందని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్ల ఆర్థిక సహాయం, అవసరాన్ని బట్టి అదనపు నిధులకు హామీ, పోలవరం ప్రాజెక్టుకు అధికంగా నిధులు, నీరు, విద్యుత్, రైల్వే, రోడ్లు ప్రాజెక్టులకు ప్రత్యేకంగా నిధులు, విభజన చట్టంలో ఉన్న హామీల అమలుకు హామీ, ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక ప్రాజెక్టును రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాబట్టగలిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో కేటాయించిన నిధులతో ఆంధ్రప్రదేశ్లోని అన్ని ప్రాంతాలు, అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి కేంద్రం ఇచ్చిన నిధులు రావటంతో చంద్రబాబు అనుభవం, సమర్థతతో ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమంలోనే కాకుండా అభివృద్ధి, సంక్షేమంలో కూడా నెంబర్ వన్గా మారుతుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఐదేళ్ళ సమస్యలకు జవాబిచ్చేలా కేంద్రం విశ్వాసం కల్పించిందని, 5 కోట్ల మంది ప్రజలు ఊపిరి పీల్చుకునే విధంగా కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఏపికి న్యాయం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారని, దానిలో భాగంగా ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో వెనుకబడి ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు నిధులు ఇవ్వడం ద్వారా ఏ.పికి కేంద్రం సరైన గుర్తింపు గౌరవం దక్కేలా చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

### తూర్పుగోదావరి జిల్లా వైద్య ఆరోగ్యాధికారి ఆదర్శంగా...
### మొబైల్ ద్వారా ప్రజారోగ్య కార్యక్రమాల

# విన్నూత్న ప్రచారం!

## వైద్య ఉద్యోగుల సంఘం నేత జి.వి.వి.ప్రసాద్ వెల్లడి



**నల్లజర్ల జూలై 23 (ఆంధ్రపత్రిక) :** ప్రజలకు అవసరమైన ప్రజారోగ్య కార్యక్రమాలు పూర్తి స్థాయిలో అవగాహనతో ప్రజలకు చేరాలి.. ఇది తూర్పు గోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు పదే పదే చెప్పే మాట. తమ జిల్లా అధికారి మాటను శాసనంగా బావించి ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ముందడుగు వేసారు వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జి.వి.వి.ప్రసాద్. ప్రజారోగ్య కార్యక్రమాలు ప్రజల్లోకి నేరుగా దూసు కెళ్లేలా మొబైల్ ద్వారా విన్నూత్న ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం సంపూర్ణ విజయవంతమై అందరి మన్ననలు అందుకుంటోంది కూడా. వివరాల్లోకి వెళితే.. నేడు పిల్లలు నుంచి పెద్దవాళ్ల వరకూ ప్రతీ ఒక్కరూ మొబైల్ ఫోన్ వినియోగంలో ముందున్నా పరిస్థితిని గమనించి సామాజిక మాధ్యమాన్ని వేదికగా ఎంచుకున్నానని ప్రసాద్ చెప్పారు. ప్రస్తుత వరదలు చుట్టుముడుతున్న విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అత్యవసరమైన ఆరోగ్య విషయాలను మొబైల్ ద్వారా సమాచారం అందించే కార్యక్రమం సూపర్ సక్సస్ అయిందన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో అలాగే స్టేటస్ ల్లో ప్రస్తుత వర్షాకాలం వరదల్లో వచ్చే సీజనల్ వ్యాధులు గురించి, అతిసార వంటి వ్యాదులు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వీడియోల రూపంలో ప్రజలకు మొబైల్ ద్వారా పంపుతున్న సందేశాలకు మంచి స్పందన వస్తోందని చెప్పారు. గ్రామ గ్రామాన వైద్య ఉద్యోగులు రచ్చబండల దగ్గర ఇంటింటికీ వెళ్లి మరీ ప్రజారోగ్యం కోసం ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కార్యక్రమం ఒక ఎత్తయితే.. ఇలా మొబైల్ ద్వారా వెళుతున్న సమాచారం నేరుగా అత్యంత సులభంగా ప్రజల్లోకి దూసుకుపోతుందన్నారు. ఆరోగ్య విషయాలతో పాటు వర్షాకాలంలో తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు గురించి వీడియోల రూపంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు తోడు అంగన్వాడీ కార్యకర్తలు, ఇందిరా క్రాంతి పథం ఐ కె పి కార్యకర్తల ద్వారా వీడియో సందేశాలను విస్తృత స్థాయిలో చేస్తున్నా ప్రచారానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన అద్భుతమని ప్రసాద్ ఎంతో ఆనందంగా చెప్పారు. ఏది ఏమైనా ప్రజల ఆరోగ్యమే పరామవదిగా అంకితభావంతో పనిచేస్తున్న తాము ఉన్న ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉద్యోగవిద్యుక్త ధర్మాన్ని కొనసాగిస్తున్నామని వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జి.వి.వి.ప్రసాద్ వివరించారు.

# విద్యుత్ భారాలను తొలగించండి





**విజయవాడ జూలై 23 (ఆంధ్రపత్రిక) :** విద్యుత్ రంగంలో గత ప్రభుత్వం ప్రజలపై మోపిన విద్యుత్ భారాలను తొలగించాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. టారీఫ్లు పెంచటం ద్వారా రు. 16,699కోట్లు, ట్రూ అప్ చార్జీల ద్వారా రు 3977 కోట్లు, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో రు.5886 కోట్లు, విద్యుత్ సుంకంపేరుతో 5604కోట్లు మొత్తం రు. 32166 కోట్లు గత ప్రభుత్వం ప్రజలపై భారాలను మోపిందని ఈ నెల (జులై)8 వతేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు విడుదల చేసిన శ్వేతపత్రం ద్వారా వెల్లడించారు. ఇది కాకుండా మరో రు.17,137 కోట్లు ట్రూఅప్ చార్జీలు సిద్ధంగా ఉన్నాయని శ్వేతపత్రం ద్వారా వెల్లడించారు. "ఇవన్నీ గత ప్రభుత్వం చేసిన తప్పులు" అని ప్రస్తుత ప్రభుత్వం గుర్తించింది. తప్పు న గుర్తించామని శ్వేత పత్రం ద్వారా ప్రజలకు వెల్లడించింది. తప్పు అని గుర్తించినపుడు, ఆ తప్పు మరల జరగకుండా చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉన్నదని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ భావిస్తున్నది.ప్రజలపై భారాలు మోపింది కనుకనే గత ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహించారు. ఆ ప్రభుత్వాన్ని ఓడించారు. అధికారంలోకి వస్తే విద్యుత్ భారాలను తగ్గిస్తామని తెలుగుదేశం నాయత్వంలోని కూటమి ఎన్నికలలో వాగ్దానం చేసి ప్రజల ఓట్లు పొందగలింది. అధికారంలోకి వచ్చారు. తమపై భారాలు తొలగిస్తారని ప్రజలు ఆకాంక్షించటం సహజం. ప్రజలపై భారాలు పడటం నిజమేనని శ్వేతపత్రం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం కూడా అంగీకరించింది. కేవలం ప్రజలకు భారం అని గుర్తించటం వరకే పరిమితమైతే ఆ శ్వేతపత్రం వలన ప్రజలకు ప్రయోజనం ఉండదు. శ్వేత పత్రంలో గుర్తించిన భారాలను తొలగించినపుడే ప్రజలకు మేలు జరుగుతుందని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ భావిస్తున్నది.ప్రజలపై భారాలను తొలగించటంకోసం మూడు చర్యలు చేపట్టాలని టాక్స్పేయర్స్ అసోసియేషన్ కోరుతున్నదివేటిది చర్యగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టి ఇప్పటివరకూ అమలు అవుతున్న విద్యుత్ టారీఫ్ను రద్దు చేసి 2019-2020 సంవత్సరపు విద్యుత్ టారీఫ్ను (అంటే 2019లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంనుండి వైదొలగటానికి ముందే ఆమోదించిన ఆరీఫు) అమలు జరపాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కోరుతున్నది. రెండవ చర్యగా ప్రజలకు భారంగా మారిన ఈ ట్రూఅప్ చార్జీలను, ఇంధన సర్దుబాటు చార్జీలను వచ్చే నెల బిల్లునుండి అంటే ఆగస్టు 2024 బిల్లునుండి రద్దు చేయాలని, గత 24 నెలలుగా ప్రజలు చెల్లించిన ట్రూ అప్ చార్జీల మొత్తాలను ఇక మీదట వచ్చే విద్యుత్ బిల్లులకు జమచేయాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కోరుతున్నది. మూడవ చర్యగా ఇప్పటికే సిద్ధంగా రు 17,131 కోట్లట్రూఅప్ చార్జీలను ప్రజలమీదవేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కోరుతున్నది. ఈ మూడు చర్యలు చేపడితే ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలు ఖచ్చితంగా తగ్గుతాయని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ భావిస్తున్నది.గత ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను పెట్టడానికి షిర్డీసాయి లాంటి కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నది. కొన్ని చోట్ల వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లను బిగించారు. వాటిని రైతులు వ్యతిరేకించారు. నివాస గృహాలకు కూడా స్మార్ట్ మీటర్లను పెట్టడానికి నాటి ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. తెలుగుదేశం కూడా స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించింది. విద్యుత్కు స్మార్ట్ మీటర్లను బిగించటానికి ప్రారంభించిన చర్యలను నిలిపి వేయాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞ చేస్తున్నది.టారీఫ్ పెంపు, ట్రూ అప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలు - ఇవన్నీ విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్న ప్రైవేటు కంపెనీలు అధిక లాభాలకోసం చేసిన డిమాండ్ల ఫలితమేనని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ స్పష్టం చేస్తున్నది, భవిష్యత్తులో ఈ అదనపు చార్జీల అవసరమే లేకుండా చేయాలంటే, రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ ఉత్పత్తి సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడమే మార్గం. రాష్ట్ర అవసరాలకు కాలసిన విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వమే తయారు చేస్తే ఈ భారాలు లేకుండా చౌకగా విద్యుత్ రాష్ట్ర ప్రజలకు అందుతుంది. రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడుతుంది. కనుక రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుదుత్పత్తి సంస్థలను రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్న వి.టి.పి.ఎస్ లాంటి ప్రభుత్వరంగ విద్యుదుత్పత్తి సంస్థలను పూర్తి స్థాయి పని చేయించి వాటి పూర్తి సామర్థ్యాన్ని వినియోగించాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కోంతున్నది.

# మధుమేహగ్రస్తులు కంటి జాగ్రత్తలు వహించాలి

## - డయాబెటిక్ రెటినోపతి కంటి పరీక్షలు చేయించుకోవాలి



**విజయవాడ జూలై 23 (ఆంధ్రపత్రిక) :** మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ కళ్లపాట్ల మరింత జాగ్రత్తలు వహించాలని, ఒకవేళ మధుమేహం కలిగినట్లయితే కంటి పరీక్షలు చేయించుకోవాలని ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం, విజయవాడ యొక్క రెటీనా స్పెషలిస్ట్ డాక్టర్ ఆదిత్య కపూర్ మాట్లాడుతూ ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ నేత్ర వైద్యులు డాక్టర్ ఆదిత్య కపూర్ సూచించారు. ఈ మేరకు విజయవాడ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రెటీనా స్పెషలిస్ట్ డాక్టర్ ఆదిత్య కపూర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నున్న మధుమేహ (డయాబెటిక్స్) వ్యాధి కలిగిన వారిలో 17 శాతం మంది భారతదేశంలోనే ఉన్నారన్నారు.సుమారు 77 మిలియన్ల మంది భారతీయులు మధు మేహం తో బాధపడుతున్నట్లు గుర్తించారని, ఈ సంఖ్య 2045 నాటికి 125 మిలియన్లకు చేరవచ్చునని భావిస్తున్నారన్నారు. డయాబెటిక్ రెటినోపతి " అనేది కళ్ళను ప్రభావితం చేసే ఒక తీవ్రమైన సమస్యగా పేర్కొన్నారు. దీనికి సకాలంలో చికిత్స అందించక పోతే దృష్టిని కోల్పోవచ్చును అన్నారు. చక్కెర స్థాయి రక్తంలో ఎక్కువ కావటం వలన రెటీనా రక్త నాళాలు దెబ్బతినటం వలన కాంతిని గ్రహించే శక్తిని కోల్పోతాయన్నారు.డయాబెటిక్ రెటినోపతి అనేది ఎలాటి లక్షణాలు కనిపించకుండా వృద్ధి చెందుతుందని, ముందస్తు చికిత్స ద్వారా నివారించ వచ్చునన్నారు. డయాబెటిస్ ఉన్న వారు ప్రతి సంవత్సరం కంటి పరీక్షలు చేయించవలసి ఉంటుందన్నారు. అయితే వ్యాధి తీవ్రతను బట్టి తరచుగా కంటి పరీక్షలు చేయాల్సి ఉంటుందని,గర్భిణీలు మొదటి త్రైమాసికంలో (3వ నెలలో) సమగ్ర నేత్ర పరీక్షలు చేయించుకోవట చాల అవసరం అన్నారు. డయాబెటిక్ రెటినోపతికి ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ లో చ ఇంట్రావిట్రియల్ ఇంజెక్షన్లు, లేజర్ ఫోటోకోగ్యులేషన్, అవసరమైతే శస్త్రచికిత్స చేసే వ్యవస్థ అందుబాటులో ఉందని తెలిపారు.

# కేంద్రమంత్రి గడ్కరీకి ఏపీ లారీ ఓనర్స్ లేఖ



**విజయవాడ జూలై 23 (ఆంధ్రపత్రిక) :** వాహన సంబంధిత ఆన్ లైన్ సేవల కోసం కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన వా హన్ పోర్టల్ వల్ల వాహన యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు ఆవేదన వ్యక్తంచేశారు. ఆ మేరకు కేంద్ర రవాణాశాఖమంత్రి నితిన్ గడ్కరీకి లేఖ పంపినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రప్రభుత్వ పోర్టల్ ఈ-ప్రగతి స్థానంలో వాహన్ పోర్టల్ జులై 8 నుంచి ప్రయోగాత్మకంగా ఎన్టీఆర్ జిల్లాలో అమలుచేసే క్రమంలో వాహనదారుల డేటా కేంద్ర పోర్టల్ వాహన్ లోకి బదలాయింపు కావడం లేదన్నారు. వాహన్ పోర్టల్లో అన్ని రాష్ట్రాల వాహనాల డేటా ఇంకా అప్లోడ్ కాలేదని, కొన్ని రాష్ట్రాలు పొరుగురాష్ట్ర వాహనాల నంబరు ప్లేట్లపై డిజిటల్ చలాన్లు జారీ చేస్తున్నాయని, ఆ వివరాలు ఆయా రాష్ట్రాల వెబ్సైట్లలో మాత్రమే అందుబాటులో ఉండటం వల్ల వాహన యజమానులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల వాహన డేటా వాహన్ పోర్టల్లో నూరుశాతం అప్లోడ్ చేసేవరకు డిజిటల్ చలానాలు విధించకుండా కేంద్రం అన్ని రాష్ట్రాలకు వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని కేంద్రమంత్రిని ఆయన కోరారు.

### మత్స్యకారులకి ఆక్వా రైతుల సంక్షేమానికి

# అనేక పథకాలు రూపకల్పన



**విజయవాడ జూలై 23 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ కమిషనర్ తమ్ము డోలా శంకర్ని పెనమలూరులోని రాష్ట్ర మత్స్యశాఖ కార్యాలయంలో తెలు గుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అంద జేశారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మత్స్యకారులకి ఆక్వా రైతుల సంక్షేమానికి అనేక పథకాలు రూపకల్పన చేస్తున్నామని మత్స్య శాఖ కమిషనర్ తెలియజేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో తిరుమల శెట్టి కృష్ణ. బస్వాని తులసి శ్రీనివాస్ వర్మ .తిరుమల శెట్టి రవి. తదితరులు పాల్గొన్నారు

# సంతాపం తెలియజేసిన ఎండిఓ, ఎంపీపీ, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు





**ఆగిరిపల్లి జూలై 23 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి ఎండిఓ, ఎంపీపీ ,సిబ్బంది, మండల పంచాయతీ కార్యదర్శులు నరసాపురం ఎంపీడీవో వెంకటరమణారావు అకాల మృతి చెందడంతో మౌనం పాటించి సంతాపం తెలియజేశారు .ఈ సందర్భంగా ఎంపీడీవో శ్యాముల్ మాట్లాడుతూ వెంకట రమణారావు మృతికి సంతాపం తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించిన డిపీఆర్టియు మండల అధ్యక్షుడు, కార్యదర్శి



**ఆగిరిపల్లి జూలై 23 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలం సీతారాంపురం ఎంపీ యూపీ పాఠశాల యందు డి పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గరిక నాగరాజు, కార్యదర్శి వంశీ విశిష్ట ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులైన బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్ లకు నివాళులర్పించి, వారి జీవిత విశేషాలు గురించి, మన దేశానికి వారు చేసిన సేవలు గురించి విద్యార్థులకు వివరించి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు వివరించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జాలరి మృతి



**ఆగిరిపల్లి జూలై 23 (ఆంధ్రపత్రిక) :** స్థానికులు తెలిపిన వివరములు ప్రకారం మైలవరం మండలం చిన్న నందిగామ గ్రామానికి చెందిన 15 మంది ఆగిరిపల్లి మండలం శోభనాపురం గ్రామంలో గల చెరువులో చేపలు పట్టుటకు రాగా అందులో స్వామి అనే అతను చెరువు లో దిగి చేపలు పడుతుండగా చేపల వల కాళ్లకు చుట్టుకుని బయటకు రాలేకపోవడంతో మృతి చెందినాడని స్థానికులు తెలియజేశారు.

# అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో అన్నదానం



**అగిరిపల్లి జూలై 23 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈరోజు మంగళవారం సందర్భంగా భక్తులు విశేషంగా పాల్గొన్నారు. స్వామివారికి ఉదయమే అభిషేకము అర్చన అనంతరం తీర్థ ప్రసాద వినియోగం, అన్నప్రసాద వితరణ జరిగినది. అన్న ప్రసాద వితరణకు అడుసుమిల్లి వరప్రసాద్ అడుసుపల్లి రామ్మోహన్ రావు( హనుమాన్ జంక్షన్ )మనవరాలు జ్యోత్స్న సాయి శ్రీ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి సహకరించారని ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ,అర్చకులు, సేవా బృందం , భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# నిర్మలా సీతారామన్ ప్రకటన పట్ల టిడిపి నేత ఎస్ఎస్ఆర్ హర్షం



**బంటుమిల్లి 23 జూలై (ఆంధ్రపత్రిక) :** కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి గౌ. నిర్మలా సీతారామన్ చేసిన స్పష్టమైన ప్రకటన పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధికి మార్గం సుగమమైందని తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్ ఎస్ ఆర్. ఆంజనేయులు హర్షం ప్రకటించారు. పోలవరం పనులు శరవేగంతో పూర్తి చేస్తామని అందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని ఆమె స్పష్టం చేశారని, అలాగే గత పదేళ్ళుగా రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ వుందని చెబుతూ అమరావతి రాజదానికి కూడా నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆమె ప్రకటించడం కూటమి విజయమని ఆయన పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం. పవన్ కల్యాణ్ చేసిన కృషిపట్ల ఎస్.ఎస్. ఆర్. హర్షం ప్రకటించారు.

# చంద్రబాబు కృషి ఫలితంగానే రాష్ట్రానికి ప్రత్యేక నిధులు

## కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి నిధుల కేటాయింపుపై కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు: ప్రత్తిపాటి



**చిలకలూరిపేట జూలై , 23 (ఆంధ్రప్రత్రిక):** ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, సంప్రదింపుల ఫలితంగానే ఎన్నో ఏళ్ల తర్వాత రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లోనే ప్రత్యేక నిధుల కేటాయింపులు జరిగాయని హర్షం వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలు గుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించినందుకు గాను కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు ప్రత్తిపాటి. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చూపిన అసమర్థతకు, చంద్రబాబు అనుభవం, ముందు చూపునకు ఇదే నిదర్శనమన్నారాయన. కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టడంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని, కేంద్రంలో పదవుల కన్నా రాష్ట్రాభివృద్ధి మాత్రమే ముఖ్యమన్న ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాటలకు అర్థం కూడా ఇప్పుడు అందరికీ అర్థం అవుతోందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వారాల వ్యవధిలోనే వచ్చిన కేంద్ర బడ్జెట్ నుంచి అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు నిధులతో వెనకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ, పారిశ్రామిక నడవా అభివృద్ధికి తోడ్పాటు సాధించడం అభివృద్ధిపై తమకున్న చిత్తశుద్ధికి నిదర్శన మన్నారు ప్రత్తిపాటి. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారాయన. రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబు ప్రయత్నాలకు ఇది ట్రైలర్ మాత్రమే అని, రానున్న అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను అన్నింటా అగ్రస్థానంలో నిలపడమే ఆయన లక్ష్యమన్నారు ప్రత్తిపాటి.

ముఖ్యమంత్రిగా ఢిల్లీ వెళ్లేటప్పుడు రాష్ట్రానికి ఏం తేవాలి? అందుకోసం ఎలా ప్రయత్నించాలి? నిధులు పథకాలు ఎంలా సాధించుకోవాలి? అనే అంశాలపై జగన్ ఇకనైనా చంద్రబాబును చూసి నేర్చుకోవాలని హితవు పలికారు ప్రత్తిపాటి. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరడం, తర్వాత ప్రజలు అందించిన అద్భుతమైన ఆధిక్యాలతో ఇదంతా సాధ్యమై ందన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. ఐదేళ్ల తర్వాత కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి ప్రత్యేకమైన గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతిఒక్కరూ కలిసి రావాలని, అందరం కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్దామని సూచించారు.

# ఏపీ అభివృద్ధిపై కేంద్రం కట్టుబడి ఉంది

## రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు ప్రకటించడం హర్షనీయం



**బాపట్ల జులై 23 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర అభివృద్ధి పై కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని భార తీయ జన తా పార్టీ నాయకుడు,మాజీ శాసన మండలి సభ్యు లు అన్నం సతీష్ ప్రభాకర్ ఓ ప్రకట నలో తెలిపారు. పార్ల మెంట్ సమా వేశాలలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఏపీ రాజ ధాని అభివృద్ధికి రూ 15 వేల కోట్లు రూపాయలు మంజూ రు చేస్తున్నామని, అవ సరమైన నిధులను మరింత మంజూ రు చేస్తామని ప్రకటించడం పట్ల అన్నం హర్షం ప్రకటిం చారు . గత ఐదు సంవత్సరాల రాష్ట్ర పాలనలో అభివృద్ధిలో వెను కంజలో ఉన్న ఏపీని మరింత అభివృద్ధి చేసేందుకు ఐదు సంవత్సరాలలో పూర్తిస్థాయిలో సహక రిస్తామని చెప్పడం సంతోషనియమన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేలా చర్యలు తీసుకు ంటామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని,అదేవిధంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర,ప్రకాశం అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారన్నారు. విశాఖ-చెన్నై ఓర్వకల్లు-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ కు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించడం కేంద్రం ఉద్దేశ్యాన్ని తెలుపుతుంది అన్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని, ఉద్యోగాలు,నైపుణ్య అవకాశాలు కల్పించేం దుకు పూర్తిస్థాయిలో ఆంధ్రప్రదేశ్ కు సహకరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ప్రధా నంగా విభజన చట్టానికి కట్టుబడి ఉండడంతో పాటు ఏపీలో ప్రత్యేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కోటి మంది నిరుద్యోగులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వెళుతుందని తెలిపారు.

# ధాతృత్వంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలి

## - జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి




**పూతలపట్టు ,జులై 23 (ఆంధ్రపత్రిక) :** అసమానతలు అత్యధికం గా ఉన్న భారత సమాజంలో ధనవంతులలో ధాతృత్వం పెరగాల ని, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 23వ తేదీన పూతలపట్టు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కీ.శే. పూతలపట్టు రవికుమార్ రెడ్డి మెమోరియల్ కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్ ల ప్రధానోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగి ంచారు. ప్రపంచ అసమానతల ల్యాబ్ నివేదిక ప్రకారం భారతదే శంలో అసమానతలు అత్యధికంగా ఉన్నాయని ఒక్క శాతం ప్రజల చేతుల్లో 40శాతం సంపద ఉందని మరోవైపు అట్టడుగున ఉన్న 50శాతం ప్రజల వద్ద కేవలం 14 శాతం సంపద మాత్రమే ఉందన్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న పేద విద్యార్థులకు ధాతృత్వం గల ధనవంతులు బాసటగా నిలవాలన్నారు. విద్యార్థులు లక్ష్యాలను, గమ్యాలను రూపొందించుకొని, ఏకాగ్రతతో ఇష్టపడి చదవాలన్నారు. పదవ తరగతిలో మెరిట్ విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి సి.హెచ్. దేవరాజ్ ద్వారా కీ.శే. పూతలపట్టు రవికుమార్ రెడ్డి మెమోరియల్ కమిటీ 20 వేల రూపాయల స్కాలర్ షిప్ లు అం దించారు. 2023-24 సంవత్సరంలో పదవ తరగతిలో ప్రతిభ కనపరిచిన ఎస్. తేజశ్రీ, ఎన్. అమృత హర్షిని, టి. లాహిరి, పి. దేవి ప్రసాద్, యం. అస్మిత, పి.ధనుశ్రీ, ఎస్. సాయి, ఎ. విష్ణువర్ధన్, కె. మోహిని, యస్. ఇంతియాజ్, టి. హిమశ్రీలకు నగదు బహుమతులు అందించారు.

ఈ సందర్భంగా సి.హెచ్. దేవరాజ్ ప్రసంగిస్తూ కీ.శే. పూతల పట్టు రవికుమార్ రెడ్డి జ్ఞాప కార్థం వారి కుమారులు పి. హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ పి. విష్ణు వర్ధన్ రెడ్డి మరియు పూతలపట్టు ఉమాపతి రెడ్డి హై స్కూల్ ప్రాంగణం ను 2.25 లక్షల రూపాయలతో పునర్నిర్మించడం హర్షనీయమన్నారు. హై స్కూల్ ప్రాంగణానికి నిర్మించిన నూతన గేటును డి.ఇ.ఓ. సి.హెచ్. దేవరాజ్ ఆవిష్కరించారు. పూతల పట్టు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.చంద్రశేఖర్ ప్రసంగిస్తూ హై స్కూల్ అభివృద్ధికి పూతలపట్టు లక్ష్మణమూర్తి రెడ్డి పదివేల రూపాయల విరాళాన్ని అందించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వాసుదేవ్, మధు, దామోదర నాయుడు, గ్రామ సర్పంచ్ మస్తామణి, ఉప సర్పంచ్ బాపు రెడ్డి, ఉపాధ్యాయ ఉద్యమ నేత ఆనంద నాయుడు, విద్యా కమిటీ చైర్మన్ పూతలపట్టు రామ మూర్తి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సురేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి లు పరివేక్షించారు.

# కలెక్టర్ భవనం నిర్మాణ స్థలం పరిశీలన



**బాపట్ల జులై 23 (ఆంధ్రపత్రిక) :** సమీకృత కలెక్టరేట్ భవనానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పరిశీ లించా రు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రస్తుతం కలెక్టరేట్ కొనసాగుతున్న ప్రాంతం 57.17 ఎకరాల విస్తీర్ణంలో ఉం దని కలెక్టర్ కు అధికారులు వివరించారు. కలెక్టరేట్ పరిధిలోని భూ మికి సంబందించిన దస్త్రాలు, మ్యాప్ లను ఆయన పరిశీలి ంచారు. ప్రస్తుతం కలెక్టరేట్ భవనం 57 ఏకరాలలో విస్తరించి ఉండటంతో ఆ భూమి సరిహద్దులలో ఆయన పర్యటించారు. తదుపరి ప్యాడిసన్ పేటలో ఖాళీగా ఉన్న 54.16 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. అనంతరం మూలపాలెంలోని వైద్య కళాశాల భవ నం వద్ద ఉన్న భూమిని ఆయన పరిశీలించారు. కర్లపాలెం సత్యవతి పేటలోని తాటితోపు స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ రవీందర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఆంగ్లేయులకు సింహస్వప్నం ఆజాద్



**బాపట్ల జులై 23 (ఆంధ్రపత్రిక) :** బ్రిటిష్ పాలకుల గుండెల్లో నిద్రించి సింహ స్వప్నం గా మారారు చంద్రశేఖర్ ఆజాద్ అని బాపట్ల ఏం ఈ ఓ 2 ప్రసాదరావు అన్నారు. మంగళవారం చంద్ర శేఖర్ ఆజాద్ జయంతి పురస్కరించుకొని ఏం ఈ ఓ కార్యాలయం ఆవరణలోని ఆజాద్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న తొలి సాయిధ పోరాట యోధుడు ఆజాద్ ను కొనియాడారు. లాలా లజపతిరాయ్ మృతికి కారణమైన ఆంగ్లేయ అధికారులపై ప్రతీకారం తీర్చుకొని, భారతీయుల సత్తా చాటారు ఆజాద్. ఆయన త్యాగం నిరుపమానమైనది. ఆయన రుణం మనం ఎన్నటికీ తీర్చుకోలేనిది. ఆంగ్లేయుల చేతికి చిక్క కూడదనే ఆలోచనతో, చివరకు బ్రిటిష్ పోలీసులు చుట్టు ముట్టగా తనను తాను పిస్తోల్ తో కాల్చుకొని, అమరుడయ్యారు ఆజాద్. నేటి యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి పాటుపడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, న్యాయ వాదులు జమ్రుద్ భాష, , టీ భాస్కర్ రావు , కో ర్నేయలు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి



**చీరాల,జులై 23 (ఆంధ్రప్రత్రిక) :** ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలి అని చీరాల ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.కే. రెహానా అన్నారు.మంగళవారం చీరాల మండల న్యాయ సేవాధి కార సంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక చీరాల ఇంజనీరింగ్ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జూని యర్ సివిల్ జడ్జ్ యస్.కే రెహానా హాజరై మోటారు సైకిళ్లు నడిపే విద్యార్థులంతా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. తద్వారా ప్రమాదాల నుండి రక్షణ పొందటమే కాకుండా, జరిమా నాల బారిన పడకుండా కూడా దూరంగా ఉండొచ్చు అన్నారు.మారిన నూతన చట్టాల కనుగుణంగా హెల్మెట్ లేని వాహనదారులకు భారీగా జరిమానాలు విధిస్తారని,డ్రింక్ అండ్ డ్రైవింగు, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల రైడింగ్, రెక్లెస్ డ్రైవింగ్, బైక్ రేసింగ్ ,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయుట తదితర అంశాల గురించి, వాటికి విధించబోయే జరిమానాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.జగదీష్ , చీరాల 2 వ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ యన్.సత్యనారాయణ ,చీరాల మోటారు వాహనాల ఇన్స్పెక్టర్ బి. రామకృష్ణా రెడ్డి, న్యాయ వాద సంఘ అధ్యక్షులు జి.రమేష్ బాబు , రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు ఏ.రాజా సాల్మన్, న్యాయవాది సిహెచ్ రామారావు ,సోషల్ వర్కర్ అండ్ పి యల్ వి యస్.డి మతీన్ , ఈపురుపాలెం ఎస్సై యం.శివ కుమార్ , కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రత కు సంబంధించిన అంశాల మీద అవగాహన కల్పించడం జరిగింది.

# అంధకారం నుంచి అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ అడుగులు

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికై ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎన్డీయే ప్రభుత్వం.

## మోదీ నిర్మలా సీతారామన్ చంద్రబాబు పవన్ కల్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం.



**గుంటూరు .జులై 23( ఆంధ్రపత్రిక ):** ఐదేళ్ల వైసీపీ పాలన రాష్ట్ర చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని, ఎన్డీయే కూట మి నేతృత్వంలో అంధకారం నుంచి అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ శరవేగంగా దూసుకుపోతోందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మంగళవారం కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికై వరాల జల్లు కురిపించటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి నేతలు ప్రధాని మోదీ, నిర్మలా సీతారామన్ చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ ల చిత్రపటాలకు శ్రీనివాసరావుతోటలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అభివృద్ధికై కేంద్రప్రభుత్వం పదిహేను వేల కోట్లు కేటాయించడం ఎంతో ముదావహం అన్నారు. రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం నిర్మాణానికి సైతం పూర్తిస్థాయిలో సహకరిస్తామని ప్రకటించటం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. పోలవరం పూర్తి అయితే దక్షిణ భారతదేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణమ్మగా రాష్ట్రం వినూతికెక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితో పాటూ వెనుకబడిన జిల్లాల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామని అలాగే మౌలిక సదుపాయాల కల్పనకై మూలధన వ్యయం కోసం ప్రత్యేక ఆర్థిక సాయం అందిస్తామని నిర్మలా సీతారామన్ ప్రకటించటంపై ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా కేసులు, జైళ్లు బెయిలు గురించే చర్చించే వాడని విమర్శించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రతీక్షణం తపించే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పూర్వ వైభవాన్ని సంతరించుకుం టుందన్నారు. బీజేపీ మహిళా నాయకురాలు శ్రావణ కుమారి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నేతలు జూపూడి భవాని, పద్మ, సయ్యద్ షర్ఫుద్దీన్, గద్దం రోశయ్య , సయ్యద్ చాంద్, కరీం, పూసల శ్రీను, కోలా మల్లి, ఫణి , ఇల్లా చిరంజీవి, బాలకృష్ణ, మాదాసు శేఖర్, కుమారస్వామి, రామకృష్ణ, కోటి, గురు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యత



**బాపట్ల జులై 23 (ఆంధ్రపత్రిక) :** మహిళలు చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నేరాలను నియంత్రించడానికి జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. మంగళవారం ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని నిర్మానుష్య ప్రదేశాలలో, ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసు సిబ్బంది గస్తీ నిర్వహించి, అనుమానిత ప్రదేశాలలో సోదాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలా పాలను కట్టడి చేయడానికి, గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను, నిల్వలను, వినియోగాన్ని అరికట్టడానికి, ఆకతా యిల ఆగడాలను కట్టడి చెయ్యడానికి జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బ ంది పగటి పూట గస్తీ నిర్వహించడం జరిగిందన్నారు. నిర్మానుష్య ప్రదేశాలలో, ఆకతాయిలు ఎక్కువగా ఉండడానికి, నేరాలు జరగ డానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది విస్తృతంగా గస్తీ నిర్వహించారని తెలిపారు. ప్రధాన కూడళ్ళలో, పాఠశాలలు, కళాశాల వద్ద, ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా మహిళల పట్ల, చిన్నారుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరంగా తీవ్రమైన కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తు పదా ర్థాలను రవాణా చేసిన, కలిగి ఉన్న విక్రయించిన అట్టి వారిపై కఠిన మైన చర్యలు ఉంటాయన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన వారు వాటి బారి నుండి బయట పడాలనే ఉద్దేశం ఉంటే పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు. అటువంటి వారికి రీహాబిలిటేషన్ సెంటర్ లకు పంపి కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సాధించాలి: ఎంపీడీఓ



**వేటపాలెం, జూలై 23 (ఆంధ్రపత్రిక):** పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సాధించాలని ఎంపీడీవో ఎం. వి. ఎస్ శర్మ వివిధ పంచాయతీల కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. మంగళవారం మండల కాంప్లెక్స్ లోని ఎంపీడీవో కార్యాల యంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుత ం వర్షాలు పడుతున్నందున శానిటేషన్ పై ప్రత్యేకంగా దృష్టి సారిం చాలన్నారు. మంచినీరు కలుషితం కాకుండా తగుచర్యలు తీసుకో వాలని, రోడ్లపై మురుగునీరు ఆగకుండా చర్యలు తీసుకోవాలని, చెత్త సేకరణ, డ్రైనేజీ వ్యవస్థ పై దృష్టి సారించారని ఆదేశించారు. తాను విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తానని, లోపాలు కనిపిస్తే తగిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ంలోని వివిధ పంచాయతీల సెక్రటరీలు పాల్గొన్నారు.

# 24న అయ్యంకి, డాక్టర్ వెలగా గ్రంథాలయ సేవా పురస్కార సభ, డాక్టర్ కౌలా ఎండోమెంట్ ఉపన్యాసం

## శ్రీ అన్నమయ్య సేవా సమితి అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య, ప్రోగ్రాం కన్వీనర్ పావులూరి శ్రీనివాసరావు



**గుంటూరు , జులై 23( ఆంధ్రపత్రిక ):** ఈనెల 24వ తేదీ బుధవారం సాయంత్రం ఆరున్నర గంటల కు గ్రంథాలయ పితామ హ అయ్యంకి, గ్రంథాలయ గాంధీ డాక్టర్ వెలగా, గ్రంథాలయ సేవా పురస్కార సభ, డాక్టర్ కౌలా ఎండోమెంట్ ఉపన్యాసం స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అన్న మయ్య కళావేదికపై జరుగుతుందని శ్రీ అన్నమయ్య సేవాసమితి అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, విశిష్ట అతిథిగా ధర్మజ్యోతి శ్రీలంకా సూర్యనారాయణ, పురస్కార ప్రదాతలు పూర్వ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కేజీ శంకర్, డాక్టర్ ఆరేటి కృష్ణకుమారి ఆత్మీయ అతిథులుగా ఆచార్య అయంకి మురళీకృష్ణ డాక్టర్ వెలగా నాగార్జున లు పాల్గొంటారన్నారు. 2024 సంవత్సరానికి పురస్కార గ్రహీతలుగా ఆచార్య వెలుఓలు నాగ రాజ్యలక్ష్మి, విజ్ఞాన్ విశ్వవి ద్యాలయం గ్రంథాలయ అధికారి ఆచంట రజనీ కుమారిలను ఎంపిక చేసినట్లు చెప్పారు. ప్రొఫెసర్ కౌలా ఎండోమెంట్ ఉపన్యాసం నేటి తరుణంలో పుస్తక భవితవ్యం అంశంపై ఆచంట రజని కుమారి చేస్తారని గ్రంథాలయ అభిమానులు సాహితీవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా దేవస్థానం అధ్యక్షులు మస్తానయ్య, ప్రోగ్రాం కన్వీనర్ పావులూరి శ్రీనివాసరావు లు తెలియజేశారు.

# జాతీయ విద్యా విధానం 4వ వార్షికోత్సవం



**అద్దంకి జూలై 23 (ఆంధ్రపత్రిక):** జాతీయ విద్యా విధానం 2020 ప్రవేశపెట్టి 4వ వార్షి కోత్సవం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తిమ్మాయపాలెం (ఏఏ) నందు రెండవరోజు పునాది అభ్యసన మరియు సంఖ్యాశాస్త్రం నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా అమలు చేయ డానికి ప్రజలను భాగస్వాములు చేసి అవగా హన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమ ంలో యం. ఈ.ఓ. బి సుధాకరరావు పాల్గొని ప్రతిరోజు ఉపాధ్యాయులు పునాది అభ్యసన మరియు సంఖ్యాశాస్త్రం నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడానికి ప్రజలను భాగస్వాములకు చేయాలని అన్నారు.

ఈనెల 29వ తేదీ వరకు వారం రోజుల పాటు మండలంలోని అన్ని పాఠశాలల్లో పకడ్బందీగా "శిక్షా సప్తాహ్" కార్యక్రమాన్ని నిర్వహించాలని అద్దంకి మండలవిద్యాశాఖాధికారి బి.సుధాకరరావు తెలియజేసారు. ఈకార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ చైర్మన్ గంగాధరరావు ,ప్రధానోపాధ్యాయులు ఎం. సర్వేశ్వరరావు, ఉపాధ్యాయులు యం.రమేష్ పాల్గొన్నారు.

# కౌలు రైతులకు భూమి యజమానులు సహకరించాలి



**కొరిశపాడు/ముండ్లమూరు జూలై 23 (ఆంధ్రపత్రిక):** కౌలు రైతులకు భూ యజమానులు సహకరించాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డిబిఆర్ సి ప్రకాశం జిల్లా జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరావు తెలిపారు. పలు గ్రామాల్లో పర్యటన సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కౌలు రైతులు గ్రామస్థాయిలో భూ యజమానుల వద్ద నుండి సాగు చేస్తున్న కౌలు భూముల సాగుపై మాత్రమే కౌలు రైతుకు హక్కు ఉంటుంది, భూమిపై కాదని ఈ విషయాన్ని భూ యజమానులు గుర్తెరిగి కౌలు రైతులకు సహకరించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం భూ యజమానులు నష్టపోకుండా పంట సాగుదారుల చట్టం -2019 చట్టం ద్వారా వారికి ఎలాంటి నష్టం జరగకుండా చట్టంలో సవరణ చేసినందున భూ యజమానులు కౌలు రైతులకు పంట సాగు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు సహకరించాలని . దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పంట సాగు సాగుదారుల ధ్రువీకరణ చట్టం ప్రచార ఉద్యమం వాహనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడినారు. తదుపరి మండలం లోనీ పెద్ద ఉల్లగల్లు, సింగన్నపాలెం, నాయుడుపాలెం, ముండ్లమూరు, నూజిళ్ళపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏరియా కోఆర్డినేటర్ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నగదు, పంటల బీమా, ఇన్ పుట్ సబ్సిడీ, బ్యాంకు రుణాలు పొందటానికి కౌలు రైతులకు ఎక్కువ అవకాశం ఉన్నందున,ప్రతి కౌలు రైతు పంట సాగు ధృవీకరణ పత్రాలు పొందాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బి. రమణ, వ్యవసాయ సహాయకులు ఆంజనేయులు, ఎస్సీ, ఎస్టీ రైతులు పాల్గొన్నారు.

## బాలకోటయ్యకు కర్ణాటక తెలుగు
# ప్రజా సమితి

**అభినవ జాషువా అవార్డు బహూకరణ**





**అమరావతి, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్యను కర్ణాటక తెలుగు ప్రజా సమితి అభినవ జాషువా అవార్డుతో సత్కరించింది. బెంగుళూరులో 'నిజం గెలిచింది, అమరావతి నిలిచింది' అన్న పేరిట సమితి అధ్యక్షులు బొందు రామస్వామి అధ్యక్షతన జరిగిన విజయోత్సవ సభ లో అమరావతి ఉద్యమంలో బాలకోటయ్య అలుపెరుగని పోరాటానికి గుర్తింపుగా జాషువా అవార్డు ఇచ్చినట్లు సమితి ప్రధాన కార్యదర్శి బాబూ రాజేంద్ర చెప్పారు. కార్యక్రమంలో కర్ణాటక రవాణా శాఖ మంత్రి రామలింగా రెడ్డి, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కమిటీ అధ్యక్షులు చలసాని శ్రీనివాస్, వెంకట నారాయణ, బెంగుళూరుకు చెందిన పలువురు సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూజివీడు ట్రిబుల్ ఐటీలో రెండవ రోజు జనరల్ కౌన్సిలింగ్,
## అధికారుల ప్రత్యేక ఏర్పాట్లు..



**నూజివీడు, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** ఆర్జీయూకేటీ నూజివీడు,2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండవ రోజు జనరల్ కౌన్సిలింగ్ మంగళవారం నాడు జరిగింది.. మొత్తం 535 మందిని పిలువగా 446 మంది ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్ కు ప్రవేశాలు పొందారు.1050 సీట్లకుగాను 882 (బాలికలు 577 ,బాలురు 305) మంది ప్రవేశం పొందగా 168 మంది గైర్హాజరయ్యారు. జనరల్ కౌన్సిలింగ్ కు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ట్రిబుల్ ఐటీ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.. ఇక ఈ రెండు రోజుల కౌన్సెలింగ్ పూర్తయిన నేపథ్యంలో మిగిలిన సీట్లకు త్వరలో రెండవ దశ కౌన్సిలింగ్ ప్రారంభిస్తామని అడ్మిషన్స్ కన్వీనర్ ఆచార్య అమరేంద్ర కుమార్ తెలియజేశారు.



## రెండు వేరు వేరు ప్రమాదాలలో మృతిచెందిన
### నూజివీడు జన సైనికులకు 5 లక్షల చెక్కులు అందజేసిన కొణిదెల నాగబాబు

**నూజివీడు, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** జనసేన పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ దురదృష్టవశాత్తు రెండు వేరువేరు ప్రమాదాలలో మృతి చెందిన నూజివీడు నియోజకవర్గంలోని నూజివీడు పట్టణంలోని జన సైనికుడు నాయుడు సాయి కుటుంబానికి, నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన అంకెం రాజేష్ కుటుంబానికి చెరో 5లక్షల ప్రమాద బీమా చెక్కును జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు చేతుల మీదుగా వారి కుటుంబాలకు అందజేసినట్లు నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు తెలిపారు..

ఈ సందర్భంగా బర్మా ఫణి బాబు మాట్లాడుతూ జనసేన పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న జన సైనికులకు వారి కుటుంబాలకు ఎప్పుడు జనసేన పార్టీ అండగా ఉంటుందని ప్రమాదంలో జనసైనికులను తాము కోల్పోయామని తమ నాయకుడు ప్రవేశపెట్టిన క్రియాశీలక సభ్యత్వంతో పాటు బీమా సదుపాయం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టడం ద్వారా వారి జన సైనికులకు వారి కుటుంబాలకు ఇప్పుడు అండగా నిలుస్తున్నామని బర్మా ఫణి బాబు అన్నారు.. ఈ సందర్భంగా 5 లక్షలు చెక్కులు తమ జనసైనికుల కుటుంబాలకు అందజేసిన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబుకు, జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ కు బర్మా ఫణి బాబు కృతజ్ఞతలు తెలిపారు..

## 2024-25 ఆర్థిక సంవత్సర కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు ఊరట కలిగించినందుకు
## కేంద్ర ప్రభుత్వానికి
# ధన్యవాదాలు

**విజయవాడ, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్లు రూపాయలు కేటాయించడంతో పాటు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, అనేక రంగాలు అభివృద్ధికి సహకారం అందిస్తూ బడ్జెట్ కేటాయింపుతో నూతన విశ్వాసం, నూతన ఉత్సాహం కల్పించింది.బడ్జెట్ కేటాయింపుల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యతను ఇచ్చినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల ఇన్కమ్ టాక్స్ సంబంధించి క్రొత్త పన్ను విధానంలో కొత్తగా స్లాబుల పెంపుదల మరియు స్టాన్డర్డ్ డిడక్షన్ పెంచడంతో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రధానంగా 10లక్షల లోపు ఆదాయం పొందే ఉద్యోగులకు బాగా ఊరట కలిగించినందుకు సంతోషంగా ఉందని, అలాగే 15 లక్షల లోపు ఆదాయం పొందే ఉద్యోగులకు కూడా ఊరట లభించినందుకు ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్రకమిటి పక్షాన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అలాగే, ఆంధ్రప్రదేశ్ అవసరాలను గుర్తించి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం , పారిశ్రామిక రంగాల అభివృద్ధి, వెనుకబడిన జిల్లాల అభివృద్ధిపై దృష్టి సారిస్తూ... ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక ఆర్థిక సాయం అందించడం ఆంధ్రప్రదేశ్ పౌరులుగా బాగా సంతోషాన్ని కలిగించే విషయమని వారు తెలిపారు. కనీసం ఇప్పటి వరకూ రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కు రాజధాని “అమరావతి నిర్మాణానికి” 15 వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయం తో పాటుగా, రైస్ బౌల్ ఆఫ్ ఇండియా గా పేరు గాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి చొరవ తీసుకోవడం ఆనందదాయకం అని వారు తెలిపారు.రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ క్రింద నిధులు మంజూరు చేస్తాము అని చెప్పడం, విభజన చట్టం అనుసరించి పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యం కల్పించడం, విద్యుత్, రోడ్లు, జాతీయ రహదారులు అభివృద్ధికి నిధులు కేటాయించడంతో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షల మేరకు నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేస్తున్న యన్.డి.ఏ భాగస్వామ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు బడ్జెట్ కేటాయింపులో విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంబంధిత శాఖల మంత్రివర్యులుకు ఏపీ జేఏసీ అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు,స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావుతో పాటు రాష్ట్రకమిటి తరుపున ప్రత్యేకమైన కృతగ్జతలు, ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.

## చంద్రబాబుకు జగన్‌కు తేడాను చాటి చెప్పిన
# కేంద్ర బడ్జెట్

**ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**

**ఊసరవెల్లులు సైతం సిగ్గుపడేలా జగన్ రెడ్డి వ్యవహార శైలి**

**కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యంపై ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హర్షం**



**వినుకొండ, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి మధ్య తేడా ఏంటో కేంద్ర బడ్జెట్ కేటాయింపులు స్పష్టంగా చాటి చెప్పాయన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. సమర్థుడి చేతుల్లో రాష్ట్రం ఉంటే ఎలా ఉంటుంది? జగన్ లాంటి అసమర్థుల వల్ల ఎంత నష్టం, కష్టమో కూడా బడ్జెట్ చెప్పిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరడంపై అవాకులు, చవాకులు పేలిన వారికి ఈ కేటాయింపులు చెంపపెట్టులాంటి సమాధానం కూడా ఇచ్చాయన్నారు జీవీ ఆంజనేయులు. కేంద్రబడ్జెట్‌లో రాష్ట్ర రాజధాని అమరావతికి రూ. 15వేల కోట్ల ఆర్థికసాయం ప్రకటన, భవిష్యత్‌లోనూ అవసరం మేర అదనపు నిధులు ఇస్తామన్న హామీపై మంగళవారం విడుదల చేసిన పత్రికాప్రకటనలో కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు జీవీ. మోదీ ప్రభుత్వం 3.0 ప్రవేశ పెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌లోనే ఏపీని ప్రత్యేక చూడడం కేంద్రంలో రాష్ట్రానికి పెరిగిన ప్రాధాన్యం, చంద్రబాబు నాయత్వానికి తార్కాణంగా పేర్కొన్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి అన్నివిధాల సహకరిస్తామనడం ఎంతో విశ్వాసం ఇచ్చిందని, తిరిగి రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయన్న నమ్మకం కలుగుతోందన్నా రు జీవీ ఆంజనేయులు. కేంద్ర బడ్జెట్‌కు ముందు రెండుసార్లు దిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలు చేయడం, తెలుగుదేశం పార్టీ ఎంపీలకు శాఖల వారీగా దిల్లీలో పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించ డం కూడా కలిసి వచ్చిందన్నారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ కింద నిధులు కేటాయించడం, ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కేంద్రాలకు ఆర్థికసాయం ఎంతో ఉపయోగడనున్నాయని తెలిపారు. అయిదేళ్ల అధికారంలో వెలగబెట్టిన వైకాపా హయాంలో ఇందుకు పూర్తి విరుద్ధమైన పరిస్థితులు చూశామని, మనకు న్యాయంగా రావాల్సిన వాటిని కూడా సాధించుకోలేని అసమర్థ ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోయారని ఎద్దేవా చేశారు. 20సార్లకు పైగా దిల్లీకి వెళ్లి కేసుల గురించి వాళ్ల కాళు ,, వీళ్ల కాళ్లు పట్టుకోవడం తప్పితే ఏనాడు రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించని జగన్‌కు, అతడి పార్టీకి ప్రస్తుతం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం సాధిస్తున్న ప్రయోజనాల గురించి అర్థమయ్యే అవకాశం కూడా లేదని చురకలు వేశారు జీవీ ఆంజనేయులు. ఊసరవెల్లులు సైతం సిగ్గుపడే స్థాయిలో రోజుకో రంగు మార్చుతూ, పూటకోవేషం వేస్తోన్న జగన్ రెడ్డి నిజస్వరూపాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని జీవీ ఆంజనేయులు తెలిపారు. 2019 ఎన్నికలకు ముందు ఇలానే వీధివీధిలో వీరాంగాలు వేసి, ఆనక దిల్లీలో జగన్ పెట్టిన పొర్లు దండాలను ఇంకా ఎవరు మర్చిపోలేదని ఎద్దేవా చేశారాయన. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన సమయంలో ఏరోజైనా కేసులు, కాంట్రాక్టులు తప్ప రాష్ట్రం, రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించారా అంటూ వైకాపాకు, ఆ పార్టీ అధినేత జగన్ సూటి ప్రశ్నలు సంధించారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందనడానికి జగన్ మాటలు అతికినట్లు సరిపోతాయని జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు.

## తొలి త్రైమాసికంలో ఐడీబీఐ బ్యాంక్‌కు
# రూ.1,719 కోట్ల నికర లాభాలు

**విజయవాడ, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం ఫలితాలను ఐడిబిఐ బ్యాంక్ ప్రకటించింది. ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నికర లాభం రూ.1,719 కోట్లుగా ఉండగా, ఇది ఏడాది నుంచి ఏడాదికి 40% బలమైన వృద్ధిని నమోదు చేసింది. నిర్వహణ లాభం రూ.2,076 కోట్లుగా ఉంది. మొత్తం వడ్డీ రాబడి 4.18 శాతం వద్ద నమోదు కాగా, క్యూ1-2024లో రూ.3,998 కోట్ల నుంచి క్యూ1-2025లో నికర వడ్డీ ఆదాయం రూ.3,233 కోట్లుగా ఉంది. ఏడాది నుంచి ఏడాదికి 209 బీపీఎస్ వృద్ధితో సీఆర్ఏఆర్ 22.42 శాతం వద్ద ఉంది. ఆస్తులపై రాబడి 1.83 శాతం, ఏడాది నుంచి ఏడాదికి వృద్ధి 34 బీపీఎస్, రిటర్న్ ఆన్ ఈక్విటీ 19.87 శాతం కాగా ఏడాది నుంచి ఏడాదికి ఇది 123 బీపీఎస్ వృద్ధి చెందింది. జూన్ 30, 2023 నాటికి 0.44 శాతం నుంచి నికర ఎన్పీఏ 0.23 శాతం, స్థూల ఎన్పీఏ జూన్ 30, 2023 నాటికి 5.05 శాతం నుంచి 3.87 శాతానికి చేరుకుంది.

## 8 రోజుల సెర్చ్ ఆపరేషన్ అనంతరం
# ఎంపీడీవో మృతి చెందినట్లుగా గుర్తింపు

**ఎంపీడీవో మృతదేహాన్ని వెలికితీత**

**ఎంపీడీవో మిస్సింగ్-సెర్చ్ ఆపరేషన్- ఆత్మహత్య ప్రయత్నం**

**ఆత్మహత్యకు దారి తీసిన కారణాలను మీడియా సమావేశంలో వివరించిన కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు**



**మచిలీపట్నం జూలై 23 (ఆంధ్రపత్రిక) :** పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్న మండవ వెంకటరమణ అదృశ్యమైన నేపథ్యంలో ఆయన కోసం కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలను తీవ్రతరం చేశారు. ఎనిమిది రోజుల గాలింపు ప్రయత్నాలు అనంతరం మంగళవారం విజయవాడ మధురానగర్ వద్దగల ఏలూరు కాల్వలో మధురానగర్ రైల్వే బ్రిడ్జికి 300 మీటర్ల దూరంలో ఆయన మృతదేహాన్ని గుర్తించి వెలికి తీశారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవో గారి అదృశ్యం కేసు లో ఆత్మహత్యకు దారి తీసిన కారణాలు, గాలింపు చర్యలు ఏ విధంగా కొనసాగాయి, ఏ ఏ బృందాలు ఏ విధంగా శ్రమించాయి మొదలైన అంశాలను మంగళవారం జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. వెంకటేశ్వరరావు తో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల కాన్ఫరెన్స్ హాల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించి కేసు పూర్వాపరాలను వివరించారు.పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం ఎంపీడీవోగా పనిచేస్తున్న మండవ వెంకటరమణ రావు కృష్ణాజిల్లా కానూరు మండలం మహదేవపురంలో నివాసం ఉంటున్నారు. ఈనెల 15వ తేదీన ఉదయం 11 గంటల ప్రాంతంలో తనకు మచిలీపట్నంలో ఒక ముఖ్యమైన పని ఉందని, తను వచ్చేసరికి కొంత ఆలస్యం కావచ్చని భార్యకు చెప్పి 39 డీకే 2218 నెంబర్ కల స్కూటీ మీద 15వ తారీకు ఉదయం 11 గంటల సమయంలో ఇంటి నుంచి బయలుదేరి వెళ్లారు. మచిలీపట్నం రైల్వే స్టేషన్ నుండి కొండవీడు ఎక్స్ ప్రెస్ విజయవాడకు టికెట్ కొని ఎక్కారు. మధురానగర్ వద్ద రైలు ఆగగా అక్కడ దిగడం జరిగింది. 15వ తేదీ అర్ధరాత్రి సమయంలో తన చిన్న కుమారుడు మహీధర్ కు వాట్సాప్ ద్వారా లెటర్ రాసిపెట్టి తనకు ఉద్యోగపరమైన ఇబ్బందులు ఉన్నాయని, అలాగే ఇతర సమస్యలు ఉన్నాయని తెలియజేస్తూ, తన కుమారుడితో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి రాసిన లెటర్ ను వాట్సప్ ద్వారా షేర్ చేశారన్నారు. ఆ సమాచారం చూసిన వెంటనే చిన్న కుమారుడు తెల్లవారుజాము 3 గంటల సమయంలో పెనమలూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు . పిర్యాదు స్వీకరించిన వెంటనే పెనమలూరు పోలీస్ వారు స్పందించి ఆ తెల్లవారుజామునే తన కుమారుడు చెప్పిన సమాచారం ఆధారంగా ఒక బృందాన్ని మచిలీపట్నం రైల్వే స్టేషన్ కి పంపించడం జరిగింది. రైల్వే స్టేషన్ కి వెళ్లిన బృందానికి అక్కడ 15వ తారీకు మధ్యాహ్నం 03:50 నిమిషాల సమయంలో విజయవాడ వెళ్లడానికి టికెట్ తీసుకున్న రమణ రావు గారిని సీసీ కెమెరా ద్వారా గుర్తించడం జరిగింది. ఆ



తదుపరి సీసీ కెమెరాలు ఆధారం చేసుకుని ప్రతి రైల్వే స్టేషన్ నందు క్షుణ్ణంగా తనిఖీ చేసుకుంటూ సెర్చ్ ఆపరేషన్ కొనసాగించారు. ఒకవైపు సీసీ కెమెరాలను ఒక బృందం పరిశీలిస్తూ ఉండగా, మరొక బృందం ఆయన యొక్క కాల్ డీటెయిల్స్ ను, గూగుల్ మ్యాపింగ్ ను అనుసరించి మధురానగర్ వద్ద దిగడాన్ని, ఆ ప్రదేశంలో సంచరించినట్లు గుర్తించారన్నారు. తదుపరి అతని యొక్క రెండవ ఫోన్ ఈనెల 15-16 వ తేదీ మధ్య రాత్రిలో చివరి ఆక్టివిటీ ఏలూరు కాలువ దగ్గర గుర్తించడంతో ఆయనకున్న వ్యక్తిగత కారణాలు దృష్ట్యా ఆత్మహత్య చేసుకోవచ్చేమో అనే అనుమానంతో ఏలూరు కాలువ చుట్టుపక్కల ప్రాంతాలను ఎన్డిఆర్ఎఫ్ బృందాల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.వెంటనే ఏలూరు కాల్వ వద్దకు పెనమలూరు సిఐ ఆధ్వర్యంలో ఒక బృందం, హనుమాన్ జంక్షన్ సిఐ ఆధ్వర్యంలో మరొక బృందం ఆ సమయం నుండి ఏలూరు కాల్వ ప్రవాహం వైపు డీఎస్పీ గారి ఆధ్వర్యంలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలతో కలిసి వెతుకులాట తీవ్రతరం చేయడం జరిగిందన్నారు.ప్రాథమిక దర్యాప్తు ప్రకారము ఎంపీడీవో మాధవాయిపాలేం ఫెర్రీ విషయంలో 55 లక్షల రూపాయల బకాయల విషయంలో తీవ్ర ఒత్తిడికి గురి అవుతునట్లు తెలిసింది. మరియు ఆయనకు కొన్ని మొబైల్ నెంబర్స్ నుండి కాల్స్ వొచ్చినట్లు, అ కాల్స్ విషయంలో కూడా తీవ్ర ఒత్తిడికి గురై కొంత డబ్బును కూడా ఆ కాల్లర్స్ కి ఇచ్చి బ్యాంక్ అకౌంట్ల లో జమ చేసినట్లు తెలిసినది. వీటన్నీటిమీద పూర్తి స్తాయి దర్యాప్తు జరుగుతునట్లు ఎస్పి తెలియజేశారు.ఈ కేసు దర్యాప్తు,గాలింపు చర్యలు కృష్ణాజిల్లా ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణలో 4 డిఎస్పీలు, 4 సీఐలు 15 మంది ఎస్సైలు, 150 మంది సిబ్బంది పాల్గొన్నారు.సిసిఎస్ డిఎస్పి ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్, గన్నవరం, పెనమలూరు సిఐ గారి తో కలిపి వారి వారి బృందాలతో మరియు డీఎస్పీ గారి ఆధ్వర్యంలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి ఏలూరు కాలువ చుట్టుపక్కల ప్రవాహ పరిసర ప్రాంతాలు జల్లెడ పట్టారు. ఒక ఇన్స్పెక్టర్,ఇద్దరు ఎస్ఐ ల ఆధ్వర్యంలో టెక్నికల్ అనాలసిస్ కోసం ఒక బృందం, సిసి ఫుటేజెస్ పరిశీలించడం కోసం కంకిపాడు సిఐ, గుణదల సీఐ గారి ఆధ్వర్యంలో ఒక బృందం, ఆయన యొక్క బ్యాంకు ఖాతా లావాదేవీలు పరిశీలించడానికి ఇద్దరు ఎస్సైలతో కలిపి ఒక బృందం, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నందు ఆయన పనిచేసిన ప్రదేశం, ఆయన నివసిస్తున్న ప్రదేశాలలో డీఎస్పీ గారి ఆధ్వర్యంలో రెండు బృందాలు గాలింపు చర్యలు తీవ్రతరం చేశారన్నారు.అదే సందర్భంలో ఇతర కారణాలను దృష్టిలో ఉంచుకొని దర్యాప్తు, గాలింపు కొనసాగించడం జరిగిందన్నారు. అందులో భాగంగా 2 ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు, 3 ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు కలిపి మొత్తం 50 మంది సిబ్బందితో 5 బొట్ల సహాయంతో, మరియు కేసరపల్లి నుండి హనుమాన్ జంక్షన్ పెరికీడు వంతెన వరకు గన్నవరం కేసరపల్లి వరకు ప్రవహించే నది ప్రవాహం వరకు, దానితోపాటు బుడమేరు వాగు పరిధి కలిపి గాలింపు చేపట్టారు. నదిలో పలుచోట్ల గుర్రపుడెక్క అధికంగా ఉండడంతో, గాలింపు చర్యలు ఆలస్యం కాకుండా ఉండటానికి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ యొక్క సహకారం తో గుర్రపు డెక్క ను తొలగించి వెతుకులాట ప్రారంభించారు. వీటితోపాటు ఆక్టోపస్ నుంచి 2, పశ్చిమగోదావరి జిల్లా నుండి మూడు డ్రోన్ కెమెరాలు, కృష్ణాజిల్లా నుండి మూడు డ్రోన్ కెమెరాలు మొత్తం 8 డ్రోన్ కెమెరాలతో ఏలూరు కాలువ పరిసర ప్రాంతాలన్నీటిని గాలించడం జరిగిందన్నారు.దీనితోపాటు ఎంపీడీవో ఫోన్ యొక్క జిపిఆర్ఎస్ , ఐపిడిఆర్ (ఇంటర్నెట్ ప్రోటోకాల్ డీటెయిల్ రికార్డ్) సమాచారాన్ని క్షణక్షణం సేకరిస్తూ తాను మాట్లాడిన ఫోన్ కాల్ సమాచారాన్ని పరిశీలిస్తున్నారన్నారు. అంతేకాక ఇంకా వేరే ప్రదేశాల్లో ఎక్కడైనా సంచరించి ఉంటాడేమో అనే కోణంలో కూడా విచారణను ముమ్మరం చేశారన్నారు. ఆయన యొక్క ఫోన్ సిగ్నల్ లాస్ట్ అడ్రస్ ఎక్కడైతే ముగిసిందో అనగా ఏలూరు కెనాల్ కు అనుసంధానం కలిగిన అన్ని, వాగులు, అప్రోచ్ రోడ్స్ లో గల సీసీ కెమెరాలను వెరిఫై చేసి, విజయవాడ సిటీ లో గల సీసీ కెమెరాలు అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, సిసి కెమెరాలు లేని ప్రాంతంలో స్థానికంగా ఉన్న ప్రజల వద్ద నుండి సమాచారం సేకరించారన్నారు.ఇవే కాకుండా మధురానగర్ నుండి తదుపరి ఉన్న బస్టాండ్, రైల్వే స్టేషన్స్ అన్నిచోట్ల గాలిస్తూ అన్ని రూట్లలో ఉన్న అనుసంధాన సీసీ కెమెరాలు నిశితంగా పరిశీలించి ఏ చిన్న ఆధారాన్ని సైతం వదలకుండా విచారణ చేపట్టడం జరిగిందన్నారు.ఇన్ని ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కలిసి చేపట్టడం జరిగిందన్నారు. బెదిరింపుల ప్రభావం కారణంగా ఏదైనా దూరంగా వెళ్లి ఉంటారేమో అనే కోణంలో ఒకవైపు, తన భయం కారణంగా ఆత్మహత్య చేసుకోవచ్చేమో అనే కోణంలో ఒకవైపు పూర్తిస్థాయి విచారణ కొనసాగిందన్నారు. అందులో భాగంగా మంగళవారం ఏలూరు కెనాల్ లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ స్పెషల్ పార్టీ బృందాలు వెతుకులాట ప్రారంభించే క్రమంలో ఏలూరు కాలువలో నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో గాలింపు ఆలస్యం అవుతుందనే ఆలోచనతో నీటి ప్రవాహాన్ని కట్టడి చేసి గాలింపు ప్రారంభించగా మధురానగర్ వద్ద గల ఏలూరు కాలువలో 300 మీటర్ల దూరంలో ఆయన మృతదేహం చెట్టు కొమ్మకు చిక్కుకొని పోవడాన్ని గుర్తించి వెలికి తీయడం జరిగింది. ఆయన వంటిపై ఉన్న దుస్తులు ఫోను, వాలెట్ ,వాటి ఆధారంగా ఆ మృతదేహం ఎంపీడీవో దిగా గుర్తించడం జరిగిందన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం జరిపించి కుటుంబ సభ్యులకు అందజేయడం అయినదన్నారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నదన్నారు.

# వికసిత్ భారత్ వైపు అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. ఎన్నికల ఫలితాలు ప్రజా చైతన్యానికి నిదర్శనమన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి 57 శాతం ఓట్లు పడ్డాయని తెలిపారు. తన రాజకీయ జీవితంలో ఇలాంటి ఫలితం ఎప్పుడూ చూడలేదని చెప్పారు. ఏపీ అసెంబ్లీలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి చంద్రబాబు ధన్యవాద తీర్మానం చేశారు. పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతోనే ఏపీ ఏర్పాటు చేశారని అన్నారు. ఐదేళ్లు మూడు రాజధానుల పేరుతో వైసీపీ నెట్టుకొచ్చిందని విమర్శించారు. మాజీ సీఎం జగన్ రాజధాని లేకుండా చేశారని మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లయినా రాజధాని లేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు జాతి అంటే గతంలో మద్రాస్ అనేవారని, తెలుగు జాతి గౌరవాన్ని దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పెంచారని కొనియాడారు. తెలుగు వారంటే ఆంధ్రప్రదేశ్ అనేలా ఎన్టీఆర్ చేశారని గుర్తుచేశారు. నాడు ఐటీకి ఎంతో ప్రాధాన్యత ఇచ్చామని వివరించారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహరావు ఆర్థిక సవరణలతో దేశంలో పెనుమార్పులు వచ్చాయని కొనియాడారు. భాగస్వామ్యంతో దేశంలో బ్రహ్మాండమైన అభివృద్ధి పనులు చేశారన్నారు. కూటమి విజయం వెనుక అందరి కృషి ఉంది. గత ఐదేళ్లు చాలా ఇబ్బందులు పడ్డాం. జైలుకు వచ్చి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నన్ను పరామర్శించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పవన్ ముందుకొచ్చారు. ఇద్దరం కలిసిన తర్వాత బీజేపీ మాతో చేతులు కలిపింది. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉమ్మడిగా పోటీచేశాం. మళ్లీ మంచిరోజులు ప్రారంభ మయ్యాయని ప్రజలు భావించారు. మూడు పార్టీలు కలిశాక ఎవరూ ఊహించని ఫలితాలు వచ్చాయి. ఏపీని మళ్లీ అభివృద్ధి చేసేవరకు కలిసిపనిచేస్తాం. రాష్ట్ర చరిత్రలో గత ఐదేళ్లు చీకటి రోజులు. ఎక్కడా భూములు, ఆస్తులను వదల్లేదు. మెడపై కత్తిపెట్టి తమ పేరుపై భూములు రాయించుకున్నారు. దౌర్జన్యాలు, విధ్వంసాలు, కబ్జాలు, దాడులు, కేసులు ఎన్నో చూశాం. జగన్ పాలనలో వ్యవస్థలన్నీ విధ్వంసం. అహంకారంతో జగన్ విర్రవీగారు. అసమర్థతతో వ్యవస్థలను జగన్ నాశనం చేశారు. మంచి రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# బడ్జెట్‌లో ఎపికి వరాల జల్లు

(మొదటిపేజీ తరువాయి)

వేల కోట్లు కేటా యించినట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు ఇస్తామని స్పష్టం చేశారు. అలాగే, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి పూర్తిగా సాయం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, రైతులకు పోలవరం జీవనాడి అని.. భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైనదని చెప్పారు. అలాగే, హైదరాబాద్ – బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కూడా ప్రత్యేక నిధులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రా మిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఏపీ విభజన చట్టానికి కట్టుబడి ఉన్నాం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సాయం చేస్తాం. విభజన చట్టంలో పొందుపరిచినట్లుగా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సాయం అందించడం సహా రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం.' అని మంత్రి పేర్కొన్నారు.కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపీ ప్రజల తరఫున సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలను గుర్తించి రాజధాని, పోలవరం, పారిశ్రామిక రంగాలపై దృష్టి సారించినందుకు కృతజ్ఞతలు తెలు పుతూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# నీట్ పరీక్ష పేపర్ లీక్ నిజమే..!

(మొదటిపేజీ తరువాయి)

సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఝార్ఖండ్‌లోని హజారీబాగ్, బిహార్‌లోని పట్నాలోని కేంద్రాల్లో నీట్–యూజీ ప్రశ్న పత్రం లీకైందన్న మాట వాస్తవం. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం దాదాపు 155 మంది విద్యార్థులు లీక్ వల్ల లబ్ధిపొందినట్లు తెలుస్తోంది. ఈ విద్యార్థులపై చర్యలు తీసుకోవాలి. పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని చెప్పేందుకు సరైన ఆధారాలు లేవు. వ్యవస్థ మొత్తం నిర్వీర్యమైందని నిర్ధారణకు రావడం ప్రస్తుత దశలో కష్టం. మళ్లీ పరీక్ష పెడితే 24 లక్షల మంది ఇబ్బంది పడతారు. వారిలో అనేకమంది వందల కి.మీల దూరం ప్రయాణం చేసి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు అని భారత ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే 'ఫిజిక్స్ వాలా' విద్యాసంస్థ వ్యవస్థాపకుడు అలఖ్ పాండేతో పాటు మరి కొందరు దీనిపై సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఇవాళ తీర్పు వెలువరించింది.

# భవిష్యత్తులో కూడా అమరావతినే రాజధాని

(మొదటిపేజీ తరువాయి)

ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం శాసనసభలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తనకు ప్రత్యర్థి అయినప్పటికీ వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన మంచి పనులను పొగిడారని, అదీ చంద్రబాబు వ్యక్తిత్వమని కొనియాడారు. రాజకీయాల్లో ఆయనకు ఉన్న సుదీర్ఘ అనుభవంతో.. మాబోటి వాళ్ళు కూడా నేర్చుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. ఆయన పాలన ఈ రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఇదే సమయంలో.. ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధి కోసం రూ.15 వేల కోట్లు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు.. కూటమి పక్ష నేతలు, కార్యకర్తలు ఓ హెచ్చరిక జారీ చేశారు. ఎవరైనా తప్పులు చేస్తే.. అది కూటమి ప్రభుత్వానికి ఇబ్బంది అవుతుందని అన్నారు. చివరికి జనసేన పార్టీకి చెందిన కార్యకర్తలైనా సరే.. తప్పు చేస్తే వారిని వదులుకోవడానికి కూడా తాను వెనుకాడనని తెగేసి చెప్పారు. ఎవరు తప్పు చేసినా తాము శిక్ష వేస్తామనే సంకేతం ప్రజలకు వెళ్లాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. చంద్రబాబు అనుభవం ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి ఉపయోగపడుతుందని.. అందుకు తాము తప్పనిసరిగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అటు.. గత వైసీపీ పాలనపై కూడా నిప్పులు చెరిగారు. పంచాయితీలకు కేంద్రం సకాలంలో నిధులిచ్చినా.. గత ప్రభుత్వం వాటిని బదలాయించలేదని ఆరోపించారు. నిధుల బదలాయింపులో జరిగిన అవకతవకలపై కమిషన్ వేస్తామని అన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు

(మొదటిపేజీ తరువాయి)

యాజమాన్య హక్కు చట్టాన్ని (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్–2022) రద్దు, ఆరోగ్య వర్సిటీ పేరు మార్పు బిల్లులకు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. విజయవాడలోని ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించారు. ఈ మేరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభలో ప్రక టన చేశారు. తెలుగులోనే ఆయన ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఒక్క ఆంగ్ల పదం కూడా వాడకుండా బిల్లులు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించడాన్ని సభ్యులు అభినందించారు.

# నాడు- నేడు పనులపై సమగ్ర విచారణ

(మొదటిపేజీ తరువాయి)

కల్పించింది. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దింది. ఇంగ్లీష్‌లో విద్యా బోధనకూ శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో తెలుగు దేశం– జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నాడు–నేడు పథకంపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తం అ య్యాయి. చంద్రబాబు సర్కార్ దీన్ని కొనసాగిస్తుందా? లేదా? అనే చర్చ మొదలైంది. జగన్ గురించి తప్పుగా మాట్లాడా.. రఘురామ కృష్ణంరాజు షాకింగ్ వీడియో రిలీజ్ దీనిపై అసెంబ్లీలో సమాధానం ఇచ్చారు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్. నాడు– నేడు పథకంపై ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన లిఖితపూరకంగా సమాధానం ఇచ్చారు. తన సమాధానాన్ని ఆయన చదివి వినిపించారు. నాడు– నేడు కింద తొలిదశలో 15,713 పాఠశాలలను గత ప్రభుత్వం అభివృద్ధి చేసిందని వివరించారు. రెండో విడత కింద 22,311 పాఠశాలల్లో పనులు చేపట్టిందని అన్నారు. ఇది పూర్తి కావడానికి 3,907.75 కోట్ల రూపాయలు అవసరమౌతాయని నారా లోకేష్ లెక్కగట్టారు. మూడో విడత కింద 14, 845 పాఠశాలల్లో ఎలాంటి పనులు ప్రారంభించలేదని నారా లోకేష్ చెప్పారు. వీటిని పూర్తి చేయడానికి మరో 3,008 కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉంటుందని చెప్పారు. గత ప్రభుత్వం 900 కోట్ల రూపాయల మేర బిల్లులను పెండింగ్‌లో ఉంచిందని నారా లోకేష్ సభ దృష్టికి తీసుకొచ్చారు.

# మదనపల్లె ఘటన..

(మొదటిపేజీ తరువాయి)

మేరకు ఘటనపై విచారణ కోసం రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా, మరికొందరు ఉన్నతస్థాయి అధికారులు మదనపల్లె బయలు దేరారు. ఘటనపై విచారించేందుకు రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియాను అక్కడికి వెళ్లాలని ఆదేశాలు జారీ అయ్యింది. మరోవైపు ఫైర్ సేఫ్టీ డైరెక్టర్, ఏపీజెన్‌కో సీఎండీలను కూడా ఘటనా స్థలానికి వెళ్లి తమ శాఖలకు సంబంధించిన అంశాలపై విచారణ జరప నున్నారు. నాగపూర్‌కు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైర్ సేఫ్టీ ఇంజరింగ్ సంస్థ నుంచి నిపుణులను ప్రభుత్వం పిలిపించనుంది. ఫైళ్ల దగ్ధంలో కుట్రను తేల్చేందుకు అన్ని మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. చిన్న ఆధారం దొరికినా వదలకుండా ఘటనకు పాల్పడిన వారిని పట్టుకోవాలనే ప్రయత్నాలు కొనసాగు తున్నాయి. ఇప్పటికే అమరావతి నుండి బయలు దేరిన సిసోడియా సాయంత్రం 4 గంటలకు మదనపల్లె చేరుకుంటారు.

# అన్నివర్గాల 'బడ్జెట్'

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతూ.. ఈ అంశాలను ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన, ఆవిష్కరణలు, తయారీ, సేవలు, తర్వాతతరం సంస్కరణలు.. ఈ తొమ్మిది సూత్రాల ప్రాధాన్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించినట్లు తన ప్రసంగంలో విత్త మంత్రి ప్రకటించారు. ఇక ఈ బడ్జెట్ మొత్తంలో వివిధ రంగాలన్నింటికి కలిపి రూ.48.21 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. అంటే స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు. ఇందులో మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లుగా, దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లుగా చూపించారు. ఈ ఏడాది ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా వేశారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా కట్టారు. అదేవిధంగా నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. బడ్జెట్‌లో రైతులు, యువతపై ఎక్కువ దృష్టి పెట్టారు. యూత్‌కు 2 లక్షల కోట్లు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. మొబైల్స్, బంగారంపై కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. ఆదాయపు పన్ను శ్లాబులను సవరించారు. అయితే ఉద్యోగస్థులకు పెద్దగా ఉరట కల్పించలేక పోయారు. టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు 12 నెలల ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించేనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్న్ షిప్ భత్యంగా నెలకు రూ.5000, వన్ టైమ్ అసిస్టెన్స్ కింద రూ.6000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక కంపెనీలు ఇంటర్న్ షిప్ వ్యయంలో 12 శాతం భరించాల్సి ఉంటుంది. బీహార్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తామని నిర్మలా సీతారామన్ అన్నారు. బీహార్ లో విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలు, క్రీడల మౌలిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆందప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి పరుస్తామన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15000 కోట్లను కేటాయించారు. మొబైల్ ఫోన్లపై, యాక్ససెరీలపై, ఛార్జర్స్‌పై 15 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఉన్నత విద్య, దేశీయ సంస్థలకు రూ. 10 లక్ష ల కోట్లు కేటాయించారు. ఇకపోతే స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) లోటు 4.9 శాతం ఉండగలదన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.5 శాతం ఆర్థిక లోటుకే చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. వచ్చే రెండేళ్లలో కోటిమంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కూరగాయల ఉత్పత్తి పెద్దఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు భారీగా కేటాయింపులు చేశారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు



కేటాయించినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులు సేంద్రీయ వ్యవసాయంలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో స్థిరమైన పద్ధతులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి పెంపుదలపై దృష్టి సారించామని.. ఆ దిశగా కార్యక్రమాలు చేపడతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా తెలిపారు.అంతేకాదు.. వాతావరణ పరిస్థితులను తట్టుకునే, అధిక దిగుబడినిచ్చే ఉద్యానవన పంటలకు సంబంధించి 109 కొత్త వంగడాలను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యసాయ రంగానికి కేటాయించిన రూ. రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రభుత్వం వ్యవసాయానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రోత్సహిస్తుందని ప్రకటించారు. ఇక గ్రామీణాభివృద్ధి కోసం రూ. 2.66 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వ్యవసాయ ఉత్పాదతకు పెంపొందించడానికి, వాతావరణాన్ని తట్టుకోగల రకాలను అభివృద్ధి చేయడానికి వ్యవసాయ పరిశోధన శాలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేస్తుందన్నారు. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. నూనెగింజల ఉత్పత్తి కోసం ఒక వ్యూహాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ విలువను పెంచడం దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మద్దతుతో పంట అనంతర కార్యకలాపాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం, పాడి రైతులకు సాధికారత, నానో–డిఎపిని అన్ని వ్యవసాయ-వాతావరణ మండలాలకు విస్తరించడం, 5 ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కుల ఏర్పాటు, ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించడానికి బ్లూ ఎకానమీ 2.0 ప్రారంభం, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన అమలును వేగవంతం చేయడం, 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి. చిన్న రైతును దృష్టిలో ఉంచుకుని ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టారు. చిరు ధాన్యాలను పండించడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడంపైనా ఫోకస్ పెట్టింది.భారతదేశ వ్యవసాయ రంగం వారసత్వ సమస్యలలో కొట్టుమిట్టాడు తూనే ఉంది. ఇప్పటికీ దేశ జనాభాలో అధిక శాతం మంది ప్రజలు దీని పైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయినప్పటికీ, వ్యవసాయం సమర్థత లోపించి తక్కువ ఆదాయ వృత్తిగా మిగిలిపోయింది. వ్యవసాయ ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు వాణిజ్యీకరణ, వైవిధ్యీ కరణ దిశగా పయనించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబు తున్నారు. మధ్యతరగతి ప్రజలుపై ప్రధానంగా ఫోకస్ చేయడం జరిగిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశ వ్యాప్తంగా 4.1 కోట్ల మంది యువతీ, యువకులకు లబ్ది చేకూర్చేం దుకు ప్రభుత్వం ఈ రంగాలపై దృష్టి సారిస్తుందని సీతారామన్ చెప్పారు. ఈ రంగాలలో పథకాలు, చర్యలు – ప్రస్తుతం ఉన్నవి, ప్రకటించబోయేవి అన్నింటికి కలిపి ఐదు సంవత్సరాల వ్యవధిలో రూ. 2 లక్షల కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మం త్రి ప్రకటించారు. ఊనున్న ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ కల్పిస్తామన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంచుతున్నట్లు ప్రకటించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఎంఎస్‌ఎంఈ క్లస్టర్లు నూతన సిడ్‌బీ బ్యాంకు బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎగుమతులు, ఎగుమతుల సేవలకు ప్రత్యేక ప్లాట్‌ఫాం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాల కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో బీహార్, ఆంధ్రప్రదేశ్‌లకు ఈ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించారు. ఈ నేపథ్యంలో బుద్ధగయ, రాజ్‌గిర్, వైశాలి, దర్భంగాలలో రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. బీహార్‌లో వివిధ రహదారుల ప్రాజెక్టుల కోసం రూ.26,000 కోట్లను బడ్జెట్ ప్రతిపాదించింది. బీహార్‌కు బహుపాక్షిక అభివృద్ధి సంస్థల సహాయంతో ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పారు. బీహార్‌లో విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. బీహార్‌లోని పీర్‌పైంటిలో 2400 మెగావాట్ల కొత్త పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ ప్రాజెక్టులను రూ.21,400 కోట్లతో చేపట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. రాష్ట్ర రాజధాని అవశ్యకతను గుర్తించి, బహుపాక్షిక ఏజెన్సీల ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.15,000 కోట్లు కేటాయించబడతాయన్నారు. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఈ క్రమంలో బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ల సర్వతోముఖాభివృద్ధికి కేంద్రం 'పూర్వోదయ' పథకాన్ని కూడా తీసుకురానుంది. తూర్పు ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని సీతారామన్ చెప్పారు.

# బడ్జెట్‌పై కాంగ్రెస్ పెదవి విరుపు

(మొదటిపేజీ తరువాయి)

కాపాడుకునే బడ్జెట్ అని దుయ్యబట్టారు. ఈబడ్జెట్ తన మిత్రపక్షాలను సంతోషపెట్టేలా ఉందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలను పణంగా పెట్టి.. బడ్జెట్‌లో తమ మిత్రపక్షాలకు బూటకపు వాగ్దానాలు చేశారని మండిపడ్డారు. తన స్నేహితులను సంతోషపెట్టడం కోసమే ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారని.. దీని నుంచి అదానీ, అంబానీ ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. ఎప్పట్లాగే ఈసారి కూడా సామాన్య భారతీయుడికి ఎలాంటి ఉపశమనం లభించలేదని చెప్పారు. ఇదొక కాపీ పేస్ట్ బడ్జెట్ అని.. కాంగ్రెస్ మేనిఫెస్టో, గత బడ్జెట్‌లను కాపీ కొట్టారని ఎక్స్ వేదికగా ఆయన విమర్శించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ తరహాలోనే.. దీనిని ఓ కాపీ పేస్ట్ బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మోదీ ప్రభుత్వ కాపీక్యాట్ బడ్జెట్.. కాంగ్రెస్ న్యాయ అజెండాను కూడా సరిగ్గా కాపీ చేయలేకపోయిందని ఖర్గే వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కూటమి భాగస్వాములను మోసం చేసేందుకు, ఎన్డీఏ మనుగడ సాగించేందుకు మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో అరకొర డబ్బులు పంచుతోందని ఆరోపించింది. ఇది దేశ ప్రగతికి ఉద్దేశించిన బడ్జెట్ కాదని.. మోదీ ప్రభుత్వాన్ని కాపాడే బడ్జెట్ అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మరో కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం కూడా ఇదొక కాపీక్యాట్ బ్జడెట్ అని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా కాంగ్రెస్ మేనిఫెస్టోని చదివినందుకు నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలను సెటైరికల్ కామెంట్ చేశారు. అప్రెంటిస్‌షిప్ పథకాన్ని కూడా కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 11వ పేజీ నుంచి తీసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలని బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కాపీ కొట్టిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ సీనియర్ నేతలు శశిథరూర్, పి.చిదంబరం అన్నారు. తమ మేనిఫెస్టో నుంచి నిర్మలా సీతారామన్ 'అప్రంటీస్ స్కీమ్'ను కాపీ కొట్టారని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. నిర్మలా సీతారామన్ 'ఇంటెర్న్‌షిప్ స్కీమ్'ను ప్రకటించారు. ఈ స్కీమ్ కింద ఫార్మల్ సెక్టార్‌లో ఫస్ట్‌టైమ్ ఉద్యోగులకు ఒక నెల వేతనం లభిస్తుంది. ఉద్యోగాన్వేషణలో ఉన్న వారు 500 టాప్–కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేయవచ్చు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టే–2024ను ఆర్థిక మంత్రి చదివారని, అందుకు ఆమెను అభినందిస్తున్నానని పి.చిదంబరం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# గృహ నిర్మాణాలకు ప్రోత్సాహం

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన–అర్బన్ 2.0' పథకం కింద ఏకంగా కోటి మందికి గృహ రుణాలు ఇవ్వనున్నట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. మొత్తం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడితో 1 కోటి పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ ప్రయోజనాన్ని అందించనున్నట్టు వివరించారు. పట్టణ ప్రజల గృహ అవసరాలను గుర్తించామని, ఈ మేరకు అర్బన్ హౌసింగ్ ద్వారా సమస్యను పరిష్కరించ నున్నట్టు వివరించారు. ఈ పథకం కింద రానున్న ఐదు సంవత్సరాల్లో మరో రూ. 2.2 లక్షల కోట్లు కేంద్ర సాయం అందుతుందని ఆమె చెప్పారు.మరోవైపు ముద్ర పథకం కింద రుణ పరిమితిని కూడా పెంచుతున్నట్టు సీతా రామన్ ప్రకటించారు.

# బడ్జెట్ కాదది..మ్యానిఫెస్టో

(మొదటిపేజీ తరువాయి)

విమర్శలు గుప్పించారు. కేంద్ర బడ్జెట్ ఎన్నికల మేనిఫెస్టో అనడం కరెక్ట్ అని విమర్శించారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా బడ్జెట్ ను కూడా ఇష్టం వచ్చినట్లుగా ప్రకటించారని మండిపడ్డారు. ఇది బడ్జెట్ నా.. లేదా ఎన్నికల హామీలా అనేది బీజేపీ పెద్దలు చెప్పాలని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రవేశపెట్టక ముందు సీఎం చంద్రబాబు లక్ష కోట్ల రూపాయలు అవసరమని చెప్పారని.. అసలు ఆ లక్ష కోట్లు అనే లెక్కలు ఎలా వేశారో తమకు అర్థం కాలేదని నిలదీశారు. విభజన చట్టంలోని అంశాలు అమలుకు రూ.12 నుంచి 15లక్షల కోట్లు అవసరమని తెలిపారు. చంద్రబాబు ఇవేమీ పట్టించుకోకుండా ఏడాదికి లక్ష కోట్లు చొప్పున ఐదేళ్లకు రూ. 5ఐదు లక్షల కోట్లు చాలని చెప్పారని అన్నారు. అమరావతి రాజధానికి కేవలం రూ.15వేల కోట్లు ఇస్తున్నట్లు ఎలా చెప్పారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును కేంద్రం పూర్తి చేసే బాధ్యత తీసుకుంటుందన్నారు. పదేళ్లుగా ఏమీ చేయకపోయినప్పటికీ.. ఇప్పుడు అయినా పూర్తి చేస్తామని ముందుకు వచ్చార్ననారు. పోలవరం పునరావాస బాధితులకు ఎంత మేర నష్టపరిహారం ఇస్తున్నారని ప్రశ్నించారు. లైఫ్ లైన్ ప్రాజెక్టు పోలవరం విషయంలో పూర్తి గణాంకాలు ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు. ఇండస్ట్రీయల్ హబ్ నిర్మాణానికి సహకారం అంది స్తామని చెప్పినా.. డబ్బులు ఎంత ఇస్తారో కేంద్రం చెప్పలేదని అన్నారు. వెనుకబడ్డ ప్రాంతాలకు నిధులు అన్న వారు.. ఎప్పుడెప్పుడు ఎంత ఇస్తారో చెప్పలేదు. దీనిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు అయినా సమాచారం ఉందా..? అసలు మానేసి కొసరు ఇచ్చినట్లుగా ఈ బడ్జెట్ గణాంకాలు ఉన్నాయి. ప్రత్యేక హోదా గురించి ఇప్పుడు కూడా ఎందుకు మాట్లాడం లేదు. తిరుపతిలో సభ పెట్టి పదేళ్లు హోదా అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ ఇచ్చింది నిజం కాదా..? ఆ మాటను నిలబెట్టుకోవడం లేదని మీరే చెబుతున్నారా..? కనీస ప్రస్తావన కూడా బడ్జెట్‌లో లేదంటే మీరు మో సం చేసినట్లు కాదా..? ప్రత్యేక హోదా ఊపిరి లాంటింది.. ప్రజల హక్కు. పార్లమెంట్లో యాక్టు అయినప్పుడు అమలు చేయాల్సిన బాధ్యత బీజేపీపై లేదా..హోదా లేకుంటే.. పరిశ్రమలు రాష్ట్రానికి ఎందుకు వస్తాయి. ఈ పదేళ్లల్లో కొత్తగా పది పరిశ్రమలు కూడా రాలేదు. హోదా లేకుండా ముష్టి పడేస్తామంటే మేము పండుగ చేసుకోవాలి' అని షర్మిల మండిపడ్డారు.

# బంగారం స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట

(మొదటిపేజీ తరువాయి)

కొనుగోలు చేసిన మదుపరుల్లో కలవరం రేపింది. కానీ, ప్రభుత్వం మాత్రం అక్రమార్కులకు అడ్డుకట్ట వేసేందుకే పుత్తడిపై పట్టు సడలించినట్లు చెబుతోంది. ఈ అంశంపై కేంద్ర వాణిజ్య శాఖా మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ స్మగ్లింగ్‌ను అడ్డుకొనేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. అంతేకాదు.. నగల ఎగుమతిదారుల వ్యాపారాలను ఇది పెంచుతుందన్నారు. ఆయన ఆంగ్ల వార్తా సంస్థ పీటీఐతో మాట్లాడుతూ 'బంగారంపై దిగుమతి సుంకం 6శాతానికి తగ్గించడం.. నగల ఎగుమతి వ్యాపారులకు కలిసొచ్చే అంశం. దీంతోపాటు అక్రమ రవాణకు కూడా అడ్డుకట్ట వేస్తుంది. అంతేకాదు.. పుత్తడి ధర ప్రస్తుతం అత్యధికంగా ఉంది.. పెళ్లిళ్ల సీజన్ వస్తోంది. దీంతో ప్రజలకు ఈ నిర్ణయం మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఏంజెల్ ట్యాక్స్ రద్దుతో స్టార్టప్‌లకు మరింత ప్రోత్సాహకాలు లభించినట్లైందని అభిప్రాయపడ్డారు. మూలధన వ్యయాలు పెరిగితే ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందన్నారు. అది లాజిస్టిక్స్ వ్యయాలను తగ్గించడంతో పాటు తయారీ, ఎగుమతుల పెంపునకు ఉపయోగ పడుతుందన్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులపై తమ శాఖ నుంచి చాలా సలహాలు కార్యదర్శుల కమిటీ ఎదుట ఉంచామని గోయల్ వెల్లడించారు. ఎఫ్‌డీఐలకు అవసరమైన అనుమతులు వేగంగా ఇచ్చేలా సరళీకరించాలన్నదే తమ ఉద్దేశమన్నారు. కొన్ని రంగాల్లో ఆటోమేటిక్ మార్గంలో ఎఫ్‌డీఐలకు అనుమతులు ఇచ్చే అంశాన్ని తమ శాఖ పరిశీలిస్తోందన్నారు. ఇది చాలా అంశాలు కలగలిసిన విషయం.. మేం ఆర్థిక శాఖకు పంపుతాము. ఆ తర్వాత మంత్రిమండలి ముందుకు తీసుకొస్తాం అని గోయల్ పేర్కొన్నారు.

# హైకోర్టులో జగన్ పిటిషన్

(మొదటిపేజీ తరువాయి)

వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ రాష్ట్ర అసెంబ్లీలో ప్రధాన విపక్షంగా గుర్తింపు కోసం పోరాటం చేస్తోంది. అయితే ప్రభుత్వం మాత్రం నిబంధనల ప్రకారం శాసనసభలో 10 శాతం సీట్లు సాధిస్తేనే ప్రధాన విపక్ష హోదా ఇస్తామంటోంది. దీనిపై ఇప్పటికే వైసీపీ అధి నేత వైఎస్ జగన్ స్పీకర్‌కు లేఖ రాసినా స్పందన లేకపోవడంతో ఇవాళ హైకోర్టును ఆశ్రయించారు. తాజా ఎన్నికల ఫలితాల తర్వాత కూటమికి అసెంబ్లీలో 164 సీట్లు, వైసీపీకి 11 సీట్లు వచ్చాయి. అయినా తనకు ప్రతిపక్షంలో మరో పార్టీ లేకపోవడంతో తనను విపక్ష నేతగా గుర్తించాలంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి గతంలో జగన్ లేఖ రాశారు. అయితే ప్రభుత్వం మాత్రం ప్రధాన విపక్ష నేత హోదా కావాలంటే 10 శాతం సీట్లు ఉండాలంటోంది. కానీ వైసీపీ మాత్రం రాజ్యాంగంలో అలాంటి నిబంధన లేదని వాదిస్తోంది. ఈ నేపథ్యంలో హైకోర్టులో జగన్ దాఖలు చేసిన పిటిషన్ ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు జగన్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో తనకు విపక్ష నేతగా గుర్తించేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు తాను స్పీకర్ కు లేఖ రాసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. కాబట్టి తన పిటిషన్‌పై విచారణ జరిపిన విపక్ష నేత హోదా ఇప్పించాలని జగన్ తన పిటిషన్‌లో కోరారు. దీనిపై హైకోర్టు త్వరలో విచారణ చేపట్టబోతోంది. గతంలో ఇలా 10 శాతం సభ్యుల బలం లేకపోయినా చట్టసభల్లో విపక్ష నేత హోదా కల్పించిన ఉదాహరణల్ని జగన్ తన పిటిషన్‌లో ప్రస్తావించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఎన్నికల ఫలితాల తర్వాత జగన్ ఓడిపో యాడు, చచ్చిపోలేదంటూ తనను చంపేయాలనే ఉద్దేశంతో వ్యాఖ్యలు చేశారని జగన్ తన పిటిషన్‌లో ఆరోపించారు. అలాంటి దురుద్దేశాలు ఉన్న వ్యక్తి స్పీకర్ కావడం, తనకు విపక్ష నేత హోదా నిరాకరించడాన్ని హైకోర్టు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తనకు విపక్ష నేత హోదా కోరుతూ లేఖ రాసిన తర్వాత మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యల్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని జగన్ హైకోర్టును కోరారు. అనర్హతల తొలగింపు చట్టం ప్రకారం 10 శాతం సభ్యులుంటేనే విపక్ష నేత హోదా ఇవ్వాలని ఎక్కడా లేదన్నారు. 1996లో కాంగ్రెస్ పార్టీకి 26 సీట్లు వచ్చినా అసెంబ్లీలో పీజేఆర్‌కు విపక్ష నేత హోదా ఇచ్చిన విషయం గుర్తుచేశారు. 2015లో ఢిల్లీ అసెంబ్లీ లోనూ బీజేపీకి కేవలం 3 సీట్లే వచ్చినా విపక్ష నేత హోదా ఇచ్చారన్నారు.

# బంటుమిల్లి, చినపాండ్రాక, పి హెచ్ సి లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి





**బంటుమిల్లి ,జూలై 23 (ఆంధ్రపత్రిక):** మంగళవారం నాడు జిల్లా వైద్యాధికారి గీతాబాయి కృత్తివెన్ను మండలం చినపాండ్రాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోనూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్ గురించి అలాగే డెంగు నివారణ మాసోత్సవం మరియు ఎల్సీడీసీ ప్రోగ్రాం లను వెరిఫై చేశారు. ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ ఇమ్యునైజేషన్ కార్యక్రమాల అమలు గురించి మరియు రికార్డులను చూసి విలువైన సూచనలు చేశారు. సిబ్బంది మరింత అంకిత భావంతో చురుకుగా ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. ఈ సమయంలో స్థానిక వైద్యాధికారైన డాక్టర్ వి .కె పవన్ కుమార్ మరియు పిహెచ్సి సిబ్బంది అన్ని వివరాలు ఆమెకు తెలిపారు. జ్వరాలు రాకుండా పెరగకుండా దోమలను నివారించవలెనని ప్రతిమచ్చును వెరిఫై చేసి నిర్ధారించు కోవాలని సీజనల్ వ్యాధులైన డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆవిడ తెలియజేశారు.

# మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేట మత్స్యకార కార్మికులు నిరసన




**మొగల్తూరు జూలై 23 (ఆంధ్రపత్రిక):**మొగల్తూరు మండలంలోని దిప్పలపల్లవ పాలం గ్రామంలో మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే నెలలో ఇవ్వలసిన చేపల మేత నిషేధ భృతి ఇవ్వాలని ఆ గ్రామస్తులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షులు వొడుగు శ్రీను,ఆ సంఘ జిల్లా కార్యదర్శి జల్లిరామ్మోహన్రావు మాట్లాడుతూ మాట్లాడుతూ వేట నిషేధ బృతి ఈ సంవత్సరం అనగా ఎలక్షన్ కారణంగా నిలిచిపోయిన చేపల వేట నిషేధ మృతి ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు నెలకు పదివేలు చొప్పున రెండు నెలలకు 20,000 ఇవ్వాలని నిత్యవసర సరుకులు మత్స్యకారుల కుటుంబాలకు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తీర ప్రాంతమైన నరసాపురం మండలంలో మత్స్య సంపదపై ఆధారపడే వేలాది మత్స్యకార కుటుంబాలు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నాయి.. వీరిలో కొన్ని కుటుంబాలవారు సహజసిద్ధమైన గుంటలూ, కాల్వలు, గోదావరినదిపై ఆధారపడి వాటిలోని చేపలను వేటాడుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు . మరికొంతమంది సముద్రంలో చేపలవేటపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా మొగల్తూరు మండలంలోని మొల్లపర్ర, దిబ్బలపల్లవ పాలెం,ఏటిమొన్డి ,లైనంపల్లవ పాలెం,దిండ్ల పల్లవపాలెం,బొడ్డువారి మెరక,రాజు గారివోడు, మెట్రేవు, నెలిపల్లవపాలెం,మోకవారిపాలెం,తదితర గ్రామాలలోని మత్స్యకారులు ప్రతిరోజూ సముద్రంపై వేటకు వెళ్తూవుంటారు. సముద్రంలో అయిళ్ళు వేయడం ద్వారా, పడవల ద్వారా వేటకు వెళ్ళి లభించిన ఆదాయంతోనే ఏడాది పొడవునా జీవితాలను గడుపుతున్నారు. చిరకాలంగా చేపలవేటనే నమ్ముకుని బ్రతుకుతున్న మత్స్యకారులను ప్రభుత్వాలు ఎప్పుడూ చిన్నచూపు చూస్తూనే ఉన్నాయని వారు వాపోయారు. మత్స్యకారుల జీవనోపాధిని పెంచడానికి ఏవిధమైన చర్యలూ తీసుకోవడం లేదని వారు విమర్శించారు. అయితే ప్రభుత్వం ప్రతిఏటా ఏప్రిల్ 15వ తేదీనుండి జూన్ 15వ తేదీవరకు రెండు నెలలపాటు సముద్రంపై వేటను నిషేధిస్తున్నది. ఈ రెండునెలల సమయంలో చేపలూ, రొయ్యలు గుడ్లు పెట్టే సమయమని అందువల్ల ఈ సీజన్లో వేటను నిషేధిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. అయితే దీనివల్ల సముద్రంపై చేపల వేటపైనే ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులు తమ ఉపాధిని కోల్పోతున్నారునీ ఈ రెండు నెలలపాటు మత్స్యకారులను ఆదుకో వలసిన ప్రభుత్వం రకరకాల సాకులు చెబుతూ వారికి తగిన ఆర్థికసహాయ సహకారాలు అందించడం లేదని. వేలాదిమంది ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తుంటే, నష్టపరిహారం మాత్రం కేవలం "678" కుటుంబాలకు మాత్రమే అందుతుంది. ఇది చాలా అన్యా యం. అందువల్ల చేపలవేట నిషేధ సమయంలో మత్స్యకారులు పస్తులతో గడపవలసిన దుర్భరస్థితిని ఎదుర్కొంటున్నారునీ పేర్కొన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వల్ల అనే గ్రామాల్లో బ్రతుకుతెరువు కోసం ఇతర గ్రామాలకు వలసలు పోతున్నారు. కావున ఈ చేపలవేట నిషేధ సమయంలో ఈ క్రింది డిమాండ్లను అమలుచేసి మత్స్యకారులనుఆదుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.చేపల వేట నిషేధభృతిచేపల వేట నిషేధభృతిని సాంప్రదాయం మత్స్యకారులకు ప్యాకింగ్ చేసే వాళ్ళకి, డ్రెస్సింగ్ చేసే వాళ్ళకి, మార్కెటింగ్ సేల్స్ చేసే వాళ్ళకి అమలు చేయాలి. తక్షణమే ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. చేపల వేట నిషేధకాలంలో రూ.20,000/- నగదు, రెండు నెలలకు సరిపడగా నిత్యావసర వస్తువులు చౌక దుకాణం ద్వారా అందించాలి.పెన్షన్ తీసుకున్న మత్స్యకారుడు వేటకు వెళితే ఆ వేటగాడికి వేట నిషేధ భృతి నగదు ఇవ్వాలి.కొత్తగా మోటర్ ఏజ్డ్ బోట్లు కొనుక్కున్న వారికి లైసెన్సులను ఆన్లైన్ తక్షణమే చేయాలి.ఆయిల్ సబ్సిడీని రూ.20/-లు పెంచాలి. బోటు యజమాని ఖాతాలో నేరుగా జమచేయాలినీ వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వొడుగు శ్రీను,తిరుమాని ముకుంద రావు, కొల్లటిబేబీవెంకటలక్ష్మి,కొల్లటిమావుళ్ళమ్మ,బర్రె గంట్లమ్మ, కొల్లటి రామసీత,కొల్లటి సావిత్రి,కొల్లటి వీరలక్ష్మి,కొల్లటి రామకృష్ణ,బర్రె అర్జునరావు,తిరుమాని దుర్గాప్రసాద్,కొల్లటి శ్రీను, తిరుమాని నారాయణ రాజు,నాగిడి రాధాకృష్ణ, తిరుమని వెకటేశ్వరులు, అంద్రాజు ఏడుకొండలు, తిరుమని ఆంజనేయులు, కొల్లటి భీమరాజు, మొదలగు వారు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన నాయకులు




**గోకవరం, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామ ంలో ఉపాధి హామీ పథకంలో మంగళ వారం గ్రామ నాయకులు మొక్క లు నాటారు. ఎంపీపి స్కూల్ వద్ద ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయి సహాయకుడు కొత్తపల్లి విజయ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.
ఈకార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి ప్రణవ్, మాజీ సర్పంచ్ కోలా మల్లికార్జునరావు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కోలా వెంకటేశ్వరరావు (ఏసు బాబు), మండల తెలుగు యువత అధ్యక్షులు పిట్ట అరుణ్, కొత్తపల్లి సత్యనారాయణ, నల్లల నాగేశ్వర రావు, లంక పెద్ద వెంకన్న, పెనుముచ్చ అచ్చయ్య, యవ్వాకుల సత్యనారాయణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జనరంజకంగా కేంద్ర బడ్జెట్

## మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు హర్షం



**మైలవరం, జూలై 23: (ఆంధ్రపత్రిక):** కేంద్ర ప్రభుత్వం మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2024- 2025 వార్షిక బడ్జెట్ జన రంజకంగా ఉందని ఎన్టీఆర్ జిల్లా మైలవరం మాజీ శాసనసభ్యులు జ్యేష్ఠ రమేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి అగ్రపీట వేసి అమరావతి నిర్మాణానికి 15,000 కోట్లు కేటాయించడం పట్ల ఆంధ్ర ప్రజలందరూ హర్ష వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తెలుగు ప్రజల గుండెచప్పుడు, జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు కూడా అవసరమైనన్ని నిధులు మంజూరు చేస్తామని చెప్పటం స్వాగతించదగిన విషయమని రమేష్ బాబు పేర్కొన్నారు. నేటి బడ్జెట్ గత పది సంవత్సరాలలో బడ్జెట్ లలో కంటే భిన్నంగా ఉందని ఆయన అన్నారు. బంగారం, వెండిపై ఆరు శాతం కస్టమ్స్ పన్ను తగ్గించడం మధ్యతరగతి కుటుంబాలకు వూరట అన్నారు. క్యాన్సరు రోగులు ఉపయోగించే మందుల ధరలు తగ్గించటం మంచి నిర్ణయం అన్నారు. విభజన చట్టం ప్రకారం హామీలని నెరవేర్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్లు, అనుబంధ పరికరాలపై శాతం కస్టమ్స్ డ్యూటీ తగ్గిపోవడం వలన పేదవారికి వూరట లభించిందని అన్నారు. చాలా కాలం తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో నిధులు కేటాయించడం, మూడు లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక సహకారం అందించే దిశగా విశాఖ- చెన్నై పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక సాయం, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, కొప్పర్తి- ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళు,, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయించటం హర్షణీయమన్నారు. అదేవిధంగా ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చే విధంగా రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద బడ్జెట్లో నిధులు కేటాయించటం పట్ల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు జ్యేష్ఠ రమేష్ బాబు అభినందనలు తెలియజేశారు. అవసాన దశలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కు ఆక్సిజన్ ను అందించిన మాదిరిగా అవసరమైన నిధులు కేటాయించిన ఆర్థిక మంత్రి నిర్మలమ్మ కేటాయించిన నిధులను సత్వరమే విడుదల చేసి ఆంధ్ర ప్రదేశ్ ను ఆదుకోవాలని జ్యేష్ఠ రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు.

## వర్షాలకు దెబ్బతిన్న పొలాలు పరిశీలించిన అధికారుల బృందం



**చుండూరు జులై 23 (ఆంధ్రపత్రిక) :** ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను జిల్లా అధికారుల బృందం పరిశీ లించింది. మంగళవారం జిల్లా వ్యవ సా య అధికారి రామకృష్ణ సారథ్యంలో మండల పరిధి లోని మోదుకూరు గ్రామంలో పొలాలు సందర్శిం చారు. ఈ సందర్భంగా ఇక్కడ పరిస్థితిపై నివేదిక తయా రు చేసి ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుంద న్నా రు. ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాల య డా ట్ శాస్త్ర వేత్తలు ఉషా,డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్ ఏ డీ ఏ రత్న కు మారి ,మండల వ్యవసాయధికారి బండ్లమూడి . ఆద ం బాబు పరిస్తితి అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, శ్రీనివాస రా వు, మాణిక్య రావు,దేవిలాల్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

## గాంబూసియ చేపల వలన నీటిలో దోమలు అరికట్టవచ్చు



**బాపట్ల ,జులై 23 (ఆంధ్రపత్రిక) :** గాంబూసియ చేప ల వలన నీటిలో దోమలు అరికట్టవచ్చు అని బాపట్ల పట్టణ మలేరియా కార్యాలయ ఆరోగ్య పర్యవేక్షకులు జూ గుంట.రాంబాబు, యూసఫ్ షకీల్ అన్నారు. మం గళవారం బాపట్ల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రైలుపేట ,పరిధి రాజీవ్ గాంధీ కాలనీ, మూడో యానాది కాలనీ చెరువులలో దోమలు పెరుగుదలను అరికట్టుటకు నీటిలో గాంబూసియా చేపలను విడు దల చేశామన్నారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణ ఆరోగ్య పర్యవేక్షకులు జూ గుంట.రాంబాబు మాట్లాడుతూ మాట్లాడుతూ దోమ కాటు వలన వచ్చే వ్యాధు లు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడువాపు, జికా వంటి వ్యాధులు రాకుండా దోమల పెరుగుదలను అరికట్టుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.దీనిలో భాగంగానీటిలో పెరిగే దోమ గుడ్లు లార్వాలు ప్యుపాలు దశలలో ఉన్న దోమ లను చంపుటకు నీటి చెరువుల్లో గాంబూసియా చేపలను విడుదల చేయటం జరిగిందన్నారు. ఈ చేపలు అం గుళం సైజులోనే ఉంటాయి. ఈ చేపలను బాపట్ల జిల్లా అన్ని సబ్ యూనిట్ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, గ్రామాలలో ని మంచి నీటిచెరువులలో విడుదల చేశామన్నారు. జిల్లా మొత్తం మీద 90,000 చాపలను విడుదల చేయటం జరిగినది తెలిపారు. ఈ కార్యక్రమములో వైద్య ఆరోగ్య సిబ్బంది సంబంధిత ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి లంక లితీష్ ఆర్థిక సాయం



**మైలవరం, జూలై 23: (ఆంధ్రపత్రిక):** మైలవరం పట్టణ తెలుగు దేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి ఆ పార్టీ నాయకులు ఆర్థికసాయాన్ని అందించారు. కొట్టడానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బెల్లంకొండ నరసింహారావు ఆకస్మికంగా మృతి చెందారు. శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు నరసింహారావు కుటుంబానికి మైలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ రూ 5000 లు ఆర్థిక సహాయాన్ని పట్టణ నాయకులు తొ కలసి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల రాధాకృష్ణ, వేముల అంకరాజు, దూరు బాలకృష్ణ, బుడిపూడి వెంకటరావు, పరికల సాంబయ్య ,వడ్డెర సంఘం అధ్యక్షుడు గుంజి మహేశ్వరరావు , దస్తు, ఓర్సు గంగరాజు, మల్లెల దుర్గారావు వార్డ్ మెంబర్, బత్తుల కొండలు, షేక్ మమ్ము, అంకరాజు,పోతురాజు శ్రీను, పాకలపాటి వెంకటేశ్వరరావు, శివ, జమలయ్య, మురళి, చల్ల గంగరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్

## ఏపీని నడిపించే సత్తా చంద్రబాబుకే సాధ్యం : ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి



**గుంటూరు , జులై 23( ఆంధ్రపత్రిక ):** ఆంధ్ర ప్రదేశ్ విభజనతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రుడికి 2014లో అండగా నిలబడిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధికి కేరాఫ్ గా మార్చారు అని, దురదృష్టవశాత్తు 2019లో అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ రాష్ట్ర అభివృద్ధికి పాతరవేసిందని, మరలా 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర బడ్జెట్లో ఆంధ్ర ప్రదేశ్ కు వెన్నుదన్నుగా నిలిచే విధముగా అధిక కేటాయింపులు జరిగే విధముగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేసారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి హర్షము వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గళ్ళా మాధవి మాట్లాడుతూ ఏపీ రాజధాని అమరావతికి కేంద్రబడ్జెట్లో రూ. 15 వేలు కోట్లు కేటాయించింది. అలాగే వెనుక బడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తున్నట్లు కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించారు. అంతేకాదు ప్రత్యేక కార్యక్రమాల్లోనూ ఏపీకి ప్రాధా న్యమిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వంపై ఏపీ ప్రజలు పెట్టుకున్న నమ్మకానికి బడ్జెట్లో రూప కల్పన చేశారని, ఐదు కోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్షల కోసం చంద్రబాబు నాయుడు చేసిన కృషి వల్లే ఈ రోజు బడ్జెట్ లో ఏపీకి న్యాయం జరిగిందని,దీనికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు గళ్ళా మాధవి తెలిపారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఏపీ రాష్ట్రం అభి వృద్ధిలో 25 ఏళ్లు వెనక్కి వెళ్లింది. ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. ఏ ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు. ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టి అభివృద్ధి చేయలేదని గళ్ళా మాధవి విమర్శించారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సూచిక ఈ కేంద్ర బడ్జెట్

## తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్



**గుంటూరు ,జులై 23( ఆంధ్రపత్రిక ):** గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వారి కార్యాలయం నందు తూ ర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మొ హమ్మద్ నసీర్ మాట్లాడుతూ ంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి 15వేల కోట్ల రూపాయలు మంజూరు చేయటం హర్షనీయమని, ఐదు కోట్ల ఆంధ్రుల రాజధాని కల నెరవేరబోతుం దని ఇది కూటమి ప్రభుత్వ విజయమని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విజనరీ నాయకుడైన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాజనీతిజ్ఞత మరియు కేంద్రంతో సత్సంబంధాల వలననే సాధ్యమవుతుందని శాసన సభ్యులు నసీర్ అన్నారు. పార్లమెంట్లో లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ అభి వృద్ధికి సూచిక లాంటిదని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. రాయలసీమ,ప్రకాశం, ఉత్తరా ంధ్రలో, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కేంద్ర బడ్జెట్లో కేటాయించడం, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తయ్యేలా హామీ ఇవ్వడం, విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్ నోడ్ లకు ప్రత్యేక సహాయం, తూర్పు రాష్ట్రమైన ఏపీ కి పూర్వోదయ పథకం కేంద్రం ప్రత్యేక ప్రాజెక్టు అందించడంకేంద్రానికి ఆంధ్ర ప్రదేశ్ పై ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. వెనక బడి ఉన్న ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యమని ఇందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**అద్దంకి,జులై 23( ఆంధ్రపత్రిక ):** రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో కొల్లిపర నాగయ్య, మరియు మలాది శ్రీనివాసరావు గార్ల సౌజన్యముతో కాకాని పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏడు వేల రూపాయలు విలువ చేసే నోట్ బుక్స్, పెన్సు, బిస్కెట్స్, డెట్టాల్ హ్యాండ్ వాష్ బాటిల్స్ పంపిణీ చేయడమైనది.ఈ సందర్భంగా అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ రోటరీ క్లబ్ స్నేహం, సేవా, సహకారం అనే సూత్రాలతో ప్రపంచ వ్యాప్తంగా 200 దేశాలలో పనిచేస్తున్నదని, మండలంలోని పాఠశాలలకు అవసరమైన కుర్చీలు, బీరువాలు, నోట్ బుక్స్ సమకూర్చడంలో సహకరిస్తుందని పేర్కొన్నారు.ఇంకా వక్తలు మాట్లాడుతూ పిల్లలు బాల్యంనుండి తల్లి తండ్రులను, గురువులను, పెద్దలను గౌరవించాలని, మంచి వారిని స్నేహితులగా చేసుకోవాలని, క్రమశిక్షణతో మెలగాలని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం దాత కొల్లిపర నాగయ్యను రోటరీ వారు, పాఠశాల వారు ఘనంగా సన్మానించారు.తమ స్కూలు పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్ పంపిణీ చేసినందుకు ప్రధానోపాధ్యాయులు రోటరీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,కార్యదర్శి చుండూరి మురళీసుధాకర్ రావు,ట్రెజరర్ మలాది శ్రీనివాస రావు, చిన్ని మురళీకృష్ణ, సందిరెడ్డి శ్రీనివాసరావు, పుట్టంరాజు శ్రీరామ చంద్ర మూర్తి,కొల్లిపర నాగయ్య, తాళ్లూరి బాబురావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్, విద్యా కమిటీ ఛైర్మన్ చందు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మహాకూటమి నాయకుల చిత్ర పటాలను పాలాభిషేకం



**మైలవరం, జూలై 23: (ఆంధ్రపత్రిక):** పార్లమెంట్లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన ఆర్థిక బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్టానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగినది.అందులో పోలవరం ప్రాజెక్టు పూర్తిసాయి ఆర్థిక సహాయం మరియు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి 15వేల కోట్లు కేటా యించడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రాష్టాని కి సెంట్రల్ బడ్జెట్లో అధిక స్థాయిలో నిధులు కేటాయించడానికి పాటుపడ్డ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కి మరియు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి ధన్యవాదములు తెలిపి వారి చిత్ర పటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖతార్ దేశ చిన్నారులు భరతనాట్యం



**ద్వారకాతిరుమల,జూలై 23: (ఆంధ్రపత్రిక):** చిన్న వెంకన్న ఆలయ కళాతోరణం వేదికపై మంగళ వారం ఉదయం ఖతార్ దేశ చిన్నారుల నాట్య నిరాజనం అత్యంత దేదీప్యమానంగా మాస్టర్ వెంకటే శ్వర ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించారు.12 మంది చిన్నారులు,15 మంది పెద్దలు చేసిన ఈ నాట్యాన్ని స్వామివారి సన్నిధికి విచ్చేసిన భక్తులు కనులారా వీక్షించారు.మాస్టర్ ప్రభు మాట్లాడుతూ సౌదీలో జీవనం సాగిస్తున్న భారతీయుల చిన్నారులకు భరతనాట్యాన్ని నేర్పుతూ ప్రతి సంవత్సరము ఒక్కసారి ఒక దేవాలయంలో ఈ చిన్నారులతో భరతనాట్యాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దానిలో భాగంగానే ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వేంద్ర త్రినాధరావు ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.



# శ్రీవారి లడ్డూ ప్రసాదాల రుచి, నాణ్యత పెంపు

- నెయ్యి సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు
- టిటిడి ఇఓ జె. శ్యామలరావు

**తిరుమల, జూలై 23 ఆంధ్రప్రత్రిక :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలు మరింత నాణ్యంగా, రుచికరంగా అందించాలనే లక్ష్యంతో, ఇప్పటికే తీసుకున్న చర్యల వలన లడ్డూ ప్రసాదాల రుచి, నాణ్యత పెరిగిందని టిటిడి ఇఓ జె.శ్యామలరావు చెప్పారు. అదేవిధంగా తక్కువ నాణ్యత గల నెయ్యిని సరఫరా చేస్తున్న సరఫరాదారులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఈవో హెచ్చరించారు. తిరుమల గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, లడ్డూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టామని, నాణ్యమైన నెయ్యి ద్వారా లడ్డూ నాణ్యత పెరుగుతుందని నిపుణులు తెలిపారన్నారు. ప్రస్తుతానికి అడల్ట్రేషన్ టెస్ట్ చేసే పరికరం టీటీడీ వద్ద లేదని, త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముడిసరుకులు, నెయ్యి ప్రొక్యూర్‌మెంట్ సిస్టంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. నాణ్యమైన నెయ్యి కొనుగోలుకు సంబంధించి నలుగురు ప్రముఖ డైరీ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ఎన్ డిఆర్ఏ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ సురేంద్రనాథ్, హైదరాబాద్ కు చెందిన డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, ప్రొ.స్వర్ణ లత, బెంగుళూరుకు చెందిన డాక్టర్ మహదేవన్ ఉన్నారన్నారు. ఈ కమిటీ వారంరోజులలో నివేదిక అందిస్తారని తెలిపారు. క్వాలిటీ నెయ్యి కోసం టెండర్ లో ఎలాంటి అంశాలు చేర్చాలని ఈ కమిటీ దిశ నిర్దేశం చేస్తుందన్నారు. నెయ్యికి సువాసన చాలా అవసరమని, వీటి ద్వారా రేటింగ్ వేయడానికి నివేదిక ఇవ్వాలని కమిటీని కోరినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుత సప్లయర్స్‌ను పిలిచి క్వాలిటీ నెయ్యి సరపరా చేయాలని సూచించాం, కొన్ని సంస్థలు హై క్వాలిటీ నెయ్యి పంపిస్తున్నారు, మరికొన్ని సంస్థలు నాసిరకం నెయ్యి అందిస్తున్నాయి. ఓ సంస్థ అడల్ట్రేట్ నెయ్యి ఇస్తున్నట్లు, వెటిటబుల్ ఫ్యాట్ కలుపుతున్నట్లు ఎన్ఏబిఎల్ టెస్ట్ లో తేలిందన్నారు. టీటీడీకి సరఫరా చేస్తున్న నెయ్యి నమూనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసేందుకు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్‌కు పంపినట్లు తెలిపారు. టీటీడీకి నెయ్యి సరఫరా చేస్తున్న ఐదుగురు సరఫరాదారులలో ఒకరు అందించిన నెయ్యి నాణ్యత ప్రమాణాలు సరిపోలడం లేదని మరియు కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్లు పరీక్షల్లో నిర్ధారణ అయినట్లు చెప్పారు. టెండర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఒక కంపెనీని బ్లాక్ లిస్ట్ లో పెట్టాం, మరో కంపెనీపై చర్యలు తీసుకుంటామన్నారు. రెండు కంపెనీలకు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసినట్లు ఆయన వివరించారు.

# ఏపీకి ఇచ్చేది గ్రాంటా.. అప్పా.. తేల్చండి!

**తిరుపతి ఎంపీ గురుమూర్తి..**



**తిరుపతి, జూలై 23 (ఆంధ్రప్రత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నేటి కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి స్పందించారు. ఏపీ రాజధాని నిర్మాణానికి నేరుగా సాయం అందిస్తామని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పకపోవడం శోచనీయమన్నారు. మల్టీ లేటరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల ద్వారా రూ.15 వేల కోట్ల ఆర్థిక మద్దతు అందిస్తామని కేంద్ర మంత్రి పేర్కొనడం గమనార్హమని అన్నారు. రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు గ్రాంటా? లేక అప్పా? అనేది తేల్చాలని డిమాండ్ చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అప్పు భారాన్ని మోపవద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గ్రాంట్ రూపంలోనే ఇవ్వాలని ఆయన కోరారు. పోలవరాన్ని పూర్తి చేస్తామని పదేళ్లుగా కేంద్రం చెబుతోందని గురుమూర్తి అన్నారు. పోలవరానికి నిధులిస్తున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. పోలవరాన్ని నిర్దేశిత సమయంలోపు పూర్తి చేస్తామని ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం చెప్పలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ విభజన సమస్యల పరిష్కారానికి పదేళ్లుగా పార్లమెంట్ లో వైసీపీ పోరాడుతోందని ఆయన గుర్తు చేశారు. అయినప్పటికీ కేంద్రం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.

పదేళ్లుగా రాష్ట్రానికి ఆర్థికంగా ఫెసిలేట్ ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. అలాగే వెనుకబడిన జిల్లాలకు ఎంత మేరకు సాయం చేస్తారనే విషయమై స్పష్టత లేదన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో పోలవరానికి అవసరమైన నిధులు ఇస్తామన్నారే తప్ప, ఎంత ఇస్తారనే దానిపై కేంద్ర ఆర్థిక మంత్రి క్లారిటీ ఇవ్వలేదన్నారు. ఏపీతో పోలిస్తే బీహార్ రాష్ట్రానికి అత్యధిక ప్రాజెక్టు లు ఇచ్చారన్నారు. ఏపీకి అన్యాయం జరిగిందని తేలితే వైసీపీ సమష్టి పోరాటానికి దిగుతుందని తిరుపతి ఎంపీ హెచ్చరించారు.

# కాలువల్లో వ్యర్థాలను పడవేయరాదు

**మున్సిపల్ కమిషనర్ కృష్ణ**



**బద్వేలు, జూలై 23(ఆంధ్రప్రత్రిక):** మురుగుకాలువల్లో వ్యర్థాలను పడవేసి అపరిశుభ్ర వాతావరనాన్ని కలి పించరాదని మున్సిపల్ కమిషనర్ కృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు సీజనల్ వ్యాధులు డయేరియా, డెంగ్యూ, మలేరియా ప్రభలుతున్న నేపథ్యంలో వాటి నివారణలో భాగంగా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా వుంచు కోవడముతో పాటు, మురుగుకాలువల్లో చెత్త చెదారం వేయరాదన్నారు. తడిచెత్తను చెత్తకుండీలలో వేసి, పొడి చెత్తను పారిశుధ్య వాహనదారులకు అందచేయాలన్నారు. హెూటళ్ళు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నాసిరకం పదార్థాలను అమ్మితే ఉపేక్షించ బోమని,అలాంటి వారిపై జరిమానతోపాటు, కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రస్తుతం బ్రహ్మంసాగర్‌లో తగినంత నీరు లేక పోవడంవలన పట్టణంలో మూడు రోజులకోసారి నీటిని విడుదల చేస్తున్నామని, నీటిని వృధా కాకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. ఆధార్ సరిచేసుకునేందుకు ప్రజల సౌకర్యార్థం మున్సిపాలిటీ పరిధిలోని 5 వార్డు సచివాలయాలలో ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడమైందన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల నివారణకు సహకరించడం తోపాటు,సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.

# ఐఐటీలో ప్రతిభ విద్యార్థులకు ఘన సన్మానం



**గుంతకల్, జూలై 23(ఆంధ్రప్రత్రిక):** పట్టణంలో 29వ వార్డ్ లోని 26వ సచివాలయంలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. అనంతరం అభినందన సభకు గుమ్మనూరు నారాయణ స్వామి ముఖ్య అతిథి గా విచ్చేసి ఐఐటీలో ఎంటెక్ లో 12వ ర్యాంకు సాధించి బాంబే ఐఐటిలో యూనివర్సిటీ సీట్ సాధించిన మద్దినేని లక్ష్మీదీప్ కు, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా 7వ తరగతి నుండి ఇంటర్ వరకు చదివి 1000/971 మార్కులు సాధించిన తరుణ్ కుమార్ కు ఇరువురు విద్యార్థులను నారాయణ స్వామి సత్కరించారు. ఐఐటీ 12వ ర్యాంకు సాధించిన ప్రతిభ కనబరిచిన లాక్ష్మీదీప్ చౌదరికి గుమ్మానూరు నారాయణ స్వామి ప్రోత్సహించి నగదు బహుమతి పదివేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బండారు ఆనంద్, లాయర్ కృష్ణ రెడ్డి,ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, గుజిరి ఖాజా, ఫజులు, హనుమంతు, వలి భాషా, సచివాలయం సిబ్బంది నాయకులు కార్యకర్తలు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను
# కలిసిన జడ్పీ చైర్మన్ వాసు



**వి.కోట, జూలై 23(ఆంధ్రప్రత్రిక):** వి.కోటకు చెందిన ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని ఢిల్లీలో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో చేస్తున్న అరాచకా లకు, రాజకీయ హత్యలకు వ్యతిరేఖంగా దేశ రాజధానిలో జగన్ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి తనవంతు సంఘీభావాన్ని తెలిపారు.

# శ్రామిక్ నగర్‌లో పారిశుద్ధ్యంను మెరుగు పరచండి



**గూడూరు, జూలై 23(ఆంధ్రప్రత్రిక):** గూడూరు పట్టణంలోని జక్క వెంకయ్య శ్రామిక నగర్ నందు పారిశుద్ధ్యన్ని మెరుగు పరచండి అని గూడూరు సి.పి. ఎం నాయకులు గూడూరు పురపాలక కమిష నర్ కీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సి.పి. ఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివ కుమార్ మాట్లాడుతూ జక్కా వెంకయ్య శ్రామిక నగర్ నందు గత 20 సంవత్సరాలు నుండి సుమారు 50 కుటుంబాలు కాపురం చేస్తూ జీవనాధారం నిర్వహిస్తున్నారు. ఇలాంటి తరుణంలో గత కొన్ని రోజుల నుండి డ్రైనేజీ, వ్యర్థ పదార్థాలు మొత్తం ఇంటి లోపలకు వెళ్తున్నాయి వల్ల అనారోగ్య పాలవుతున్నారాన్నరు. వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాసులు, రమణయ్య, ప్రసాద్, కోటి ,తదితరులు పాల్గొన్నారు.

# కరక మందలో వార్షిక బ్రహ్మోత్సవాలు..

**సోమల,జులై 23(ఆంధ్రప్రత్రిక):** సోమల మండలం ఎస్.నదింపల్లి గ్రామ పంచాయతీకి చేరిన కరక మంద గ్రామం లో వెలసిన శ్రీ చెన్న మల్లయ్య తాత వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ,గురువారం అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.24.వతేది బుధవారం సాయంత్రం వేద పండితులు ఆధ్వర్యంలో గణపతి పూజతో ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అలాగే గురువారం ఉదయం చెన్నమల్లయ్య తాత మూల విరాట్ మరియు పరివార దేవతలుకు అభిషేకం,అర్చన,నవగ్రహ ఆరాధన మూల మంత్రం జపాలు,హెూమాలు,మంగళ హారతి భక్తులు కు తీర్థ ప్రసాదాలు వినియోగం నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. ప్రతిష్ట ముగిసిన అనంతరం 27 వ తేదీ శనివారం ,28 వతేది ఆదివారం శ్రీ ఎల్లమ్మ దేవత జాతర (కోలుపు)ను ఘనంగా నిర్వహిస్తారని గ్రామ పెద్దలు ,నిర్వాహకులు తెలియజేసారు.జాతరకు భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి తమ మొక్కులు తీర్చుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

# ఫినాన్సి లిటరసీ క్యాంపుపై అవగాహన!

**సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వినోద్ కుమార్**




**పాలసముద్రం మండలం, జూలై 23(ఆంధ్రప్రత్రిక):** మండలంలో పాలసముద్రం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వినోద్ కుమార్ మంగళవారం నాడు స్థానిక ప్రజలకు ఫినాన్సి లిటరసీ క్యాంపు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకులో మూడు ఇన్సూరెన్స్ పథకాలు ఉన్నాయని మొదటిది ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన పథకం దీనికి అర్హులు 18 నుండి 70 సంవత్సరల వయస్సు ఉన్న ఒంటరి వ్యక్తి అయినా, కుటుంబాన్ని పోషించాల్సిన వ్యక్తి అయినా లేదా కార్పొరేట్ కార్యాలయంలో రోజువారీ వేతనం కోసం పనిచేసేవారైనా లేదా ఉద్యోగి అయినా, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన పథకానికి అర్హులని.రెండోవది ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఏదైనా కారణం వల్ల మరణిస్తే జీవిత బీమా రక్షణను అందించే బీమా పథకం. ఇది ఒక-సంవత్సరం కవర్, ఇది సంవత్సరానికి పునరుద్ధ రించదగినది.ఈ పథకం బ్యాంకులు పోస్టాఫీసుల ద్వారా అందించ బడుతుంది. మరియు జీవిత బీమా కంపెనీల ద్వారా నిర్వహించ బడుతుంది.18 నుండి 50 సంవత్సరాల వయస్సులో పాల్గొనే బ్యాంకులు పోస్టాఫీసు ఖాతాదారులుగా ఉన్న వ్యక్తులందరూ చేరడా నికి అర్హులని.మూడోవది అటల్ పెన్షన్ యోజన అనేది ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక భద్రతా పథకం. భారతదేశంలోని పౌరులం దరికీ 60 ఏళ్ల తర్వాత స్థిరమైన ఆదాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది నేషనల్ పెన్షన్ స్కీమ ఫ్రేమ్ వర్క్ ఆధారంగా రూపొందించబడింది. శాశ్వత పదవీ విరమణ ఖాతా సంఖ్య ద్వారా వెంటనే చందాదారునికి అందించబడుతుంది తెలిపారు.

## గ్రామీణ ప్రాంత ప్రాథమిక పాఠశాలల్లో గణనీయంగా
# తగ్గనున్న విద్యార్థుల సంఖ్య

**ప్రమాదంలో పడ్డ ప్రాథమిక విద్య వ్యవస్థను కాపాడండి**
**ఏపీటీఎఫ్ జిల్లా కార్యవర్గం డిమాండ్**




**కలసపాడు, జూలై 23 (ఆంధ్రప్రత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ప్రాథమిక విద్యా విధానాల్లో ఒకటి రెండు మూడు తరగతులను మాత్రమే ప్రాథమిక పాఠశాలకు కేటాయించి నాలుగు ఐదు తరగతులను ఉన్నత పాఠశాలలో కలపడంతో జీవో నెంబర్ 117లోను వెంటనే రద్దు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డిమాండ్ చేశారు.మంగళవారం కలసపాడు మండల కేంద్రంలోని ఎం ఆర్ సి కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో బాలజోజి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల పాఠశాలల నిర్వీర్యం కోసమే జీవో నెంబర్117 ను రద్దుచేసి యధావిధిగా ఒకటి నుండి 5వ తరగతి వరకు పాఠశాలను కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఒకటి నుండి మూడు వరకు ఉండటంవల్ల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటం గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు బంధువులు ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని ఈ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ప్రభుత్వ పాఠశాలలను ఒకటి నుండి ఐదు తరగతుల వరకు ఎస్సీ, ఎస్టీ ఉప కులాల కాలనీలలో పాత విధానాన్ని అమలుపరచాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుతున్న విషయంపై ఏపిటిఎఫ్ 257 సంఘ నాయకులు ప్రభుత్వ విధానాన్ని ప్రజా ఆమోదయోగ్యంగా చట్టాలను సవరించాలని పేదబడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రాథమిక ప్రాథమిక విద్యా వ్యవస్థ పూర్తిగా బలోపేతం కావడానికి పాత విధానాన్ని అమలు చేసి గ్రామీణ ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా వారి పిల్లలను విద్యావంతులు చేసుకునేందుకు ప్రభుత్వం పునరాలోచించి ఒకటి నుండి ఐదు తరగతులవరకు ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా నాయకులు గడికోట బాలఓబయ్య, కిరణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ రావు,వెంకట సుబ్బయ్య, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్

**చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విఫలం**
**ఆర్టీఐ చైర్మన్ కోటిపాటి లక్ష్మయ్య**



**కడప, జూన్ 23 (ఆంధ్రప్రత్రిక):** రాష్ట్ర అభివృద్ధికి నిధులు రప్పించ డంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు పూర్తిగా విఫ్లమయ్యారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టీఐ ఛైర్మన్ కోటపాటి లక్షుమయ్య అన్నారు. మంగళవారం ఆయన పాత్రికే యుల సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేక సహాయం పేరిట కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు మోసం చేసిందని మండి పడ్డారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధాని కోసం రు15 వేల కోట్లు నామ మాత్రపు ప్రకటన చేయడం, దుర్మార్గమ న్నారు. అది కూడా కేంద్ర ఏజెన్సీల ద్వారా అప్పులు ఇప్పించే ప్రణాళిక, పోలవరం పై స్పష్టమైన హామీ ఇవ్వని కేంద్రం,ప్రత్యేక హెూదా ప్రస్తావనే లేదన్నారు. జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రస్తావనలేదన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో చంద్రబాబు పవన్ ఉండి కూడా ఒత్తిడి చేయలేక పోయారని దుయ్యబడ్డారు.

## ఎంపీడీవో ఆదేశాలతో
# ముమ్మరంగా పారిశుధ్య పనులు



**పాలసముద్రం మండలం జూలై 23(ఆంధ్రప్రత్రిక):** కురుస్తోన్న భారీ వర్షాలు, తుపానుల కారణంగా దోమలు, అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాలసముద్రం మండలంలోని బాలకృష్ణాపురం పంచాయతీల్లో మంగళవారం ఈఓఆర్డి రమేష్ పారిశుధ్య పనులు చేపట్టడం జరిగింది.ఈ సందర్బంగా బాలకృష్ణాపురం పంచాయతీలో రోడ్ల మార్జిన్ లోని చెత్తచెదారాలను స్వచ్ఛభారత్ కార్మికులతో తొలగిం చారు.ఈ సందర్బంగా ఈఓఆర్డి రమేష్ మాట్లాడుతూ ఎంపీడీవో రామనాథరెడ్డి ఆదేశాలతో మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా తాగునీటి వనరులు కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇకపోతే చూడడం, దోమల నివారణ చర్యలు, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల పర్యవే క్షణ కోసం మండల స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సెల్ ద్వారా పంచాయతీల కార్యదర్శులు, సర్పంచ్‌లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులు సమన్వయం చేసుకొంటూ ప్రత్యేక పారి శుధ్య పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్లక్ష్యం చేస్తే సంబంధితులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈఓఆర్డి హెచ్చరించారు.

## తాగునీటి సమస్యకు
# పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాలి

**ఎంపీడీవో రామనాథరెడ్డి!**



**పాలసముద్రం మండలం, జూలై 23(ఆంధ్రప్రత్రిక):** మండలంలో శ్రీ కావేరి రాజపురం పంచాయతీలో తాగునీటి ట్యాంకును ఎంపీడీవో రామనాథరెడ్డి మంగళవారం పరిశీలించారు.ప్రజలకు తాగునీటిని అందించే ట్యాంకులను ఎప్పటికీ అప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి రాజీవ్ కుమార్ కు ఆదేశించారు.తాగునీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని గ్రామంలో తాగునీటి సమస్యకు పంచాయతీ కార్యదర్శులు బాధ్యులని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు సర్పంచ్ గాలి మహేష్, ఇంజనీర్ అసిస్టెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే
# కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ హెచ్చరిక



**కడప జూలై 23 (ఆంధ్రపత్రిక):** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బహిరంగ మద్యపానం జరిగే ప్రాంతాలపై పోలీస్ అధికారుల ప్రత్యేక దృష్టి పంచాయతీ, మునిసిపల్ శాఖల సమన్వయంతో ఆయా ప్రాంతాలను శుభ్రం చేయించి మద్యం సేవించేందుకు వీలులేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిన పోలీస్ అధికారులు బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించడం చట్ట వ్యతిరేకమని, నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ జిల్లాలోని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో బహిరంగంగా మద్యం సేవించే ప్రాంతాలను పోలీస్ అధికారులు, సిబ్బంది గుర్తించి పంచాయతీ రాజ్/మున్సిపల్ శాఖల సిబ్బంది సహకారంతో స్వయంగా శుభ్రం చేయించారు.ఫలితంగా బహిరంగంగా మద్యం సేవించే ప్రదేశాలు కనుమరుగై బహిరంగంగా మద్యం సేవించకుండా ఉండడం వలన నేరాలు తగ్గుముఖం పడతాయని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ ఆకాంక్షించారు.

## కేంద్ర బడ్జెట్లో ఏపీకి మాటలు ఘనం
# నిధులు స్వల్పం

కడప ఉక్కు ప్రస్తావన లేదు.
సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.



**కడప, జూలై 23(ఆంధ్రపత్రిక):** మంగళవారం పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారామన్ బిజెపి, ఎన్డీఏ కేంద్ర మంత్రిమండలి తరపున ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు మాటలు ఘనం, నిధులు స్వల్పం అన్న చందంగా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ కేంద్ర బడ్జెట్ పై స్పందిస్తూ మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీల్లో భాగమైన కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పై పూసే లేదన్నారు కడప బెంగుళూరు రైల్వే లైన్ పూర్తికి నిధులు ప్రస్తావన లేదు.కొప్పర్తి పారిశ్రామిక ఏరియా అభివృద్ధికి నిధుల ప్రస్తావన లేదు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించింది. మాటలు ఘనం చేతలు శూన్యం అన్నట్లుగా వుంది బడ్జెట్ ఎన్నికలనంతరం ఆంధ్రప్రదేశ్‌కు ఎన్డీఏలో కీలకగా ఉన్న టిడిపి ప్రభుత్వం వచ్చినందున ఇప్పుడైనా న్యాయం జరుగుతుందని, భారీగా నిధులు వస్తాయని, విభజన చట్టంలోని అన్ని అంశాలు అమలుకు నిధులు కేటాయిస్తారని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురైంది ఆర్థికమంత్రి ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ పేరు పలుసార్లు ప్రస్తావించారు కానీ నిధులు కేటాయింపు నిరాశ కలిగించింది చెప్పిన మాటల్లో కూడా స్పష్టత లేదు ఉద్దేశపూర్వకంగానే రాష్ట్రప్రజల్ని మోసగించడానికి కేంద్రం, ప్రయత్నించింది. రాజధాని అమరావతికి 15 వేల కోట్ల రూపాయలు పలు ఆర్థిక సంస్థల ద్వారా ఇప్పిస్తా మని మంత్రి పేర్కొనటం వల్ల రాష్ట్రానికి, రాజధానికి మేలు జరగదు 15 వేల కోట్ల రూపాయలు నేరుగా గ్రాంటుగా ప్రకటించాలి. వివిధ సంస్థల ద్వారా అప్పుగా ఇప్పించడం రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెడుతుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కేంద్రానికి అవగాహన ఉన్నా బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం అన్యాయం పోలవరం,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విభజన హామీల అమలు కట్టుబడి ఉంటామని చెప్పారే తప్ప వాటికి నిధుల ప్రస్తావన లేదు. ఆర్థిక మంత్రి ప్రస్తావించిన రెండు పారిశ్రామిక కారిడార్లకూ నిధుల గురించి ప్రస్తావన లేదు. పోలవరానికి 12 వేల కోట్లు కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినా బడ్జెట్లో స్పందనలేదు నిర్వాసితుల్ని గాలికొదిలేశారు.ప్రత్యేక హెూదా ఊసే లేదు రైల్వే జోన్, కడప ఉక్కు, మెట్రో, విద్య, వైద్య సంస్థలు తదితర చట్టబద్ధమైన హామీలు బడ్జెట్లో చోటు చేసుకోలేదు. గత పదిసంవత్సరాల నుండి విభజన చట్ట ప్రకారం నిధులు కేటాయించకుండా బిజెపి నిర్లక్ష్యం చేసింది ఈ బడ్జెట్లోనూ ఆశించిన రీతిలో కేటాయింపులు లేవు. పుణ్యక్షేత్రాల టూరిజం, వరద నివారణ చర్యలు తదితర విషయాల్లో అనేక రాష్ట్రాలకు నిధులు కేటాయించినా ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాల ప్రస్తావన లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలుగుదేశం, జనసేన పార్టీలు కేంద్రంపైనా,బిజెపిపైనా రాజకీయ ఒత్తిడి తేవాలి బడ్జెట్లో మాటలతో సంతృప్తి పడకుండా స్పష్టమైన నిధులు సాధించాలి ఆంధ్రప్రదేశ్ ప్రజలు కేంద్రాన్ని,బిజెపిని నిలదీయాలి కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన పార్టీల పైన ఒత్తిడి తేవాలి. పార్లమెంటులో మన రాష్ట్ర యం.పీ.లు బడ్జెట్లో న్యాయం కొరకు పోరాడాలి.

## రైతులకు సాగు,తాగునీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తాం



**నందవరం, జూలై 23 (ఆంధ్రపత్రిక):** టిడిపి క్లస్టర్ ఇంచార్జ్, మాచాపురం మాజీసర్పంచ్ ఖాసింవలి స్థానిక మాచాపురం గ్రామానికి చెందిన చిలకలదోన గురురాఘవేంద్ర పంప్ హౌస్‌ను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చిలకలడోన గురురాఘవేంద్ర ప్రాజెక్ట్ ఎత్తిపోతల పథకం ద్వారా మాచాపురం, ఇబ్రహీంపురం, కొట్టాల, నదికైరవాడి, గంగవరం, నందవరం గ్రామాలకు సాగు,తాగు నీరు అందుతుంది.కానీ వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నీరు అందక రైతులు ఇబ్బంది పడటం జరిగిందన్నారు. చిలకలడోన గురురాఘవేంద్ర పంప్ హౌస్ పైన దృష్టి సారించి ప్రజలకు త్రాగు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. రెండు మూడు రోజుల్లో చిలకలదోన గురురాఘవేంద్ర ప్రాజెక్టు ఎత్తుపోతుల పథకం పంప్ హౌస్ ద్వారా రైతులకు నీళ్లు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఫోను ద్వారా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ఎస్ బడేసబ్ వలి, పూలచింత గడ్డంబజారి ,మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సకల జనులకు ఆమోదయోగ్యం కేంద్ర బడ్జెట్..



**హిందూపురం, జూలై 23 (ఆంధ్రపత్రిక):** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో అన్ని వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేశారని బిజెపి రాష్ట్ర నాయకులు, తిరుపతి జిల్లా ఇంచార్జి పి.డి పార్థసారథి పేర్కొన్నారు. ప్రధానంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మాణంకై రూ. 15 వేల కోట్లు నిధుల మంజూరు, ఆంధ్రలో పెట్టుబడులు పెట్టె వారికే పారిశ్రామిక రాయితీలు, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు మంజూరు చేయడంతో పటు రైల్వే లైన్ల నిర్మాణంకు ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపారు. అలాగే రాబోవు రెండు సంవత్సరాలు కోటి మంది రైతులు ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేలా 1.52 లక్షల కోట్ల కేటాయింపుకాని, ముద్ర రుణాల పరిమితి రూ.10 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు పెంచడం, ప్రాణధార మందులపై కస్టమ్ డ్యూటీ తగ్గించడం పెరిగి న ఆన్లైన్ వస్తువినియోగం దృష్టిలో ఉంచుకొని వాటిపై టాక్స్ తగ్గించడం ఆహ్వానించదగిన పరిణా మమన్నారు. ప్రతియేటా భారతదేశంలో ఉన్నత విద్య చదివేవారికి 10 లక్షల రూపాయల వరకు విద్యారుణం అవకాశం కల్పించారన్నారు. ఈ సందర్భంగా తెలుపుతూ ఈ బడ్జెట్ అన్ని వర్గాల అన్ని తరగతులవారికి ఉపయోగకరమైనదని కొనియాడుతూ ప్రధాని మోదీకి, ఆర్థికమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

## దేశాభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడె బడ్జెట్



**హిందూపురం, జూలై 23 (ఆంధ్రపత్రిక):** రాజ్యసభలో మంగళ వారం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్ర ప్రదేశ్‌కు ఎన్ డి ఏ ప్రభుత్వం హితోధికంగా సహాయ సహకారాలు అందించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వెల్లడించారని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కరణం నాగేష్ బాబు తెలిపారు. అన్ని ప్రాంతాల, అన్ని రంగాల అభివృద్ధికి, కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టిన కూటమి ప్రభుత్వం.తరచూ చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు చేసి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి లభించిన హామీలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం, రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి అధిక నిధులు, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, పారిశ్రామికాభివృద్ధికి, హైదరాబాద్–బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, విశాఖ–చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి, విశాఖ – చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్–బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు నీరు, విద్యుత్, రైల్వే, రోడ్లు ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు, విభజన చట్టంలో ఉన్న హామీల అమలు పూర్వోదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక ప్రాజెక్ట్ అమలుకు కేంద్రప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుంద న్నారు.రాయలసీమ ప్రకాశం ఉత్తరాంధ్రకు ప్రత్యేక నిధులు మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తగ్గింపు, ముద్ర లోన్ పరిమితి రూ. 20 లక్షల పెంపు, పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక సహకారం, నీళ్లు, నిధులు, రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం 11.11 లక్షల కోటి ఇండ్లకు సోలార్ ప్యానల్ ద్వారా ఉచిత విద్యుత్ గ్రామీణ అభివృద్ధికి 2.66 లక్షలు కేటాయించా రన్నారు.బంగారం, వెండి ధరలు, సెల్‌ఫోన్లపై 15 శాతం కస్టమ్ డ్యూటీ తగ్గింపు,లెదర్ ఉత్పత్తులపై పన్ను శాతం తగ్గింపు, మూడు క్యాన్సర్ మందులపై జీఎస్టీ తొలగింపు, ఎక్స్‌రే మెషీన్లపై జీఎస్టీ తగ్గింపు, 25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు, సోలార్ ఉత్పత్తులపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు వల్ల మధ్య తరగతి సామాన్య ప్రజలకు ఉరట లభిస్తుందన్నారు.

## వీరభద్రుని ఆలయంలో అన్నదానం



**గూడూరు,జూలై 23 ఆంధ్రపత్రిక:** గూడూరు పట్టణంలోని వీర భద్రుని ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మురు ముని మోహన్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి మంగళవారం క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమం చేపడుతున్నమన్నారు. దాతల సహకారం మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమానికి దాతలుగా మీనుగుల రమాదేవి జ్ఞాపకార్థం డాక్టర్ వెంకట్ అరవింద్ వ్యవహరించారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



**హిందూపురం, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** పట్టణంలోని గాంధీ సర్కిల్ ఎదురుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి బిల్వా జువెలరీస్ నవీన్ కుమార్ రూ. 20,1116లు విరాళంగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు రాఘవేంద్ర, కార్యదర్శి నిమ్మకాయల రాము, డైరెక్టర్ చంద్రమోహన్‌లు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే అభివృద్ధి..

-కేంద్రం ప్రత్యేక ప్యాకేజీతో రాష్ట్రానికి మేలు..
-హర్షం వ్యక్తం చేసిన టిడిపి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప..



**హిందూపురం, జూలై 23 (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప అన్నారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ పలు హామీలు ఇవ్వడంపై అంజినప్ప హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలి కేసుల నుండి బయట పడేందుకు కేంద్రం వద్ద రాష్ట్ర అభివృద్ధి ప్రస్తావని తీసుకు రాలేదని అన్నారు. చంద్రబాబు విజనరీతో రాష్ట్రం ఈ ఐదు సంవత్సరాలలో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని ప్రాంతాల, అన్ని రంగాల అభివృద్ధికి కేంద్రం నుంచి చంద్రబాబునాయుడు భారీగా నిధులు రాబట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం, రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి అధిక నిధులు, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, పారిశ్రామికాభివృద్ధికి హైదరాబాద్–బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి,విశాఖ–చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి, విశాఖ – చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్–బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు, నీరు, విద్యుత్, రైల్వే, రోడ్లు ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు,విభజన చట్టంలో ఉన్న హామీల అమలుకు కృషి చేస్తారన్నారు.

## 28న చౌడేపల్లిలో ఆడికృత్తిక

**చౌడేపల్లి,జూలై23(ఆంధ్రపత్రిక):** ఈనెల 28 నుంచి చౌడేపల్లిలో గల షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి, ఆడి కృత్తిక ఉంటుందని ఆలయ ఈవో కమలాకర్, ప్రధాన అర్చకుడు రాజశేఖర్, దీక్షితులు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మృత్యుంజయశ్వర స్వామి, ఆలయ ఆవరణలో గల వల్లిదేవసేన సమేత, షణ్ముఖ, సుబ్రహ్మణ్యస్వామికి 28న భరణి కావిళ్ళు, 29న కృతిక కావిళ్ళు, చెల్లిస్తారన్నారు. అదేవిధంగా 29న రాత్రి స్వామివారికి కల్యాణోత్సవం బెల్లాల శ్రీనివాసులురెడ్డి, అతని కుటుంబం వారిచే నెమలి వాహనంలో ఊరేగింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులందరూ పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## భారత్ బడ్జెట్ 3.0ని స్వాగతిస్తున్నాము

– బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరి మనోజ్ కుమార్



**గూడూరు,జూలై 23 ఆంధ్రపత్రిక:** భారత్ బడ్జెట్ 3.0ని స్వాగతిస్తున్నాం అని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వరుసగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత మొట్టమొదటి బడ్జెట్ దేశ ప్రజలు స్వాగతించే విధంగా ఉందన్నారు. అన్ని వర్గాలను, అన్ని రాష్ట్రాలను ఆదుకునే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ 2024 -25 భారత్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ఆంధ్రప్ర దేశ్ అభివృద్ధి కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని నిర్మాణం కోసం స్పెషల్ సపోర్టింగ్ కింద కేంద్ర బడ్జెట్లో ఈ ఏడాదికి 15 వేల కోట్లు కేటాయించడం జగిందని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారామన్ తెలిపారు అన్నారు. విశాఖ–చెన్నై, ఓర్వకల్లు– హైదరాబాద్ ఇండస్ట్రీ కారిడార్ల ఏర్పాటు,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం కష్టపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజల తరఫున ఎన్డీఏ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## గూడూరును నెల్లూరు జిల్లాలో కలపండి

– మంత్రి లోకేష్‌కి వినతి పత్రం అందచేసిన ఎమ్మెల్యే



**గూడూరు,జూలై 23 ఆంధ్రపత్రిక:** అసెంబ్లీ సమావేశాలులో భాగంగా సెక్రెటరీ కార్యాలయం నందు విద్య శాఖ మంత్రి నారా లోకేష్‌ని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గతంలో మీరు యువగలం పాదయాత్రలో భాగంగా గూడూరు నియోజకవర్గంలో పర్యటించినపుడు మా నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు మిమ్మల్ని గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలపవలసినందిగా కోరినపుడు మీరు పరిగణలోకి తీసుకుని కలుపుతామని తెలిపి యున్నారని తెలిపి మా నియోజకవర్గ ప్రజల కోరికను నెరవేర్చవలసినదిగా కోరారు.అనంతరం మంత్రి వర్యులు లోకేష్ బాబు సానుకూలంగా స్పందించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుని వీలైనంత త్వరగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## ఏపీకి అంతా మంచి రోజులే..

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి..



**శ్రీకాళహస్తి, జూలై 23 (ఆంధ్రపత్రిక):** కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేక సాయం ప్రకటించడం శుభ పరిణామం, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, జీవనాడి పోలవరం, ప్రాజెక్టుల పూర్తి కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి రూ.15 వేల కోట్లు కేటాయించి అదేవిధంగా ఆగిపోయిన వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పడం రాష్ట్ర ప్రగతికి నియోజకవర్గాల అభివృద్ధికి తోడ్పడుతుందని ఏపీలో పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్థిక సాయం ఇవ్వడం వల్ల పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని తద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నీ వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

## పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచండి



**గూడూరు,జూలై 23 ఆంధ్రపత్రిక:** గూడూరు పట్టణంలో పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలని మాజీ కౌన్సిలర్లు బిల్లు చెంచు రామయ్య, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్‌లు పేర్కొన్నారు. మంగళవారం గూడూరు రెండవ పట్టణం లోని మాళవ్య నగర్ వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో 15, 16, 17 సచివాలయాల పరిధిలోని పారిశుధ్య సిబ్బంది హాజరు కేంద్రానికి వెళ్ళి, సిబ్బంది హాజరు శాతాన్ని తనిఖీ చేసి, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, డయేరియా లాంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా, పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్వలలోని చెత్త ను పూర్తిగా తీసివేయాలని కాలువలలో ఆయిల్ బాల్స్ వేయాలని పారిశుధ్య ఇన్స్పెక్టర్లకు, శానిటరీ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు గూడూరు పట్టణ ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా, గూడూరు ను పచ్చదనం పరిశుభ్రతగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వీరి వెంట శానిటరీ ఇన్ స్పెక్టర్‌లు పోలయ్య, రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల నుండి వినతులు స్వీకరించిన కోట్ల



**డోన్, జూలై 23 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళవారం మంగళగిరి నందు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అందుబాటులో ఉండి రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి, పార్టీ కార్యకర్తలు నుండి వినతులు స్వీకరించారు. కొన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు. మిగతా సమస్యలను, పార్టీ అధినేత చంద్రబాబు దృష్టికి, సంబంధిత మంత్రులు, వివిధ శాఖల అధికారులకు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి కోడుమూరు, కర్నూలు, డోన్, మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆలూరు, పత్తికొండ, ఆదోని నియోజకవర్గాల టిడిపి నేతలు పెద్ద ఎత్తున పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చి వినతులు అందజేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## ముచ్చుమర్రి గ్రామంలో కలిసికట్టుగా ఉందాం



**నందికొట్కూరు, జూలై 23 ఆంధ్రపత్రిక:** నందికొట్కూరు నియోజకవర్గంలోని పగిడాల మండలంలోని ముచ్చుమరి గ్రామంలో కుల మతాలకతీతంగా అన్ని వర్గాలు కలిసికట్టుగా ఉందాం ఇక మీదట ఎలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చేసుకుందామని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మీడియా సమావేశంలో గ్రామస్తులతో అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా పగిడ్యాల మండలంలోని ముచ్చు మర్రి. ఎల్లాలకు చెందిన వాసంతి (9) కుటుంబాన్ని బైరెడ్డి సామాజిక వర్గంతోపాటు పరామర్శించారు. వాసంతిని హత్య చేసిన నిందితుల సామాజిక వర్గానికి చెందిన పెద్ద మనుషులు వాసంతి కుటుంబానికి తమ వంతు సహాయంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తో కలిసి బైరెడ్డి చేతుల మీదుగా ఇచ్చి బాలిక కుటుంబ సభ్యులను ఓదార్చారు. ముందుగా బాలిక కుటుంబ సభ్యులు,,అయ్యా, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డితో డబ్బులు మాకొద్దు మా బిడ్డ మృతదేహం ఎక్కడుందో చెబితే దహన సంస్కారాలు చేసుకుంటామని బైరెడ్డి ముందు వాపోయారు. అనంతరం,మజీ ఎమ్మెల్యే ,బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో తమ బిడ్డకు జరిగినటువంటి అన్యాయం ఎవరికీ జరగకుండా నిందితులకు శిక్ష పడేలా చూడాలని వేడుకున్నారు. ముచ్చుమరి గ్రామంలో ఇకమీదట ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామంలోని అన్ని వర్గాల పెద్ద మనుషులతో చర్చించుకుని ముందుకు సాగుతామన్నారు. సామాజిక వర్గానికి చెందిన పెద్దమనుషులు అందరూ కలిసికట్టుగా ఎవరి పరిధిలో వాళ్ళు ఆర్థిక సహాయాన్ని జమ చేయడం జరిగింది అందుకు ప్రతి ఒక్కరు ఆనందించదగ్గ విషయం అన్నారు. ఏది ఏమైనా గ్రామంలో ఇలాంటి సమస్యలు పునరావృత్తం కాకుండా చర్యలు, తీసుకుంటామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు.

## రిజర్వాయర్లను తుంగభద్ర నీటితో నింపాలి

### అధికారులకు విజ్ఞప్తి చేసిన సర్పంచ్ అయ్యమ్మ



**కర్నూలు, జూలై 23(ఆంధ్రపత్రిక):** కోసిగి మండలంలో ఉన్న గురు రాఘవేంద్ర ప్రాజెక్టులను పులికను మ రిజర్వాయర్లకు తుంగభద్ర నది నీటిని పంపింగ్ చేసి పూర్తిస్థాయిలో నింపాలని కోసిగి మేజర్ గ్రామ సర్పంచ్ కుమారి యస్.అయ్యమ్మ అధికారులను కోరారు. మంగళవారం సర్పంచ్ అయ్యమ్మ విలేకరులతో మాట్లాడుతూ హొస్పేట్ డ్యాం నుంచి తుంగభద్ర నదికి వరద నీటిని విడుదల చేశారని దిగువ ప్రాంతానికి వెళ్లకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా రిజర్వార్లకు నీటిని పంపింగ్ చేయాలని సర్పంచ్ తెలిపింది.దీంతో తాగునీటికి సాగునీటికి రైతులకు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.లేకపోతే రైతులకు ప్రజలకు ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు.అధికారులు నిర్లక్ష్యం వహించకుండా రిజర్వార్లకు నది నీరు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వి.కోట పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు



**వి.కోట, జూలై 23(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా వి.కోట మండల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మణికంఠ చెందోలు మంగళవారం తనిఖీ చేసి స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న వాహనాలను త్వరగా డిస్పోస్ చెయ్యాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇంకా డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను పరిశీలించి, నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్టేషన్ అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్య మైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. స్టేషన్ లోని క్రైమ్ రికార్డ్స్ ను, కేసు డైరీ, రిజిస్టర్ లను నిశితంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్ధవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని సూచించారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. అదే విధంగా పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద , హొటల్స్ లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, రాత్రి, పగలు బీట్ల పని తీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడేనేరాలు తగ్గుతాయని తెలిపారు. అదే విధంగా రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, 174 కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భూ వివాదాలు, పాత గొడవలు మొదలైన వాటిని లిస్ట్ అవుట్ చేసి ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వి.కోట సర్కిల్ ఇన్స్పెక్టర్ లింగప్ప, ఎస్.ఐ బాబు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృగాలుగా ప్రవర్తించిన భూకబ్జాదారులు

### తమ భూమిని కబ్జా చేయొద్దన్నందుకు...
### ట్రాక్టరలో ఉన్న మట్టితో వ్యక్తిని పూడ్చివేత





**తొట్టంబేడు, జూలై 23 (ఆంధ్రపత్రిక):** తొట్టంబేడు మండలంలోని రౌతు సూరమాల గ్రామపంచాయతీలోని వెంగమాంబ పురం గ్రామంలో గంధం ముత్యాలయ్యకు చెందిన భూమిలోకి అదే గ్రామానికి చెందిన కృష్ణయ్య, ఆదయ్య ,రమేష్, గోపి అనేవాళ్లు భూమిని ఆక్రమించుకుని ట్రాక్టర్లతో మట్టి తరలించే పనులు సోమవారం ప్రారంభించారు. తమకు చెందిన స్థలంలో ఆక్రమణ చేయడం అన్యాయం అంటూ ముత్యాలయ్య అడ్డుకోవడంతో ఆయనపై ట్రాక్టర్‌లో ఉన్న మట్టిని తమపై వేసి పూడ్చేశారు. ఇందులో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని లబోదిబోమంటూ గంధం ముత్యాలయ్యను మట్టిలో నుంచి లాగి ప్రాణాలతో కాపాడారు. అనంతరం అతనిపై భౌతికమైన దాడి కూడా చేసినట్లు ముత్యాలయ్య తెలిపారు. ఎన్నాళ్ళ నుంచి తమ ఆధీనంలో ఉన్న భూమిని కబ్జా చేయడం, అడిగినందుకు తమపై దాడికి పాల్పడడం తమకు జరిగిన అన్యాయంపై తొట్టంబేడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## స్వతంత్ర్య సమర యోధులను స్మరించుకోవడం మరవద్దు



**శ్రీకాళహస్తి, జూలై 23 ఆంధ్రపత్రిక:** శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల శ్రీకాళహస్తిలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో బాలగంగాధర్ తిలక్ జయంతి, చంద్రశేఖర్ ఆజాద్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాల వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్ స్వాతంత్ర దినోత్సవం కోసం పోరాడిన ముఖ్యమైన వ్యక్తులని, స్వతంత్ర్య సమర యోధులను స్మరించుకోవడం మన బాధ్యతని, వారిని మరువకూడదనన్నారు. స్కౌట్స్ ఇంచార్జ్ నరసింహారావు మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ చైర్మన్ షేక్ అజారుద్దీన్ మాట్లాడుతూ మాధవసేవే మానవసేవ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటండని, ఆ మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉండన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ అజారుద్దీన్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్, స్కౌట్ మాస్టర్ సుబ్రహ్మణ్యం, కళాశాల పీడీ నరసింహారావు. ధనుష్ రేంజర్ లీడర్లు సంఘవి, వైష్ణవి, కీర్తి, స్కౌట్స్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్‌సి వెంటనే ప్రకటించాలి డిటిఎఫ్



**కర్నూలు, జూలై 23(ఆంధ్రపత్రిక):** నూతన ప్రభుత్వం పై ఉద్యోగ ఉపాధ్యాయులు పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా పిఆర్ సి వెంటనే అమలు చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు విజి వెంకటరాముడు డిమాండ్ చేశారు.పే రివిజన్ ఆలస్యమయ్యే సందర్భంలో ఉద్యోగులకు 30.శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు.కోసిగి మండలంలో డిటిఎఫ్ సభ్యత్వ కాంపెయిన్ సందర్భంగా కోసిగి మండల కేంద్రంలోని పాఠశాలలతో పాటుగా చిన్న భూంపల్లి పెద్ద బొంపల్లి ఐరన్ గల్లు జంపాపురం తో పాటు పలు పాఠశాలలు సందర్శించారు.చాలా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేక చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలకు ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత సెలవు తీసుకొనుటకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు.2022. సంవత్సరము 10.వ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో కొంత మంది ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం జరిగినదని మరి వారిని వెంటనే ఉపాధ్యాయులుగా నియమించాలని మరి ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యాలు కలిగించాలని డిమాండ్ చేశారు.బడ్జెట్లో ఉద్యోగులకు ఊరట గత పది సంవత్సరాలుగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎటువంటి పన్ను మినహాయింపు లేకపోవడం లేదు మరి ప్రస్తుతం బిజెపి ప్రభుత్వము పన్ను స్లాబ్ సానుకూల ధోరణి పట్ల డిటిఎఫ్ హర్షం వ్యక్తం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు రామన్న గంగాధర్ సదానందం మరియు గోట్ల చంద్రశేఖర్లు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదు

### సిపిఎం, జిల్లా కార్యదర్శి నాగేశ్వరావు




**నందికొట్కూరు, జూలై 23 ఆంధ్రపత్రిక :** కేంద్ర ప్రభుత్వము పార్లమెంటులో ఆర్థిక, శాఖ మంత్రి, నిర్మల సీతారామన్ బడ్జెట్ తో రాష్ట్రానికి ఒరిగింది ఏమీ లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరావు, సిపిఎం నాయకులు విమర్శించారు, మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలోసిపిఎం కార్యకర్తల సమావేశం జరిగింది, సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు పి,పకీరి సాహెబ్ మాట్లాడుతూ, విభజన ఆంధ్రప్రదేశ్ కు ఐదు సంవత్సరాలుగా వాటిని నష్టంలను పూడ్చేందుకు నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో వివిధ రంగాలకు బడ్జెట్ కేటాయించక పోవడం శోచనీయమన్నారు, రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలైన విశాఖ ఉక్కు ప్రైవేటుకరించమని బడ్జెట్లో ఏ ఒక్క మాట ప్రస్తావించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు, రాయలసీమలోని ఉక్కు కడప కర్మాగారానికి ఎలాంటి నిధులు కేటాయించకపో వడం కేవలం వెనకబడిన రాయలసీమకు ప్యాకేజీ అని చెప్పడం ఏ మేరకు చిత్తశుద్ధి కూటమి ప్రభుత్వా న్ని ఈటె అర్థమవుతుంది అన్నారు, రెండు కోట్ల ఉద్యోగాలు కేటాయిస్తామని బడ్జెట్లో ప్రస్తావించారు గత ప్రభుత్వం రెండు కోట్లు ఉద్యోగాలు అన్నారు ప్రస్తుత నాలుగు కోట్లు అంటున్నారు ఏ మేరకు నిరుద్యోగులను మోసం చేయడం అన్నారు, రైతులకు తాము పండించిన పంటలకు డాక్టర్ స్వామినాథన్ కమిషన్ కనుగుణంగా గిట్టుబాటు ధర ల ఊసే లేదన్నారు, రైతులు అప్పుల పాలు అవుతుంటే రుణమాఫీ గురించి మాటైన చెప్పలేదు, తమకు మద్దతు ఇచ్చినటువంటి ఆంధ్రప్రదేశ్ బీహార్ బిజెపి పాలిత రాష్ట్రాల అయినటువంటి ఒరిస్సా హిమాచల్ ప్రదేశ్ అస్సాంకు నిధులు కేటాయిస్తూ ప్రతిపక్ష రాష్ట్రాలకు నిధులు కేటాయించకుండా వివక్షత చూపించా రన్నారు, బడ్జెట్ ప్రవేటీకరణకు కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నదన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడంపై హర్షం వ్యక్తం..

### బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి..



**గుంతకల్, జూలై 23 (ఆంధ్రపత్రిక):** కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నిధులపై బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ ఫుడ్ కార్పొరేషన్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ డైరెక్టర్ వనగుంది విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. బిజెపిప్రభుత్వం మధ్యతర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు కేటాయిపులపై బీజేపీ అమరావతికి రూ.15వేల కోట్ల ప్రత్యేక సహాయం ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయం అవసరాన్ని బట్టి అమరావతికి మరిన్ని నిధులుపోలవరానికి పెద్దపీట త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషిచేయడం పై అభినందనలుతెలిపారు రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు విశాఖ- చెన్నై కారిడార్లో కొప్పర్తికి, హైదరాబాద్ బెంగళూరు కారిడార్ లో ఓర్వకల్లుకు నిధులు కేటాయించడంపై బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనగంది విజయలక్ష్మి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు చంద్రబాబు క్యాబినెట్లో కీలకంగా ఉండి రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర నిధులను తీసుకురావడంలో కీలకమైన వ్యక్తి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కేంద్ర బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి సోపానం



**కృత్తివెన్ను, జూలై23 ఆంధ్రపత్రిక :**ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన కార్యదర్శి కూనసాని నాగబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆనందదాయకంగా ఉందని పెడన నియోజవర్గ నాయకుడు నాగబాబు హర్షం వ్యక్తపరిచారు. కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన 2024 2025 వార్షిక బడ్జెట్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఆనందించే విధంగా ఉందని కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి అగ్ర పీటవేసి అమరావతికి రూ.15,000 కోట్లు కేటాయించడం పట్ల ఆంధ్ర ప్రజలందరూ కూడా హర్ష వ్యక్తం చేస్తున్నారని నాగబాబు అన్నారు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పోలవరం ప్రాజెక్టు పూర్తి బాధ్యత కేంద్రం తీసుకొని నిధులు మంజూరు చేస్తామని చెప్పటం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు స్థిరస్థా యిగా గుర్తుపెట్టుకుని విషయమని అన్నారు. నేటి బడ్జెట్ వ్యవసాయానికి పరిశ్రమలకు మహిళలకు యువతకు మధ్య తరగతి ప్రజలకు ఈ బడ్జెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని క్యాన్సరు రోగులు ఉపయోగించే మందులు ధరలు తగ్గించటం విభజన చట్టం ప్రకారం హామీని నెరవేర్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని అలాగే మొబైల్ ఫోన్లు అనుబంధ పరికరాలపై 15% కస్టమ్స్ డ్యూటీ తగ్గిపోవడం వలన పేదవారికి వూరట కేంద్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో నిధులు కేటాయించడం మంచి శుభ పరిణామం అన్నారు. మూడు లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు స్టాండర్డ్ ఎలక్షన్లు 50 వేల నుండి 75 వేల రూపాయలు పెంచడం ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు లాభదాయకమని బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుందని కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి నాగబాబు ఆంధ్ర పత్రిక ద్వారా తెలియజేశారు.

## కుష్టువ్యాధి సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ



**కర్నూలు, జూలై 23(ఆంధ్రపత్రిక):** కోసిగి మండల పరిధిలోని దుద్ది గ్రామంలో కుష్టు వ్యాధి సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించారు.ఈ ర్యాలీలో కోసిగి విద్యా శాఖ అధికారి నాగేషప్ప వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు ఆరోగ్య కార్యకర్తలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపిహెచ్ లు శ్రీనివాసులు పిహెచ్ ఎన్ కోటీశ్వరమ్మలు ఈ సందర్భంగా వారందరూ మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఏండిటి బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నాయమవుతుందని తెలిపారు.క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు.అలాగే వర్ష కాలం ను దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు బారిన పడకుండా ప్రతి ఒక్కరూ వాటర్ ను వేడి చేసి వడబోసిన నీటినే తాగాలని ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచు కోవాలని క్లోరినేషన్ నీటినే తాగాలన్నారు.చేతులు కూడా శుభ్రంగా కడుగుకోవాలన్నారు.అలాగే దోమలు పట్ల జాగ్రత్తగా ఉంటూ దోమతెరలు వాడి దోమలు కుట్ట కుండా జాగ్రత్తలు తీసుకోవలని అవగాహన కల్పించారు.రెండు గాని అంతకంటే ఎక్కువగాని స్పర్శ లేని రాగి రంగులో మచ్చలు ఉంటే డాక్టర్ కలువాలన్నారు.కుష్టు వ్యాధి ఎండిటి చికిత్సా ద్వారా పూర్తిగా నాయమవుతుందని తెలుపుతూ ఇంటింటి సర్వే నిర్వహించి నట్లు తెలిపారు.

## వాయిదా పడ్డ చేపల వేలం పాటలు



**కర్నూలు, జూలై 23(ఆంధ్రపత్రిక):** కోసిగి మండల కేంద్రమైన కోసిగి సమీపంలో గల పులికనుమ ప్రాజెక్టు కు సంబంధించి మంగళవారం జరగవలసిన చేపల వేలం పాటలు ప్రారంభమైన కొద్ది సేపటికే వాయిదా వేసినట్లు ఆదోని డివిజన్ మత్స్య శాఖ సహాయ సంచాలకులు నాగరాజు తెలిపారు.సంవత్సరం కు ఒక సారి జరిగే చేపల వేలం పాటలు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కొన్ని రోజులు వాయిదా వేసినట్లు తెలిపారు జిల్లా అధికారులు తదుపరి ఆదేశాలు వెలువడిన తరువాత వేలం పాటల తేదీని తిరిగి ప్రకటిస్తామన్నారు.అలాగే కోసిగి ఎస్ ఐ సతీష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో జరుగబోయే చేపల వేలం పాటల్లో అందరు సమన్వయం పాటించాలని ప్రశాంత వాతావరణంలో వేలం పాటలు జరిగేందుకు అందరూ సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న ఆర్ ఐ శ్రీరాములు కోసిగి పంచాయతీ కార్యదర్శి తిరుమలేశ్వర రెడ్డి విఆర్ ఓ లింగన్న కోసిగి మండల మత్స్య శాఖ అసిస్టెంట్ చంద్రకళ నాయకులు ముత్తురెడ్డి రామిరెడ్డి నర్సారెడ్డి జ్ఞానేశ్ అయ్యన్న వెంకటేసులు మణిక్యరాజు కొండగేని గెరి వీరారెడ్డి మహాదేవ తదితరులు పాల్గొన్నారు.



# మీ ప్రేమాభిమానాలే శాశ్వతం

- అధికారం శాశ్వతం కాదు..
- మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా
- కమ్మగుట్టపల్లి మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి వ్యాఖ్య
- ప్రతి రెండు, మూడునెలలకు కుప్పం వస్తా...
- ఏ సమస్య ఉన్నా..పరిష్కారానికి సత్వర చర్యలు

**కుప్పం, కమ్మగుట్టపల్లి జూలై 23 (ఆంధ్రపత్రిక) :**అధికారం శాశ్వతం కాదు..అధికారం ఉందని, మీరు చంద్రబాబుకు ముఖ్యమంత్రి అయ్యేందుకు సహకరించారని ఇక్కడకు నేను రాలేదు. మా కుటుంబంపై మీరు 40ఏళ్లుగా చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ప్రతిఫలంగా మీకు ఏదోఒకటి చేయాలనే ఉద్దేశంతో నేను మీ ముందుకు వచ్చాను అని కుప్పం నియోజకవర్గం, కమ్మగుట్టపల్లి గ్రామ మహిళలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గం లో పర్యటన సందర్భంగా గుడిపల్లి మండలం, కమ్మగుట్టపల్లి గ్రామ మహిళలతో భువనేశ్వరి ముఖాముఖి నిర్వహించారు. 2024 ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చేందుకు కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు, ఓటరుకు భువనేశ్వరి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ...వై నాట్ 175 అన్నవాళ్లకు రాష్ట్ర ప్రజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని, అరాచకాలు, దౌర్జన్యాలతో అధికారాన్ని చేజిక్కించుకోవాలనుకున్న వారికి ప్రజలు మౌనంగా ఓటుతో సమాధానం చెప్పారు. ప్రజాస్వామ్య దేశంలో ఎప్పటికీ సత్యం, ధర్మం, నిజాయితీ, నిజమే గెలుస్తుందని రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో రుజువు చేశారు. కుప్పం ప్రజలు తమపై ఎన్ని అక్రమ కేసులు బనాయించినా, ఎంత వేధించినా, ఎంత భయపెట్టినా ఎవరికీ తలొగ్గకుండా ధైర్యంగా నిలబడి టీడీపీ జెండాను ఎగరేశారు. చంద్రబాబును 53రోజులు జైల్లో నిర్బంధించినప్పుడు కుప్పం మహిళలు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలు చంద్రబాబుకు అండగా నిలబడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు చూపించిన చొరవ నాలో కదలిక తీసుకొచ్చింది. ఆ ధైర్యంతోనే నేను నిజం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించాను. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాను. ఆ పర్యటనలో చంద్రబాబుపై మహిళలకు ఉన్న అభిమానం, ఆప్యాయత తెలుసుకున్నాను. నేను నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా కుప్పం వచ్చినప్పుడు ఇక్కడి మహిళలు నన్ను ఓ ఆడపడుచులా ఆదరించారు. ఆ సమయంలో వాళ్లు చూపించిన ప్రేమాభిమానాలే నన్ను మరోసారి ఇక్కడికి తీసుకొచ్చాయి. చంద్రబాబుతో పనిలేకుండా ప్రతి రెండు, మూడు నెలలకు నేను కుప్పం వస్తాను. కుప్పం ప్రజలకు ఉన్న సమస్యలు తెలుసుకుంటాను. వాళ్లకు నేను చేయగలిగిన సాయం చేస్తాను. ఎన్నికల ప్రచారం సమయంలో నేను చెప్పిన విధంగా కుప్పం నియోజకవర్గానికి 3 పెద్ద పరిశ్రమలు తెచ్చి, ఇక్కడి యువతకు ఇక్కడే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చంద్రబాబును ఒప్పిస్తాను. చంద్రబాబు కూడా ఎన్నికల సమయంలో కుప్పం నియోజకవర్గానికి ఇచ్చిన ప్రత్యేక మ్యానిఫెస్టో అమలుకు కట్టుబడి ఉన్నారు. ఇచ్చిన హామీలకు మించి కుప్పం ప్రజలకు మేలు చేస్తారు. నారా లోకేష్ కుప్పం గడ్డ మీద నుండి పాదయాత్ర ప్రారంభించారు. ఆ సమయంలో మీరు ఇచ్చిన ధైర్యం, చూపిన అభిమానంతో లోకేష్ తన పాదయాత్రను ఎన్ని అవాంతరాలు ఎదురైనా నిలబడి, పోరాడి విజయవంతంగా పూర్తిచేశారు. కుప్పంలో అభివృద్ధి కార్యక్రమాలకు చంద్రబాబు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. నావంతు నేను కూడా కుప్పం ప్రజలకు చేతనైన సహాయ,సహకారాలు అందిస్తాను. కుప్పం ప్రజలకు నేను, నా కుటుంబం అన్ని వేళలా అందుబాటులో ఉంటామని మాట ఇస్తున్నాను..అని భువనేశ్వరి అన్నారు.ఈ సందర్భంగా మహిళలు తమకు ఉన్న సమస్యలను భువనేశ్వరికి వివరించారు.లక్ష్మీదేవి, కమ్మగుట్టపల్లి:- మా కుటుంబానికి ఉన్న 1.70ఎకరాలను మునిస్వామి, మునియప్ప అనే వ్యక్తులు కబ్జా చేశారు. మేము వారికి పొలం అమ్మకుండానే అమ్మేశామని మమ్మల్ని మోసం చేసి, వేధిస్తున్నారు. పెద్దలతో, అధికారులతో అడిగిస్తే కోర్టు ద్వారా అడగండి, లేదంటే డబ్బులు చెల్లిస్తేనే పొలం ఇస్తానని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. మాకు మీరే న్యాయం చేయాలి.భువనేశ్వరి:- మీ వద్ద ఉన్న ఆధారాలు నాకు ఇవ్వండి.

అధికారులతో మాట్లాడి మీకు న్యాయం చేపిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ పాలనలో పేదవారి భూములు కబ్జాకు గురయ్యాయి. ఇలాంటి వారందరికీ ప్రత్యేక కోర్టుల ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి కంకణబద్ధులై ఉన్నారు. ధైర్యంగా ఉండండి...న్యాయం జరుగుతుంది.ఉమ, జాతిరత్నంపల్లి:- మా గ్రామాన్ని 15 ఏళ్లుగా ఎవరూ పట్టించుకోవడం లేదు. మా గ్రామంలో ఏ సమస్య వచ్చినా పరిష్కారం కావడం లేదు. పోలీస్ స్టేషన్ కు వెళ్లినా న్యాయం జరగడం లేదు. అభివృద్ధి పనులు మా గ్రామంలో ఏమీ జరగడం లేదు. మీరు మా గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి, మా గ్రామాన్ని అభివృద్ధి చేస్తారా? భువనేశ్వరి చంద్రబాబుకు, నాకు కుప్పం ప్రజలపై ప్రేమ, అభిమానం ఒకేలా ఉంటుంది. ఒక గ్రామం ఎక్కువ, ఒక గ్రామం తక్కువ అనేది లేదు. అభివృద్ధి అవసరమైన ప్రతి గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ పెడతాం. గ్రామాల్లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తాం. అధికారులతో మాట్లాడి ప్రతి ఒక్కరి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం. మీ గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం.







# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా!

**- ఎన్‌టీఆర్ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా**

**విజయవాడ, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** ఎన్‌టీఆర్ జిల్లాకు జాయింట్ కలెక్టర్‌గా రావడం చాలా ఆనందంగా ఉందని.. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేయనున్నట్లు నూతన జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా అన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ బందర్ రోడ్డులోని జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నూతన జాయింట్ కలెక్టర్‌గా డా. నిధి మీనా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ కీలకమైన ఎన్‌టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉందని.. జిల్లా అధికార యంత్రాంగంతో పటిష్ట సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు. 2019 బ్యాచ్‌కు చెందిన నిధి మీనా గతంలో తెనాలి సబ్ కలెక్టర్‌గాబీ మిడ్ డే మీల్స్, స్కూల్స్ శానిటేషన్ డైరెక్టర్‌గా, వయోజన విద్య డైరెక్టర్‌గా పనిచేశారు. నూతన జాయింట్ కలెక్టర్‌కు డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, జిల్లా పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, డీఎస్‌వో జి.మోహన్‌బాబు, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, డీఐపీఆర్‌వో యు.సరేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, అడిషనల్ పీఆర్‌వో కె.రవి, ఏవీ సూపర్ వైజర్ వీవీ ప్రసాద్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన జాయింట్ కలెక్టర్ నిధి మీనా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డా. జి.సృజనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టరేట్ లోని వివిధ విభాగాలను పరిశీలించారు.





## ఎంపిడివో అదృశ్యం

# విషాదాంతం

**విజయవాడ ఏలూరు కాలువలో మృతదేహం లభ్యం**

**విజయవాడ, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** నరసాపురం ఎంపీడీవో వెంకట రమణారావు అదృశ్యం ఘటన విషాదాంతమైంది. ఆయన మృతదేహాన్ని విజయవాడలోని ఏలూరు కాలువలో లభ్యమైంది. మధురానగర్ రైలు పైవంతెన వద్ద ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది బయటకు తీశారు. ఎంపీడీవో అదృశ్య మై 8 రోజులు దాటినా ఆచూకీ తెలియలేదు. ఈ నెల 15న ఆయన మధురానగర్ రైలు వంతెన పైనుంచి ఏలూరు కాల్వలో దూకారు. దీనిపై గత వారం రోజులుగా ఎన్డీఆర్ఎఫ్ బలగాలు, పెనమలూరు పోలీసులు గాలింపు చేపట్టారు. ఏలూరు కాలువను పోలీసులు జల్లెడ పట్టారు. మధురానగర్ పైవంతెన పిల్లర్‌కు చిక్కుకున్న మృతదేహాన్ని గుర్తించారు. దూకిన ప్రదేశానికి కిలోవిరీటర్ దూరంలోనే లభ్యమైంది. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని చూసి ఎంపీడీవో కుమారులు, ఇతర కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.గత కొద్ది రోజులుగా అదృశ్యమైన పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఎంపీడీవో మండల వెంకట వెంకటరమణ మృతదేహాన్ని మంగళవారం ఉదయం ఎస్డీఆర్ఎఫ్ బృందం గుర్తించింది. ఏలూరు కాల్వలో తూటికాడ మధ్య ఇరుక్కుని ఉన్న మృతదేహాన్ని వెంకటరమణ మృతదేహంగా పోలీసులు నిర్ధారించారు. దీంతో ఎస్డీఆర్ఎఫ్ బృందం గుర్తించింది.



# అన్ని విధాల సహకరిస్తాం!

**ఢిల్లీ, జూలై 23 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి స్పష్టం చేశారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, భాజపా ఎంపీలతో కలిసి ఆమె మాట్లాడారు. ఏపీలో వెనుకబడిన జిల్లాలకు కేంద్ర సాయం అందిస్తోంది. రాయలసీమలోని నాలుగు, ఉత్తరాంధ్రలోని 3 జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా గుర్తించి ఏడాదికి రూ.50కోట్లు చొప్పున ఇస్తున్నారు. ఈ ఏడింటితో పాటు వెనుకబడిన ప్రకాశం జిల్లాను కూడా కలిపారు. మొత్తం రాష్ట్రంలోని 8 జిల్లాలకు సహకారం అందిస్తున్నారు. నాడు, నేడు, రేపు,, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని విధాలుగా సహకరిస్తుంది. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు సహకరిస్తున్నట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ. 269 కోట్లు కేటాయించారు" అని పురందేశ్వరి తెలిపారు.



Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com3